## బ్రేక్‌ఫాస్ట్‌లో ఇడ్లీ, దోశ కాదు

ఉదయం నిద్ర లేవగానే టిఫిన్‌లో ఇడ్లీ, దోశ తినడం అందరికీ అలవాటు. కానీ కర్ణాటకకు చెందిన ఓ వ్యక్తి మాత్రం ఏకంగా ఇంజన్ ఆయిల్‌ను బ్రేక్‌ఫాస్ట్‌గా తీసుకుంటూ అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాడు. వినడానికి వింతగా ఉన్నా, గత 33 ఏళ్లుగా ఇదే అతడి దినచర్య. ప్రస్తుతం అతడికి సంబంధించిన ఓ వీడియో ఇన్‌స్టాగ్రామ్‌లో తెగ వైరల్ అవుతోంది. కర్ణాటకలోని శివమొగ్గ జిల్లాకు చెందిన కుమార్ ఈ వింత అలవాటుతో స్థానికంగా సుపరిచితుడయ్యాడు.


# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక








సూర్యాపేట | ఆదివారం | 21-09-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:189 | పేజీలు: 4 | వెల: రూ.1/-




### కాంగ్రెస్ విధానాలతోనే షిప్పింగ్ రంగం
# కుప్పకూలింది

- పరాధీనతే మన నిజమైన శత్రువు అన్న ప్రధాని మోదీ
- ఆత్మనిర్భర్ భారత్‌తోనే ప్రపంచంలో గౌరవం అని స్పష్టం
- విదేశీ షిప్పింగ్‌పై ఏటా రూ.6 లక్షల కోట్ల భారీ వ్యయం
- మన రక్షణ బడ్జెట్‌కు సమానమైన మొత్తమని వెల్లడి

సెప్టెంబర్20,(నిజం చెపుతాం)

భారతదేశానికి అసలైన శత్రువు ఇతర దేశాలపై ఆధారపడటమేనని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. దేశ బలోపేతానికి, ప్రపంచ గౌరవానికి స్వావలంబన ఒక్కటే మార్గమని ఆయన స్పష్టం చేశారు. హెచ్1బీ వీసా ఫీజు పెంపు వేళ, గుజరాత్‌లోని భావ్‌నగర్‌లో శనివారం జరిగిన ఓ బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు."ప్రపంచంలో మనకు పెద్ద శత్రువులెవరూ లేరు. ఇతర దేశాలపై ఆధారపడటమే మన ఏకైక నిజమైన శత్రువు. ఈ పరాధీనత అనే శత్రువును మనమందరం కలిసి ఓడించాలి"

### ప్రజల జేబులు కొట్టడానికే
# రోడ్ సేఫ్టీ సెస్

**కొత్త వాహనాలపై రోడ్ సేఫ్టీ సెస్ విధింపుపై కేటీఆర్ ఆగ్రహం**

- ప్రభుత్వ ఖజానా నుంచి నిధులు ఇవ్వకుండా ప్రజలపై భారం మోపడం ఏంటని ఫైర్
- వాహనాన్ని బట్టి రూ. 2 వేల నుంచి రూ. 10 వేల వరకు అదనపు వసూలు
- గ్యారెంటీలను గాలికొదిలేసి పన్నులు వేస్తున్నారని తీవ్ర విమర్శ
- ఇది పేద, మధ్యతరగతిని దగా చేయడమేనన్న మాజీ మంత్రి



హైదరాబాద్,సెప్టెంబర్20,(నిజం చెపుతాం)

తెలంగాణలో కొత్తగా వాహనాలు కొనుగోలు చేసేవారిపై 'రోడ్ సేఫ్టీ సెస్' పేరుతో ప్రభుత్వం అదనపు భారం మోపడాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తీవ్రంగా తప్పుపట్టారు. ఇది పేద, మధ్యతరగతి ప్రజలను దగా చేయడమేనని ఆయన మండిపడ్డారు. రహదారి ప్రమాదాల నివారణకు సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాల్సింది పోయి, ఆ భారాన్ని ప్రజలపైకి నెట్టడం ప్రభుత్వ ప్రజా వ్యతిరేక వైఖరికి నిదర్శనమని విమర్శించారు. రాష్ట్ర బడ్జెట్ నుంచి నిధులు కేటాయించి రహదారుల భద్రతా ప్రమాణాలను పెంచాల్సిన బాధ్యతను విస్మరించి, అమాయక ప్రజల నుంచి డబ్బులు వసూలు చేయాలని చూడటం దారుణమని కేటీఆర్ అన్నారు. కొత్తగా కొనే ప్రతి వాహనంపై రూ. 2 వేల నుంచి రూ. 10 వేల వరకు సెస్ వసూలు చేయాలన్న నిర్ణయం అత్యంత దుర్మార్గమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు.



## హెచ్-1బీ వీసా భారం..

- హెచ్-1బీ వీసా వార్షిక ఫీజును లక్ష డాలర్లకు పెంచిన అమెరికా
- సెప్టెంబర్ 21 నుంచి అమల్లోకి రానున్న కొత్త నిబంధన
- భారత్‌లో భారీగా విస్తరించనున్న గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు
- అమెరికన్ కంపెనీలకే తీవ్ర నష్టం అంటున్న నిపుణులు

సెప్టెంబర్20,(నిజం చెపుతాం)

అమెరికా వెళ్లాలనుకునే భారతీయ టెక్కీలకు ఇది కచ్చితంగా చేదువార్తే. హెచ్-1బీ వీసాలపై అమెరికా ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. వార్షిక వీసా ఫీజును ఏకంగా లక్ష డాలర్లకు (సుమారు రూ. 83 లక్షలు) పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కొత్త నిబంధన రేపటి నుంచి అమల్లోకి రానుంది. ఈ నిర్ణయం అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునే వారి ఆశలపై నీళ్లు చల్లినప్పటికీ, అనూహ్యంగా ఇది భారత్‌కు మేలు చేస్తుందని టెక్ వర్గాల్లో బలమైన వాదన వినిపిస్తోంది.

### మహిళలను కోటీశ్వరులను చేయడమే
# మా లక్ష్యం



**వడ్డీలేని రుణాలతో మహిళలు వ్యాపారాలు చేయాలి**

- మహిళలు వడ్డీ వ్యాపారుల వద్దకు వెళ్లాల్సిన పనిచేదు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్,సెప్టెంబర్20,(నిజం చెపుతాం)

ఐదేళ్లలో కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కహైదరాబాద్ లో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో స్పష్టం చేశారు. వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ విక్రమార్క పంపిణీ చేశారు. మహిళలను కోటీశ్వరులను చేసేవిధంగా ప్రభుత్వం కార్యక్రమాలు ఉన్నాయని తెలిపారు. మహిళల కోసం ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని సూచించారు.

### కాంగ్రెస్ లోకి వెళ్లే
# ఆలోచన లేదు

రాజకీయాల్లో ఎవరూ ఎవరికీ చోటివ్వరని, తొక్కుకుంటూ ముందుకు వెళ్లాల్సిందేనని జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు.

- రాజకీయాల్లో ఎవరూ స్పేస్ ఇవ్వరన్న జాగృతి అధ్యక్షురాలు
- కాంగ్రెస్ పెద్దలు నన్ను సంప్రదించలేదు
- జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



హైదరాబాద్,సెప్టెంబర్20,(నిజం చెపుతాం)

రాజకీయాల్లో ఎవరూ ఎవరికీ చోటివ్వరని, తొక్కుకుంటూ ముందుకు వెళ్లాల్సిందేనని జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. కొత్త పార్టీ ఏర్పాటు విషయమై ఇంకా ఆలోచించలేదని చెప్పారు. కాంగ్రెస్ లోకి వెళతారన్న ప్రచారాన్ని కవిత తిప్పికొట్టారు. తనకు ఆ ఆలోచనే లేదని స్పష్టం చేశారు. ఈ విషయంలో కాంగ్రెస్ పెద్దలు ఎవరూ తనను సంప్రదించలేదని తేల్చిచెప్పారు.హరీశ్ రావుతో విభేదాలపై స్పందిస్తూ.. కాళేశ్వరం అంశంలో తప్ప హరీశ్ రావుపై తనకెలాంటి కోపంలేదన్నారు.నీటిపారుదల శాఖలో ఫైళ్లు నేరుగా ముఖ్యమంత్రి వద్దకే వెళుతున్నాయని 2016లోనే తాను కేటీఆర్ కు సూచించినట్లు తెలిపారు.



### రాజమండ్రి-తిరుపతి మధ్య కొత్తగా
# విమాన సర్వీసు

- అక్టోబర్ 1 నుంచి సేవలు ప్రారంభించనున్న అలయన్స్ ఎయిర్
- వారానికి మూడు రోజులు (మంగళ, గురు, శని) అందుబాటులో

సెప్టెంబర్20,(నిజం చెపుతాం)

ఆంధ్రప్రదేశ్‌లో రెండు ముఖ్య నగరాలైన రాజమండ్రి, తిరుపతి మధ్య విమానయాన సేవలు అందుబాటులోకి రానున్నాయి. దసరా పండగ సమీపిస్తున్న వేళ ప్రయాణికులకు ఇది శుభవార్త కానుంది. ఎంపీ పురందేశ్వరి ప్రత్యేక చొరవతో ఈ కొత్త సర్వీసును ఏర్పాటు చేసినట్టు విమానాశ్రయ అధికారులు తెలిపారు.



### జమ్మూకశ్మీర్‌లో
# భీకర ఎన్‌కౌంటర్

**ముగ్గురి నుంచి నలుగురు ఉగ్రవాదులను చుట్టుముట్టిన సైన్యం**

- జైషే మహ్మద్ ఉగ్రవాదులుగా అనుమానం
- దోడా-ఉధంపూర్ సరిహద్దుల్లో కొనసాగుతున్న ఆపరేషన్

సెప్టెంబర్20,(నిజం చెపుతాం)

జమ్మూకశ్మీర్‌లో మరోసారి కాల్పుల మోత మోగింది. ఉధంపూర్ జిల్లాలో శుక్రవారం భద్రతా బలగాలకు, ఉగ్రవాదులకు మధ్య భీకర ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో ముగ్గురి నుంచి నలుగురు ఉగ్రవాదులను సైన్యం చుట్టుముట్టినట్లు అధికారులు వెల్లడించారు. కాల్పుల సమయంలో ఓ ఆర్మీ జవానుకు గాయాలయ్యాయి.

### జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్‌ను
# ఓడిస్తాం
### మాల సామాజికవర్గ నేతలు

- కటీఆర్‌తో భేటీ అయిన మాల సామాజికవర్గ ప్రతినిధులు
- కాంగ్రెస్ అభ్యర్థిని ఓడించడమే లక్ష్యమని స్పష్టీకరణ




హైదరాబాద్,సెప్టెంబర్20,(నిజం చెపుతాం)

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తిని రేపుతోంది. ఈ ఉప ఎన్నికలో తమ సత్తా చాటుతామని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఓడించి తీరుతామని మాల సామాజికవర్గ నేతలు ప్రకటన చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో సమావేశమైన అనంతరం వారు ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.

### పార్టీ మారడం బట్టలు మార్చినంత
# ఈజీ కాదు

- పార్టీ మారుతున్నాననే వార్తలను ఖండించిన ఈటల
- పదేపదే నాకు శీల పరీక్ష పెట్టడం సరికాదు: ఈటల రాజేందర్

హైదరాబాద్,సెప్టెంబర్20,(నిజం చెపుతాం)



తాను పార్టీ మారుతున్నట్లుగా గత కొన్ని రోజులుగా జరుగుతున్న ప్రచారానికి బీజేపీ నేత, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఫుల్ స్టాప్ పెట్టారు. ఈ వార్తల్లో ఎలాంటి నిజం లేదని ఆయన స్పష్టం చేశారు. కొన్ని మీడియా సంస్థలు తనపై ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తున్నాయని ఆరోపిస్తూ, సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.

### ఏపీలో మారిన
# పనివేళలు

- ఏపీలో ఉద్యోగుల పని గంటలు రోజుకు 10కి పెంపు
- వారానికి 48 గంటల పని పరిమితిలో మాత్రం ఎలాంటి మార్పు లేదు

అమరావతి,సెప్టెంబర్20,(నిజం చెపుతాం)

ఏపీలోని దుకాణాలు, ఫ్యాక్టరీలు, ఇతర వాణిజ్య సంస్థల్లో పనిచేసే ఉద్యోగుల పనివేళలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. రోజువారీ పని గంటలను పెంచుతూ, మహిళలకు రాత్రి షిఫ్టులకు అనుమతినిస్తూ ప్రవేశపెట్టిన సవరణ బిల్లులకు శాసనసభ ఆమోదం తెలిపింది.ఈ మేరకు 'ఏపీ దుకాణాలు, సంస్థల సవరణ బిల్లు-2025', 'ఫ్యాక్టరీస్ సవరణ బిల్లు-2025'లను కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సభలో ప్రవేశపెట్టగా, అవి ఆమోదం పొందాయి.

# రైతు బాంధవుడు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

అడవిదేవులపల్లి:సెప్టెంబర్ 20(నిజం న్యూస్) ఈ రోజు అడవిదేవులపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రేస్ పార్టీ ఆద్వర్యంలో ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ చిత్రపటానికి నిర్వహించిన పాలాభిషేకం కార్యక్రమానికి ముఖ్య అధితిగా విచ్చేసిన పొదిల శ్రీనివాస్ పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి రైతు బాంధవుడని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కార్యకర్తలంతా మాట్లాడుతూ దేశంలో,రాష్ట్రంలో ఏ ఎమ్మెల్యే చేయని త్యాగాన్ని మన మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి చేశారని నేటి సమాజంలో హంగు ఆర్భాటాలతో నిర్వహించే వివాహ విందులు కానీ మన ఎమ్మెల్యే వారి కుమారుడి వివాహం తరువాత జరిగే అట్టి కార్యక్రమాన్ని రద్దు చేసుకొని నియోజకవర్గ రైతుల అవసరాలను గుర్తించి లక్షమంది రైతులకు ఉచిత యూరియా అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి రెండు కోట్ల తన సొంత నిధులను కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేయడం చేశారు.ఈ కార్యక్రమంలో బండి




నాగేశ్వరరావు,లాలు నాయక్,హనుమంతు,గుండా శ్రీను,కొర్ర అశోక్ నాయక్,చిరంజీవి,లచ్చు,వీరంజనేయులు,హరీష్, వినోద్,మల్లి,ఇట్టేకోటేశ్వరరావు,కాశయ్య,పసుపులేటి శ్రీను,కృష్ణ, వీరయ్య,రామాంజి,పిల్లి శ్రీను తదితరులు ఉన్నారు.

# సమన్వయంతో పనిచేసి,అటవీ సంపద సంరక్షించాలి





**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

రామగుండం సెప్టెంబర్ 20, (నిజం న్యూస్)జిల్లా అటవీ సంరక్షణ కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

జిల్లాలో ని రెవెన్యూ, పోలీసు,అటవీ శాఖ అధికారులు సమన్వయంతో పని చేస్తూ అటవీ సంపదను సంరక్షించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో..నిర్వహించిన జిల్లా అటవీ సంరక్షణ కమిటీ సమావేశంలో..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ,అదనపు కలెక్టర్ డి.వేణు,డీసీపీ కరుణాకర్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ...జిల్లాలో అటవీ నరికివేత జరగడానికి ఎట్టి పరిస్థితుల్లో అనుమతించడానికి వీలు లేదని,అటవి నరికివేతకు పాల్పడే వారి పట్ల అత్యంత కఠినంగా వ్యవహరిస్తూ క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో ఎక్కడ కొత్త అటవీ ఆక్రమణలు అనుమతించవద్దని అన్నారు.ఈ సందర్భంగా..జిల్లా అటవీ అధికారి శివయ్య ఆటవి యొక్క స్థితిగతులపై ప్రొజెక్టర్ ద్వారా అధికారులకు వివరించారు. ఈ సమావేశంలో..రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య,సురేష్, ఏసీపి లు కృష్ణ,రమేష్,అటవీ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కుల ఉత్తిదారుల సమ్మేళనం

భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 20:(నిజం చెప్తాం)సమాజం లో సేవా కులాలుగా భూదాన్ పోచంపల్లి గ్రామం పురుడు పోసుకున్న రోజు నుండి మనిషి పుట్టిన నుండి చనిపోయే వరకు జీవితకాల. మొత్తం లో శుభకార్యక్రమాల్లో, అప కార్యక్రమాల్లో మంచి చేదు అని ఆలోచించకుండా ఎంతో శ్రమకు ఓర్చి సబ్బండ వర్గాలకు సేవలు అందిస్తూ సమాజంలో మాత్రం ఎలాంటి గౌరవం కు నోచుకోని శాలివాహన, రజక, నాయి బ్రాహ్మణ, కాటికాపరి(బేగరి),మాదిగ (డప్పు, కొమ్ము), , బైల్ల వర్గాలు వారి వారి కుల వృత్తుల విషయంలో శుక్రవారం పనివారల వృత్తుల సమ్మేళనం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా గురువారం సబ్బండ వర్గాలు సమావేశం ఏర్పాటు చేసుకొని పనివారల శ్రమను దోచుకునే విధంగా వీరి శ్రమకు వాళ్ళు వేల కట్టే ప్రయత్నం చేస్తూ వీరిని పిలిచి అవమానించిన సందర్భంగా ఈ రోజు కుల వృత్తుల పనివారు సమావేశాన్ని తాపీ పనివారల సంఘ భవనంలో ఏర్పాటు చేసుకొని వృత్తి పనివారల ఐక్య కార్యాచరణ సమితి ని ఏర్పాటు




చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు చేస్తున్న వృత్తికి సంబంధించి ధరలను నిర్ణయించి 20/09/2025 శనివారం నుండి అమలులోకి వస్తాయని ముక్తకంఠం తో తెలిపారు. వృత్తి కులాల శ్రమను దోచుకునే వారిని సమైక్యంగా ఎదుర్కొని తమ న్యాయమైన హక్కులను సాధించుకునేలా సంఘటితంగా పోరాడాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.

# వేలేరు మండల రెవిన్యూ జిపిఓల నియామకం వారిని సన్మానించిన మాజీ (ఫార్మర్ )కూడా డైరెక్టర్ బిల్లా యాదగిరి

వేలేరు సెప్టెంబర్ 20(నిజం న్యూస్)హన్మకొండ జిల్లా వేలేరు కేంద్రంలోని రైతు వేదిక వద్ద ఎమ్మెల్యే కడియం శ్రీహరి సీఎంఆర్ఎఫ్ చెక్కుల అనంతరం కన్నారం గ్రామ జిపిఓ రవి,వేలేరు మండలం రెవెన్యూ జిపిఓ ఉపేందర్ ను మాజీ కూడా ఫార్మర్ డైరెక్టర్ బిల్లా యాదగిరి వారిని శాలువాలతో సన్మానించారు.యాదగిరి మాట్లాడుతూ రెవెన్యూ సంబంధించి ఏ సమస్యలు ఉన్నా తక్షణమే పరిష్కరించాలని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో వేలేరు రైతులు పాల్గొన్నారు.



# కళ్యాణ్ లక్ష్మీ, షాది ముబారక్,సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

వేలేరు సెప్టెంబర్ 20(నిజం న్యూస్)హన్మకొండ జిల్లా వేలేరు కేంద్రంలోని రైతు వేదిక వద్ద స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ఇదివరకు ఉన్న ప్రభుత్వం సంవత్సరం గడిచిన కూడా పెండ్లి అయి వారికి పిల్లలు పుట్టిన తర్వాత, ఆ పిల్లలను ఎత్తుకొని కళ్యాణ లక్ష్మి చెక్కులను తీసుకునేవారు,ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వారికి భరోసా పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి అప్లై చేసుకున్న మూడు నెలలకే కళ్యాణ లక్ష్మి చెక్కులను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్నారని మాట్లాడారు. వేలేరు మండానికి సంబంధించి మొదటి విడత రెండో విడత కలుపుకొని ఇందిరమ్మ ఇల్లు 298మంజూరు కాగా ఇప్పటికి 19స్లాబు లెవెల్ పోసి ఉన్నాయి దసరా వరకు శాలపల్లి లో 19 ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేయనీకి రెడీగా ఉన్నారని ఎమ్మెల్యే మాట్లాడారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఒక వెయ్యి 25 కోట్ల 64 లక్షలు, 21 నెలలకే తీసుకొచ్చానని భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని పథకం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో కడుపునిండా సన్నబియ్యం అన్నం తినాలని కుటుంబంలో ప్రతి వ్యక్తికి ఆరు కిలోల సన్నబియ్యాన్ని అందిస్తున్నారని అంతేకాకుండా రబీ పంట వరకు వేలేరు మండలానికి ప్రతి ఎకరాకు నీళ్లు అందిస్తామని గండి మల్లన్న



సాగర్ నుంచి వేలేరు మండలానికి రబీ పంట వరకు నీళ్లు డిసెంబర్ లోపల తీసుకొస్తానని నేను మాటిస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్యం ప్రసన్న,ఎమ్మార్వో హెచ్ కొమి, వేలేరు మండలం ఎస్సై అజ్మీర సురేష్ పోలీసు బృందం, డిప్యూటీ ఎమ్మార్వో వేణుగోపాల్, ఆర్ఐ సురేందర్, సీనియర్ అసిస్టెంట్ హేమ నాయక్, జిపిఓ రవి, కిరణ్, ఉపేందర్, పద్మ కంప్యూటర్ ఆపరేటర్ సుజాత, రెవెన్యూ బృందం, వేలేరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తి సంపత్, మాజీ సర్పంచ్ మల్లికార్జున్ మాజీ ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్, మాజీ కూడా డైరెక్టర్ బిల్లా యాదగిరి, లక్ష్మీ నాయక్, జల్గర్ సంపత్, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు,గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఓటరు జాబితా పనులపై అదనపు కలెక్టర్ సమీక్ష

ఆలేరు,సెప్టెంబర్ 20 (నిజం చెప్తాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు తహశీల్దార్ కార్యాలయంలో గౌరవ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జీ.వీర రెడ్డి శనివారం తనిఖీ నిర్వహించారు.కార్యాలయానికి చేరుకున్న వెంటనే అధికారులు,సిబ్బంది హాజరు రికార్డులు,రెవెన్యూ సంబంధిత ఫైలులు,పలు రకాల పౌర సేవలపై సమీక్ష జరిపారు.ఈ సందర్భంగా ఆయన ఓటరు జాబితా సవరణ,తయారీ పనుల పురోగతి పై ప్రత్యేకంగా దృష్టి సారించారు.పారదర్శకంగా,తప్పులు లేకుండా ఓటరు జాబితా సిద్ధం చేయాలని తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది,అలాగే బూత్ లెవెల్ ఆఫీసర్లకు (బి ఎల్ ఓలు) స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు.ప్రతి అర్హుడైన ఓటరు పేరు తప్పనిసరిగా జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని,డూప్లికేట్ లేదా అనర్హ పేర్లు వెంటనే తొలగించాలన్నారు.అదనపు కలెక్టర్ మాట్లాడుతూ "ఓటరు జాబితా ఎన్నికల ప్రక్రియలో అత్యంత



కీలకమైనది. కాబట్టి ప్రతి అధికారి శ్రద్ధగా,బాధ్యతగా పనిచేయాలి.ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా సమన్వయంతో ముందుకు సాగాలి" అని సూచించారు.అలాగే కార్యాలయంలో ప్రజలకు తక్షణ సేవలు అందించే విధానాన్ని పరిశీలించి,సమస్యలను తక్షణమే పరిష్కరించేలా సిబ్బంది మరింత చురుకుగా పనిచేయాలని ఆదేశించారు.

# రామచంద్రపురంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా(రామచంద్రపురం) చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో... సెప్టెంబర్ 20...నిజం చెప్తాం న్యూస్..రామచంద్రపురం పట్టణంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. పదవ సచివాలయానికి చెందిన స్థానిక శ్రీ రాజా కాక్ షెట్ ప్రాథమికోన్నత పాఠశాలలో స్థానిక 23 వ వార్డు జనసేన పార్టీ ఇంచార్జ్ సత్యవాద శ్రీహరి పంతులు మొక్కలు నాటి కార్యక్రమంలో పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర




కూటమి ప్రభుత్వం ఆదేశానుసారం ప్రతి పట్టణం, గ్రామంలో కూడా ఈ స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం కాక్ షట్ పాఠశాల విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల జీతాలు పెండింగ్ లో ఉన్న విషయాన్ని కమిషనర్ కే ఆర్ ఆర్ రాజుకు శ్రీహరి పంతులు తెలియజేశారు. స్పందించిన కమిషనర్ త్వరలో సమస్యను పరిష్కరిస్తామన్నారు. అనంతరం స్వచ్ఛత ప్రతిజ్ఞ చేసారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.ఆర్. ఆర్. రాజు, శానిటరీ ఇన్స్పెక్టర్ డేవిడ్ రాజు, శానిటరీ కార్యదర్శి పంపన రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# తేనెటీగల పెంపకం చేపట్టే రైతులకు (ఏపీకల్చర్) ఉద్యాన శాఖ సబ్సిడీ

- జిల్లా ఉద్యాన వనశాఖాధికారి ఎడ్ల సునీల్ కుమార్.

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెప్తాం) సెప్టెంబర్ 20: ఉద్యాన శాఖ (హార్టికల్చర్ డిపార్ట్మెంట్) ద్వారా తేనెటీగల పెంపకం చేసే రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో సమగ్ర ఉద్యాన అభివృద్ధి పథకం కింద (ఎంఐడిహెచ్ - మిషన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ అఫ్ హార్టికల్చర్) భూపాలపల్లి జిల్లాలో సబ్సిడీలు ఇవ్వడం జరుగుతుంది అని జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఏ సునీల్ కుమార్ తెలిపారు.

అందించే సబ్సిడీలు

1. తేనెటీగ పెట్టెలు (బీ కాలనీస్ విత్ బాక్స్):
కొత్తగా ప్రారంభించే రైతులకు తేనెటీగ పెట్టెలు, ఉపకరణాలపై సబ్సిడీ
40% నుండి 60% వరకు సబ్సిడీ ఇవ్వడం జరుగుతుంది.
2. పరికరాలు (ఎక్విప్మెంట్):
హనీ ఎక్స్ట్రాక్టర్, ప్రొటెక్షన్ డ్రెస్, స్మోకర్, హైవ్ టూల్స్ మొదలైన వాటిపై సబ్సిడీ.
3. శిక్షణ (ట్రైనింగ్ %c% స్కిల్ డెవలప్మెంట్)
4. ప్రాసెసింగ్ యూనిట్లు:
హనీ ప్రాసెసింగ్, ప్యాకింగ్ యూనిట్లు ఏర్పాటు చేసుకునే వారికి కూడా సబ్సిడీ ఉంటుంది.

అర్హతలు:

తేనెటీగల పెంపకం చేయాలనుకునే రైతు/రైతు సమూహాలు ఎస్.హెచ్.జి/ఎఫ్.పి.ఓ పట్టా భూమి కలిగి ఉండాలి లేదా ఇతర పంటలతో కలిపి తేనెటీగలు పెట్టుకోవాలి.

దరఖాస్తు విధానం:

ఆధార్, భూ పత్రాలు, బ్యాంక్ ఖాతా వివరాలు, పాస్బుక్ కాపీ సమర్పించాలి.

తేనెటీగల పెంపకం చేపట్టిన రైతులు కానీ, భవిష్యత్తులో చేపట్టబోయే రైతులు కలెక్టరేట్ లోని జిల్లా ఉద్యాన శాఖ కార్యాలయంలో, దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని, అలాగే వారికి ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, మరిన్ని వివరాలకు భూపాలపల్లి డివిజన్ (రేగొండ, చిట్యాల, మొగుళ్ళపల్లి, టేకుమట్ల, భూపాలపల్లి ఘనపూర్ మరియు గోరుకొత్తపల్లి) రైతులు 8977714064 కి, మహదేవపూర్ డివిజన్ (మహదేవ్పూర్, మహా ముత్తారం, పలిమేల, కాటారం మరియు మల్హర్ రావు) రైతులు 8977714065 కి లేదా జిల్లా ఉద్యాన శాఖ కార్యాలయం (డిస్ట్రిక్ట్ హార్టికల్చర్ %c% సెరికల్చర్ ఆఫీస్) లో సంప్రదించాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఏ సునీల్ కుమార్ (8977714063) పేర్కొన్నారు.



# డి.ఎస్.పి కృష్ణకిషోర్ పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చెయ్యాలి

**- మాల మహానాడు తొర్రూర్ మండల అధ్యక్షులు అనపర్తి నగేష్**

తొర్రూరు సెప్టెంబర్ 20(నిజం చెప్తాం) మహబూబాబాద్ జిల్లాలో సంవత్సరాలుగా దళిత విద్యార్థి సంఘం నాయకులుగా పనిచేసిన వ్యక్తులపై డిఎస్పి కృష్ణ కిషోర్, పోలీసులు అక్రమ కేసులు బనాయించి మాల మాదిగల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారని తక్షణమే డి.ఎస్.పిపై ఎస్సీ ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చెయ్యాలని మలమహానాడు నుంచి డిమాండ్ చేశారు.పోలీస్ స్టేషన్లో కులాల పేరుతో దూషిస్తూ మీకెందుకురా ఉద్యమాలు అని హింసించడం జరిగినది ఈ సంఘటనపై కలెక్టర్, ఎస్పీ పూర్తిస్థాయిలో విచారణ జరిపి డీఎస్పీపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డిఎస్పి పై చట్టపర చర్యలు తీసుకొని ఎడల మాల మహానాడు



సంఘం నుండి దశల వారి ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ధర్మయ్య మనోజ్ లక్ష్మీప్రసన్నకుమార్ రవి వెంకటేశ్వర్లు దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలారం క్రాస్ రోడ్ వద్ద బైక్ ప్రమాదం



**- గాయపడిన వంశీకి ప్రథమ చికిత్స అందించిన 108 సిబ్బంది - ఈఎంటి మహేందర్, పైలట్ గణేష్**

కొత్తగూడ మండల రిపోర్టర్ సెప్టెంబర్ 20(నిజం న్యూస్)కొత్తగూడెం మండలం పోలారం క్రాస్ రోడ్ వద్ద నిన్న రాత్రి బైక్ అదుపుతప్పి జరిగిన ప్రమాదంలో వంశీ అనే యువకుడు గాయపడ్డాడు. రాత్రి 9:30 గంటల సమయంలో జరిగిన ఈ ఘటనను వరంగల్ నుండి గంగారం తిరుగు ప్రయాణం లో ఉన్న 108 గంగారం అంబులెన్స్ సిబ్బంది గమనించి వెంటనే సహాయానికి దిగారు.సమయానికి స్పందించిన ఈఎంటీ మహేందర్, పైలట్ గణేశ్ వంశీకి అక్కడికక్కడే ప్రథమ చికిత్స అందించి, నర్సంపేట ప్రభుత్వ సాధారణ ఆసుపత్రికి తరలించారు.గాయపడిన వంశీ, కొత్తగూడెం మండల మొండ్రాయిగూడెం గ్రామానికి చెందినవాడు. ప్రస్తుతం ఇల్లందులోని ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ టెక్నీషియన్గా విధులు నిర్వహిస్తున్నాడు.స్థానికులు మాట్లాడుతూ, 108 అంబులెన్స్ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించకపోతే ప్రమాదం తీవ్రత పెరిగేదని పేర్కొన్నారు.



# అద్వాన పరిస్థితిలో మానుకోట లైట్ల పరిస్థితి

**- వీధి దీపాల నిర్వహణ నిర్వీర్యం చేసిన ఏల్ ఈ డి లైట్ల కాంట్రాక్టు సంస్థ కాపార్ట్,,,**
**- పండుగల నేపథ్యంలో లైట్ల సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ మేనేజర్ కు సిపిఐ ఆధ్వర్యంలో వినతి**
**- సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్**




మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్,సెప్టెంబర్, 20 (నిజ%శీ% న్యూస్)మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఎల్ఈడి లైట్లు ఏర్పాటు నిర్వహణ సంబంధిత సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో మేనేజర్ శ్రీధర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన సెంట్రల్ లైటింగ్ ప్రాంతాలలో మరియు వార్డులలో ఏరియాలలో ఎల్ఈడి లైట్ల పరిస్థితి కొంతకాలంగా దారుణంగా ఉందన్నారు ముఖ్యంగా 36 వార్డులలో వివిధ కాలనీలు ప్రాంతాలు తండాలు వీధులలో విలీన గ్రామాలలో ఎల్ఈడీ లైట్లు పోయినచట తిరిగి ఏర్పాటు చేయడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారన్నారు సంబంధిత పరికరాలు లేవని రాలేదని సిబ్బంది చెబుతూ పని తప్పించుకుంటున్నారన్నారు గత ఏడు సంవత్సరాలుగా ఉన్న కా పార్ట్ కాంట్రాక్టు సంస్థ ఉన్న క్రమంలో నిర్వాణ ఎల్ఈడి లైట్ల నాణ్యత లోపం మరియు సిబ్బంది లేకపోవడంతో మొత్తం మున్సిపాలిటీ మీదనే భారం పడిన విషయం అందరికీ తెలుసు ఆ సంస్థకు లక్షల రూపాయల గత ఏడు సంవత్సరాలుగా చెల్లించడం జరిగిందని ఇట్టి కాపాడు సమస్త కాల పరిమితి కూడా అయిపోయిందని కావున మున్సిపాలిటీ అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకొని లైట్ల సమస్య లేకుండా చేయాలన్నారు ముఖ్యంగా రానున్న బతుకమ్మ దసరా దీపావళి సంక్రాంతి వరుస పండుగలు నేపథ్యంలో చీకటిమయంలో మానుకోట ప్రధాన రోడ్లు మరియు ప్రాంతాలలో లైట్ల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు స్పందించి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణ సరిగా లేదన్నారు ఈ సమస్యలన్నిటిని మున్సిపాలిటీ పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి చింతకుంట్ల వెంకన్న సిపిఐ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యుడు వెలుగు శ్రావణ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆబోతు అశోక్ ఎండి మహమూద్ బానోతు ప్రవీణ్ పాల్గొన్నారు.

# మేకల సంత ప్రారంభించిన ఎమ్మెల్యే



జడ్చర్ల సెప్టెంబర్ 20, (నిజం చెపుతాం) జడ్చర్ల మున్సిపల్ కార్యాలయం (కావేరమ్మ పేట) ప్రక్కన శనివారం ఉదయం 9 గంటలకు గొర్రెల, మేకల సంత జనంపల్లి అనిరుద్ రెడ్డి శాసనసభ్యులు చే ప్రారంభించబడినది వివిధ గ్రామాల నుండి మేకలు, గొర్రెలు అమ్మకం దారులు తీసుక రావడం జరిగినది విక్రయదారులు తీసుకోవడం జరిగినది ప్రతి ఒక్కరూ ఈ సంత అభివృద్ధి కోసం అందరు కృషి చేయాలి అని శాసనసభ్యులు తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో కోనేటి పుష్పలత చైర్పర్సన్ మరియు పాలాది సారిక వైస్ చైర్పర్సన్ జి లక్ష్మారెడ్డి కమిషనర్ మరియు కౌన్సిల్ సభ్యులు శ్రీ కోట్ల ప్రశాంత్ రెడ్డి, కుమ్మరి రాజు, సుంక సారీ రమేష్, చైతన్య చౌహన్, లత, శ్రీ సతీష్ కుమార్, బుక్క మహేష్, మరియు మున్సిపల్ సిబ్బంది మరియు నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# బిట్స్ లో ఘనంగా ముందస్తు బతుకమ్మ మరియు దసరా వేడుకలు



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) సెప్టెంబర్ 20: భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ లో ముందస్తుగా బతుకమ్మ మరియు దసరా పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకొని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు తెలంగాణ ఆడపడుచుల పండుగ అయిన బతుకమ్మను తీరక పూలతో పేర్చి గౌరమ్మను ప్రతిష్టించి, పూజించి ఉత్సవాలను ప్రారంభించారు. ముందుగా స్థానిక ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాస చారి బతుకమ్మ వేడుకలను ఘనంగా ప్రారంభించారు. అనంతరం ప్రిన్సిపాల్ శ్రీనివాస చారి మాట్లాడుతూ తెలంగాణకు తలమానికంగా ఉన్నటువంటి బతుకమ్మ పండుగను మన పాఠశాలలో నిర్వహించుకోవడం చాలా ఆనందంగా ఉందని, పూలను పూజించడం గొప్ప సాంప్రదాయం తెలంగాణ ప్రాంతానికి మాత్రమే ఉందని తెలియజేశారు. మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మతో బతుకమ్మ సంబరాలు ముగుస్తాయని, అనంతరం విజయదశమి పండుగ నిర్వహించుకుంటామని తెలియజేశారు. ఈ బతుకమ్మ మరియు దసరా పండుగలు ప్రతి కుటుంబంలో ఆనందాలు నింపాలని వారికి ఆయురారోగ్య అష్టైశ్వర్యాలు సిద్ధించాలని ఈ బాలాజీ విద్యాసంస్థల తరఫున గౌరవ తల్లిదండ్రులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్నారులు తీరొక్క పూలతో బతుకమ్మలు పేర్చుకొని వచ్చి తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కన్నుల పండుగగా నిర్వహించి, బతుకమ్మ పాటలతో పాఠశాల ప్రాంగణము మార్మోగిపోయింది. అనంతరం రావణ దహనంతో విజయదశమి వేడుకలను నిర్వహించి వేడుకలను ముగించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, విద్యార్థిని, విద్యార్థులు మరియు ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేశారు.

# బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

**- నియామక పత్రాన్ని అందజేస్తున్న జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు బైరి రవి కృష్ణ**

నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి సెప్టెంబర్ 20 నిజం న్యూస్హన్మకొండ వైష్ణవి గ్రాండ్ హోటల్ లో శుక్రవారం నిర్వహించిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణానికి చెందిన డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ను జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు బైరి రవి కృష్ణ గార్లు వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తున్నట్లు డ్యాగల శ్రీనివాస్ కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘంలో గత 15 సంవత్సరాలుగా బీసీ కులాల బలోపేతమే తన ఆయువుగా బీసీ జెండానే తన ప్రాణంగా అనునిత్యం పరితపించే పని విధానాన్ని గుర్తించి వరంగల్ జిల్లా అధ్యక్షునిగా నియమిస్తున్నట్లు తెలిపారు. లిడ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ..జాతీయ, రాష్ట్ర స్థాయి నాయకులు నన్ను గుర్తించి నాకు బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా అధికారికంగా ప్రకటిస్తూ జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనన్న చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకోవడం చాలా ఆనందంగా ఉందని డ్యాగల శ్రీనివాస్ సంతోషం వ్యక్తం చేశారు. నన్ను గుర్తించి వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా నియమించినందుకు జాజుల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు బైరి రవి కృష్ణ లకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అదే విధంగా సహకరించిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ సభ్యులు తాటికొండ విక్రమ్ గౌడ్, యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యామ్ కురుమ, విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు గొడుగు మహేష్ యాదవ్ రాష్ట్ర మహిళా సంఘం అధ్యక్షురాలు మనిమంజరి, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శులు పెండ్యాల రాజు, బీమగాని యాదగిరి గౌడ్, ఎస్టీ, ఎస్సీ, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుగులోతు నర్సింహ నాయక్, విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అరంగేట్రం నాగరాజు, భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరి రవి ముదిరాజ్, యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, జిల్లా కార్యదర్శులు నీలం సుధాకర్ ముదిరాజ్, కౌడగాని రాజీరు, జిల్లా సహాయ కార్యదర్శి మట్ట రమేష్ యాదవ్, నర్సంపేట నియోజకవర్గ నాయకులు మేరుగు శంకర్ లింగం, చెన్నారావుపేట మండల అధ్యక్షులు బర్ల యాకయ్య, చెన్నారావుపేట మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, నర్సంపేట పట్టణ యూత్ అధ్యక్షుడు గోపగాని నాగరాజు గౌడ్, దుగ్గొండి మండల ఉపాధ్యక్షుడు చొప్పరి భాస్కర్ ముదిరాజ్, యూత్ మండల ఉపాధ్యక్షుడు బండారి ఉదయ్ కుమార్ చెన్నారావుపేట మండల యూత్ ఉపాధ్యక్షుడు ఎగితి రాము తదితరులు పాల్గొన్నారు.




# తొర్రూరు పట్టణ కేంద్రంలో బీరప్ప నగర్ 7వ వార్డు ఘనంగా బొడ్డెమ్మ పండుగ సంబరాలు.



తొర్రూరు టౌన్ సెప్టెంబర్ 20 (నిజం చెప్పుతాం) మహబూబాబాద్ జిల్లా,తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరప్ప నగర్ కాలనీలో బొడ్డెమ్మ వేడుకలు మహిళలు పిల్లలు అందరూ కలిసి అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారూ. మహిళలు ఎప్పుడు అని ఎదురు చూసే ఈ బొడ్డెమ్మ పండుగ బతుకమ్మ పండుగకు తొమ్మిది రోజుల ముందు వస్తుంది.. బొడ్డెమ్మ పండుగను కన్నెపిల్లలు మహిళలు సాయంత్రం సమయంలో పుట్టమట్టిని తీసుకొచ్చి 9 దొంతరలు, లేదా ఐదు లేదా మూడు అమ్మవారి ప్రతిరూపంగా (గద్దెలు) భావించి, పేర్చి తయారుచేసి ఎర్ర మట్టితో అలికి పసుపు కుంకుమ పూలతో అలంకరించి గౌరీ దేవి రూపంలో అమ్మవారికి తొమ్మిది రోజులు పాటు ఆటపాటలతో భక్తిశ్రద్ధలతో కోలాటాలతో నిర్వహిస్తారు. ఇది మహిళలు తమ సంస్కృతి సాంప్రదాయాలను గుర్తుంచుకోవడానికి, ఆనందించుకోవడానికి, ఒక వేదికగా అందిస్తుంది.

# రైతులకు ఉచితంగా రూ.3.94 కోట్ల వేరుశెనగ విత్తనాలు

**నూనెవిత్తుల పథకంలో 5475 ఎకరాలకు సాయం**

జడ్చర్ల సెప్టెంబర్ 20, (నిజం చెపుతాం)విత్తనాలతో పాటు ఉత్పత్తి పెరుగుదలకు చర్యలువ్యవసాయ యాంత్రీకరణలో సబ్సిడీపై 1029 యంత్రాలురూ.వెయ్యి నుంచి 2 లక్షల దాకా అందనున్న రాయితీఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వెల్లడి జాతీయ నూనె విత్తుల అభివృద్ధి పథకం కింద జడ్చర్ల నియోజకవర్గం పరిధిలోని 5475 మంది రైతులకు ఒక్కో రైతుకు ఒక ఎకరానికి 60 కిలోల చొప్పున సుమారు రూ.3.94 కోట్ల విలువైన వేరుశెనగ విత్తనాలను ఉచితంగా ఇవ్వనున్నట్లు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. ఆయా మండలాల్లో ఎంపిక చేసిన క్లస్టర్లలోని రైతులకు ఈ విత్తనాలను అందించనున్నట్లు తెలిపారు. దీనితో పాటుగా వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా నియోజకవర్గంలోని రైతులకు 40శాతం సబ్సిడీతో 1029 యంత్ర పరికరాలను అందించనున్నట్లు వివరించారు.నూనె విత్తుల అభివృద్ధి పథకంలో భాగంగా నియోజకవర్గంలోని ఆరు మండలాల పరిధిలో ఎంపిక చేసిన క్లస్టర్లలో 5475 ఎకరాల (2190 హెక్టార్లు)ను వేరుశెనగ సాగు కోసం ఎంపిక చేసినట్లు శనివారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో అనిరుధ్ రెడ్డి చెప్పారు. జడ్చర్ల మండలంలో 500 హెక్టార్లు, మిడ్జిల్ మండలంలో 500 హెక్టార్లు, నవాబుపేట మండలంలో 500 హెక్టార్లు, ఉర్కొండ మండలానికి 600 హెక్టార్లు, బాలానగర్ మండలానికి 60 హెక్టార్లు, రాజాపూర్ మండలానికి 30 హెక్టార్లు చొప్పున ఈ పథకంలో ఎంపిక చేసినట్లు తెలిపారు. నియోజకవర్గానికి 32 కల్టివేటర్లు మంజూరు కాగా వీటిపై రూ. 20 వేలు సబ్సిడీ ఇస్తారన్నారు. బండ్ ఫార్మర్లలో మ్యాన్యువల్ గా పని చేసే 3 యంత్రాలు మంజూరు కాగా వాటిపై రూ.15 వేలు, ఆటోమేటిక్ గా పని చేసే యంత్రాలు 4 మంజూరు కాగా వాటిపై రూ.1.50 లక్షలు సబ్సిడీ ఉంటుందని తెలిపారు. అలాగే 5 పవర్ వీడర్లు మంజూరు అయ్యాయని వీటిపై రూ.35 వేలు రాయితీ ఉంటుందని చెప్పారు. వీటితో పాటుగా 11 బ్రష్ కట్టర్లు మంజూరు కాగా వీటిపై రూ.35 వేలు సబ్సిడీ ఉంటుందన్నారు. అలాగే 9 పవర్ టిల్లర్లు 9 మంజూరు కాగా వీటిపై రూ.1 లక్ష, గడ్డి చుట్టే యంత్రాలు 6 మంజూరు కాగా వీటిపై రూ.2 లక్షల చొప్పున సబ్సిడీలు ఉంటాయని అనిరుధ్ రెడ్డి వివరించారు. ఈ పథకాలకు సంబంధించిన ఇతర సమాచారం వివరాల కోసం మండల వ్యవసాయ అధికారులు (ఎంఏఓలు), వ్యవసాయ విస్తరణాధికారు(ఏఇఓ) లను సంప్రదించాలని అనిరుధ్ రెడ్డి సూచించారు.



# యువదళిత యూత్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**-సమాజ సేవ, యువత అభివృద్ధి కోసం కొత్త కమిటీ హామీ**



నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి సెప్టెంబర్ 20 (నిజం న్యూస్)యువదళిత యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం నూతన కార్యవర్గాన్ని ఎన్నికచేసారు. సభ్యుల ఏకగ్రీవ నిర్ణయంతో కొత్త కమిటీ బాధ్యతలు చేపట్టింది. కొత్తగా ఎన్నికైన పదవిదారులు: అధ్యక్షులు పుట్ట సురేష్, ప్రధాన కార్యదర్శి గుండె ప్రేమ్ కుమార్, ఉపాధ్యక్షులు గుండె వేణు, కోశాధికారి శనిగరపు వినయ్, సహాయ కార్యదర్శి ముక్క సురేష్, గేమ్స్ సెక్రటరీ అరూరి పరమేశ్వర్. నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ యువతలో చైతన్యం, సంఘ ఐక్యత, క్రీడలు, విద్యా అభివృద్ధి కోసం కృషి చేస్తామని, సమాజ సేవా కార్యక్రమాలలో ముందుండి పనిచేస్తామని హామీ ఇచ్చారు. స్థానిక పెద్దలు, సంఘ సభ్యులు కొత్త కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా బతుకమ్మ సంబరాలు



జడ్చర్ల సెప్టెంబర్ 20, (నిజం చెపుతాం)పట్టణంలోని పంచ వేద విద్య మందిరంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు ప్రారంభించారు తెలంగాణలో బతుకమ్మ సంబరాలు మహాలయ అమావాస్య రోజున ప్రారంభమయ్యాయి. ఈ తొమ్మిది రోజుల పండుగలో భాగంగా, మహిళలు రకరకాల పూలతో 'బతుకమ్మ'ను అలంకరించి, పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ సంబరాలు జరుపుకుంటారు. ఈ పండుగ భూమి, నీరు, మానవుల మధ్య సంబంధాన్ని తెలియజేస్తుంది మరియు తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలుస్తుంది. పట్టణంలోని పంచ వేద విద్య మందిరంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ మహిళలు విద్యార్థినిలు పాల్గొన్నారు

# కేజీబీవీ ఘటన పై సమగ్ర విచారణ జరిపించాలి

**- మా స్పెషల్ ఆఫీసర్ మాకే కావాలంటున్న విద్యార్థినులు**
**- డిఎస్ఎఫ్ఐ నేతలతో వెల్లడించిన విద్యార్థినులు**



గూడూరు ప్రతినిధి సెప్టెంబర్ 20 నిజం చెబుతాం గూడూరు మండలంలోని బ్రాహ్మణపల్లి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయ లో జరిగిన ఘటన పై వాస్తవాలు తెలుసుకోవడానికి శనివారం డిఎస్ఎఫ్ఐ బృందం పాఠశాల విద్యార్థులతో కలిసి సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి సాయి కుమార్, గుగులోతు సూర్య ప్రకాష్ లు మాట్లాడుతూ 5 క్వింటాళ్ల బియ్యం మాయం జరిగిన సంఘటన పై సమగ్ర విచారణ జరిపించాలి అని, విచారణలో తేలిన బాధ్యుల పై చర్యలు తీసుకోవాలని అని వారి డిమాండ్ చేశారు అదే విధంగా జరిగిన ఘటన పై విద్యార్థినిలు మా స్పెషల్ ఆఫీసర్ మాకే కావాలంటూ, మా స్పెషల్ ఆఫీసర్ ను కావాలని రాజకీయ కుట్రలు చేసి ఇరికించాలని ప్రయత్నం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఒకవేళ మా స్పెషల్ ఆఫీసర్ కనుక తప్పు చేస్తే ఎలాంటి చర్యలు తీసుకున్న పర్వాలేదని విద్యార్థినులు మొరపెట్టుకున్నారు.... విచారణ అధికారులు వస్తున్నారు వెళ్తున్నారు కానీ మా విద్యార్థుల రిపోర్ట్ కూడా తీసుకోవాలని విద్యార్థులు డిమాండ్ చేశారు.. మా విద్యార్థుల రిపోర్టు తీసుకోకుండా ఎలాంటి చర్యలు తీసుకున్న మేము ఉపేక్షించమని తెలిపారు...ఈ కార్యక్రమంలో డిఎస్ఎఫ్ఐ మండల ఇన్చార్జి వీరేష్,నవీన్, సురేష్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు...

# చక్రుతండా గ్రామపంచాయతీలో పోషణ మాసం



గూడూరు ప్రతినిధి సెప్టెంబర్ 20 నిజం చెబుతాం గూడూరు మండలం చక్రు తండా గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శనివారం పోషణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు వి ఎన్ హెచ్ డి నిర్వహించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ భాషి పాక ఇందిరమ్మ ఆయా ఏఎన్ఎం రమాదేవి డాక్టర్ హిమాకర్ పిల్లలు గర్భిణీలు బాలింతలు ఆశ వర్కర్ తదితరులు పాల్గొన్నారు

# బతుకమ్మ సంబరాల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన రాణా ప్రతాప్ రెడ్డి

**- శివాని పబ్లిక్ స్కూల్‌లో సంబరాలు**
**- విద్యార్థులకు సాంస్కృతిక బోధన**




నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి సెప్టెంబర్ 20శివాని పబ్లిక్ స్కూల్ యాజమాన్యం ఆహ్వానం మేరకు జరిగిన బతుకమ్మ పండుగ సంబరాల్లో ముఖ్య అతిథులుగా పాల్గొని అందరికీ బతుకమ్మ మరియు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన వ్యక్తి భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి గారు. ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి గారు మాట్లాడుతూ, గురువులను గౌరవిస్తూ విద్యార్థులు ఉన్నతమైన స్థానంలో ఉండాలని, విద్యార్థి దశ నుండే సేవా భావంతో ఉండాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో పవిత్రంగా భావించే బతుకమ్మ పండుగ సందర్భంగా అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, ప్రకృతిని పూజిస్తూ జరుపుకునే ఈ పండుగ ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాలు ప్రతి విద్యార్థికి అర్థమయ్యేలా ఉంటాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి, పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, నర్సంపేట మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, అచ్చ దయాకర్, తాళ్లపెల్లి రాము, కొంకిస్ విఘ్నేష్, జూలూరి మనీష్, ఠాకూర్ విజయ్ సింగ్, కాసుల నాగేంద్ర బాబు, ఎద్దు కృష్ణంరాజ్, బానోత్ రాజేందర్, బానోత్ హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలోని వికలాంగుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోండి

**- వృద్ధులకు వితంతుల వికలాంగులకు ఇచ్చిన మాట నిలబెట్టుకో రేవంత్ రెడ్డి ఖబర్దార్**
**- ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ మంద.యాకమల్లు మాదిగ**



తొర్రూరు టౌన్ సెప్టెంబర్ 20(నిజం చెప్పుతాం)స్థానిక పట్టణ కేంద్రంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తొర్రూర్ పూర్వపాలక కార్యాలయం తొర్రూర్ మున్సిపల్ కమిషనర్ వినత పత్రం అందజేయడం జరిగినది తర్వాత.తొర్రూర్ మండలం అధ్యక్షులు జిల్లా ఉపేందర్ మాదిగ, ఎమ్మార్పీస్తూ డివిజన్ ఇంచార్జ మంద.యాకమల్లు మాదిగ సంయుక్తంగా మాట్లాడుతూ. వికలాంగులకు వృద్ధులకు ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు కావస్తున్న వికలాంగులకు వృద్ధులకు ఒంటరి మహిళలకు ఎన్నికల హామీ ప్రకారం 3000 నుంచి 6000 వరకు 2000 నుంచి 4000 వరకు తీవ్ర వైకల్యం గల వికలాంగులకు 15000 ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. ఎన్నికల హామీ ప్రకారం అన్ని రకాల ఆర్టీసీ బస్సులలో ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలి నాలుగు శాతం బ్యాక్లాగ్ ఉద్యోగాలు భర్తీ చేయాలి ఆర్టీసీ వ్యాపారంలో ఐదు శాతం రిజర్వేషన్ అమలు చేయాలి అన్ని ప్రభుత్వ కమిషన్లో లో, బోర్డులలో నామినేట్ హోదాలలో అనుభవజ్ఞులైన వికలాంగులను సభ్యులుగా నియమించాలి ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నా. విహెచ్పీఎస్ జిల్లా మండల నాయకులు వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా మహిళా అధ్యక్షురాలు తక్కలపల్లి మంజుల తొర్రూర్ మండల్ విహెచ్పీఎస్ గుగులోతు మంగమ్మ పంతులు సోమ్లా నాయక్ రామ్ రెడ్డి యాదమ్మ పుణ్య కిషన్ క్యాకమ్మ తక్కలపల్లి సమ్మయ్య ధర్మ విష్ణు ఎండి ఇబ్రహీం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు మండల గ్రామీణ వైద్యుల సంఘం నూతన కమిటీ ఎన్నిక



ఆలేరు, సెప్టెంబర్ 20 (నిజం చెపుతాం) ఆలేరు మండల గ్రామీణ వైద్యుల సంఘం నూతన కమిటీని శనివారం జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కొత్త కమిటీలో అధ్యక్షుడిగా అంకం శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శిగా సుల్తాన్ శ్రీనివాస్,కోశాధికారిగా చింతకింది కృష్ణమూర్తి బాధ్యతలు స్వీకరించారు.ఉపాధ్యక్షులుగా చింతకింది చంద్రశేఖర్,గోట్టి పాముల నర్సింహులు ఎన్నికయ్యారు.గౌరవ అధ్యక్షుడిగా చింతకింది మురహరి (రాష్ట్ర ఇసి నెంబర్) ను ఎన్నుకోగా,గౌరవ సలహాదారులుగా మొరిగాడి లక్ష్మయ్యగౌడ్,చింతకింది వెంకటయ్య,సహాయ కార్యదర్శిగా అంకం పురుషోత్తం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన కమిటీకి గ్రామీణ వైద్యులు,స్థానిక ప్రజాప్రతినిధులు,పలువురు ప్రముఖులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.సంఘం అభివృద్ధికి,గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి కొత్త కమిటీ కృషి చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# మృతి చెందిన మహిళా రైతు కుటుంబాన్ని ఆదుకోవాలి

**-అధికార పార్టీ నాయకులే రైతుల మిగతావారు రైతులు కాదా!**
**- అడవిదేవులపల్లి మండల విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ మండల మాజీ ఎంపీపీ ధనావత్ బాలాజీ నాయక్**



అడవిదేవులపల్లి సెప్టెంబర్ 20 (నిజం న్యూస్)యూరియా తొక్కిసలాటలో మహిళ రైతు గాయాల పాలై మృతి చెందిన ఘటన అడవిదేవులపల్లి మండలం గోన్య తండా గ్రామానికి చెందిన పాతలోత్ దస్సి మృతి చెందగా కుటుంబానికి తక్షణమే ప్రభుత్వం 50 లక్షల నష్టపరిహారం అందజేయాలని, అలాగే కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని అలాగే కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలనిమండల మాజీ ఎంపీపీ ధనావత్ బాలాజీ నాయక్, స్థానిక మాజీ సర్పంచ్ కొత్త మర్రెడ్డి, మరియు బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను నాయక్, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని స్థానిక మాజీ సర్పంచ్ కొత్త మర్రెడ్డి నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూరియా కోసం ప్రతిరోజు రైతులు గంటల తరబడి తమతమ వ్యవసాయ పనులు వదులుకొని వచ్చి పంటలను బతికించుకోవాలని ఆరాటంతో యూరియా కేంద్రాల వద్ద క్యూలో నిలబడుతుంటే రైతుల గోస ప్రభుత్వానికి కనబడటం లేదా అని అన్నారు.అలాగే ఒక మహిళ రైతు యూరియా కట్టల కోసం వెళ్లి తొక్కిసలాటలో మృతి చెందితే ఆ మహిళ కుటుంబాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు పరామర్శించకుండా స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం సిగ్గుచేటని అన్నారు.గత మా పదేళ్ల పాలనలో ముందస్తుగా ఏ రైతుకి యూరియా కొరత లేకుండా ప్రతి రైతుకు అందజేశామని అన్నారు. ప్రతి గ్రామంలో యూరియా సరఫరా కేంద్రం ఏర్పాటు చేయాలని

ఇప్పటికైనా తక్షణమే ప్రభుత్వం స్పందించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా,మండల కేంద్రంలోనే కాకుండా ప్రతి గ్రామాలలో కూడా యూరియా సరఫరా కౌంటర్లను ఏర్పాటు చేయాలని అన్నారు. అధికార పార్టీ నాయకులే రైతుల మిగతావారు రైతులు కాదా అని ఇందుకు నిరూపిస్తూ గురువారం రాత్రి బాలెంపల్లి గ్రామంలో అర్ధరాత్రి సమయంలో ఒక లారీ యూరియా ను తమ తమ నివాసాలకు తరలింపు చేసుకున్నారని. ఆరోపించారు. ఇట్టి విషయమై మండల సంబంధిత వ్యవసాయ అధికారులకు తెలియజేసిన స్పందించలేదని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ సర్పంచులు కొత్త మర్రెడ్డి, కుర్ర శ్రీను, పెరుమాళ్ళ శ్రీను, పాతు లోతు స్వామి నాయక్, సింగన్న, అడవిదేవులపల్లి మండల జడ్పిటిసి కుర్ర సేవియా నాయక్, కో ఆప్షన్ మెంబర్ బాబుజాను, ఉప సర్పంచ్ కేశవబోయిన కొండలు, మిర్యాలగూడ మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ బండి వెంకటేశ్వర్లు, పచ్చిపాల లింగయ్య, మాడిశెట్టి శంకర్, జల్లె పుల్లారావు, కాటం మల్లికార్జున్, మాచర్ల నాగరాజు, మరియు బిఆర్ఎస్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వాగతం పలికిన ఉద్యమకారుల ఫోరం నాయకులు




వలిగొండ సెప్టెంబర్ 20 (నిజం చెపుతాం) ఉద్యమకారులకు ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరుతూ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో 584 మండలాల చైతన్య యాత్ర శనివారం భువనగిరికి చేరుకున్న సందర్భంగా వారికి ఉద్యమకారుల ఫోరం నాయకులు భువనగిరికి తరలివెళ్లి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న, ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు శీలం స్వామి, యాదాద్రి జిల్లా గౌరవ అధ్యక్షులు కళ్లెం లక్ష్మారెడ్డి, గంధమల్ల బాలయ్య, ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, గౌరవ సలహాదారులు బత్తిని సహదేవ్ గౌడ్, చిలుగూరి సత్తిరెడ్డి, కళాకారుల విభాగం అధ్యక్షుడు మల్లం వెంకటేశం, కన్నెకంటి శ్రీనివాస్ చారి, కొండూరు సత్తయ్య, కదిరేణి స్వామి, దండ మల్లికార్జున్, పల్లెర్ల రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ఫా ఆదర్శ పాఠశాలలో చిన్నారుల చేత బతుకమ్మ సంబరాలు

డిండి సెప్టెంబర్ 20 నిజంచెపుతాం డిండి మండల కేంద్రంలో ఆల్ఫా ఆదర్శ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలనుప్రధానోపాధ్యాయురాలు భారతి ఆధ్వర్యంలో చిన్నారుల చేత బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి దసరా పండుగ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం ప్రకాష్, సినీ, లింగమయ్య, భార్గవి, కీర్తి, మహాజున, పూజ, సంధ్య విద్యార్థులు, విద్యార్థి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




# చందన పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు





**- పట్టణ ప్రజలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ప్రిన్సిపల్ అవ్వారు రామేశ్వరి**

చౌటుప్పల్,సెప్టెంబర్20 (నిజం చెపుతాం): చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని స్థానిక చందన పాఠశాలలో బతుకమ్మ పండుగ సందర్భంగా ఒకరోజు ముందుగానే బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీవిద్యార్థులు సంప్రదాయ దుస్తులు పట్టు పరికిణి,పట్టు పంచెలతో అలరించారు.చిన్నారులు రంగురంగుల బతుకమ్మలను పేర్చి తీసుకొని వచ్చారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అవ్వారు రామేశ్వరి మాట్లాడుతూ.. తెలంగాణ పేరు చెప్పగానే గుర్తుకొచ్చే పండగ బతుకమ్మ అని,పూల జాతర అని,వేళ ఏండ్ల చరిత్ర ఉన్న బతుకమ్మ పండుగ ఎంతో ప్రత్యేకమైనదన్నారు.ప్రకృతి ప్రసాదించిన రకరకాల పూలను సేకరించి,రంగులు అద్ది అందంగా బతుకమ్మను పేర్చి ఊరువాడ సంబరంగా జరుపుకుంటారని, బతుకమ్మ పాటలలో బాణీలు ఆయా ప్రాంతాల ఆచారాలు,పేర్లు, అలవాట్లను,భాషను కలబోసుకొని ఆడపిల్లల జీవితాలలో కష్టాలు,వారి అత్తవారింట్లో ఎదుర్కొనే సమస్యలను గురించి పాటలు పాడేవారన్నారు. తెలంగాణ ఉద్యమ కాలంలో బతుకమ్మ ప్రస్తావన ఆట,పాట లేని సమావేశం లేదంటే అతిశయోక్తి కాదని, బతుకమ్మ పాట ఆటతో ఉద్యమం ఒక పోరాట రూపమై ఎదిగిందన్నారు, బతుకమ్మ ప్రకృతితో ముడిపడిన పండుగని పువ్వులను దేవుడిగా కొలవడం,కష్టాలను కూడా పాటలుగా పాడుకోవడం ఒక్క తెలంగాణ ప్రజలకు మాత్రమే చెల్లిందని పేర్కొన్నారు.అందుకే తెలంగాణ ప్రభుత్వం ఎన్నో ఔషధ గుణాలున్న తంగేడుపువ్వులిను రాష్ట్ర పుష్పంగా గుర్తించబడిందని, బతుకమ్మ పేర్చడంలో వాడే ఆకులు,పూలలో మంచి ఔషధాలు గుణాలు ఉంటాయని,వీటిని చెరువులో కలపడం వల్ల నీటి శుద్ధి జరుగుతుందన్నారు.పండగ యొక్క విశిష్టత,పండుగ ప్రాముఖ్యతని విశిష్టతని పిల్లలందరికీ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలు ఆధ్యాపక బృందంతో కలిసి లిబతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాటలు పాడుతూ నృత్యాలు,కోలాటాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినిలు కే.స్వప్న,పద్మ అర్చన,జగదీశ్వరి,కవిత, దీప,లావణ్య,ఉష,తేజ, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# వైద్యుల నిర్లక్ష్యంతో చిన్నారి బలి

**- రూ.10 నాణెం మిగిందని సర్జరీ..**
**- అనస్థిషియా హైడోస్..**
**- స్పృహ కోల్పోయి ప్రాణాలు వదిలిన బాలిక**
**- వనస్థలిపురంలో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ఘటన**

భూదాన్ పోచంపల్లి,సెప్టెంబర్20:(నిజం చెపుతాం) భూదాన్ పోచంపల్లి/ వనస్థలిపురం:పది రూపాయల నాణెం ఓ చిన్నారి నిండు ప్రాణం బలికొంది. ఈ విషాద ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలంలోని భీమనపల్లి గ్రామంలోచోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. భీమనపల్లి గ్రామంనికి చెందిన ధాన్యమైన శేఖర్– జ్యోతిలకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. కుమార్తె ధాన్యమైన నిహారిక (11) గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఆరవ తరగతి చదువుతుంది. గురువారం సాయంత్రం నిహారిక ఇంటి బయట ఆడుతూ పొరపాటున పది రూపాయల నాణాన్ని మింగింది.ఈ విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పడంతో హుటాహుటిన బాలికను హైదరాబాద్ వనస్థలిపురంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడి వైద్యులు నిహారికకు ఆపరేషన్ చేసి పది రూపాయల నాణాన్ని తొలగించారు. శుక్రవారం ఉదయం నిహారికను డిశ్చార్జ్ చేశారు. ఆ రోజంతా నిహారిక ఆడుతూ పాడుతూ గడిపి రాత్రి నిద్రించింది. ఇవాళ ఉదయం నిహారికను నిద్ర లేపేందుకు ప్రయత్నించగా ముఖమంతా ఆకుపచ్చ రంగుతో అపస్మారక స్థితిలో కనిపించడంతో వెంటనే ఆపరేషన్ చేసిన ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడి వైద్యులు బాలికను పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించారు. ఆసుపత్రి వైద్యులు నిర్లక్ష్యంగా ఆపరేషన్ చేయడంతో ఇన్ఫెక్షన్ అయి బాలిక మృతి చెందిందని బంధువులు ఆరోపిస్తూ ఆసుపత్రి ఎదుట ఆందోళన చేపడుతున్నట్లు సమాచారం.

# కలెక్టరేట్లో స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



కాకినాడ,సెప్టెంబర్ 20(నిజం ప్రతినిధి): స్వర్ణ ఆంధ్ర –స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం కాకినాడ కలెక్టరేట్లో జిల్లా రెవెన్యూ అధికారి జె వెంకటరావు, డ్వామా పీడీ ఎ వెంకటలక్ష్మి, వికాస పీడీ కె లచ్చారావు ఇతర సిబ్బందితో కలిసి స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టరేట్లోని పరిసరాలను శుభ్రం చేశారు. గ్రీన్ ఏపీ కార్యక్రమం కింద మొక్కను నాటి, అందరిచేత స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డీఆర్వో వెంకటరావు మాట్లాడుతూ ప్రతి నెల 3వ శనివారం స్వర్ణ ఆంధ్ర –స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ పిలుపు మేరకు కాకినాడ జిల్లా అంతటా స్వర్ణ ఆంధ్ర –స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరు తమ పరిసరాలు పరిశుభ్రతపై అవగాహన పెంపొందించుకోవాలి ఆయన తెలిపారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో ఎస్ రామ్మోహన్ రావు, వివిధ విభాగాల అధిపతులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరు నాగారం నందు బతుకమ్మ సంబరాలు




ఏటూరు నాగారం సెప్టెంబర్ 20(నిజం న్యూస్) తెలంగాణ సంస్కృతిక సంప్రదాయానికి ప్రతీక గా నిలిచే బతుకమ్మ సంబరాలను ఏటూరు నాగారం డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్,బి. రేణుక దుర్గామాత దగ్గర పాలకాయ సమర్పణ చేసి అనంతరం విద్యార్థులు తీసుకొచ్చిన రంగురంగుల పూలతో బతుకమ్మలను చూడముచ్చటగా తీర్చడం జరిగింది అనంతరం అధ్యాపకులు, బోదనీతర సిబ్బంది, మరియు విద్యార్థిని విద్యార్థులు బతుకమ్మ ఆటపాటల్లో పాల్గొన్నారు. అనంతరం పక్కనే ఉన్న చెరువులో బతుకమ్మను నిమజ్జనం చేశారు.

# కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా నిర్వహించిన బతుకమ్మ సంబరాలు



మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్, సెప్టెంబర్, 20 (నిజం న్యూస్) మహబూబాబాద్ పట్టణం లోని కృష్ణవేణి పాఠశాలలో శనివారం ఘనంగా బతుకమ్మ సంబరాలు జరిగాయి ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులు బతుకమ్మలను పేర్చి, చక్కగా ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పురం భూపాల్ రెడ్డి, డైరెక్టర్ ఆవుల శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ ప్రీతి రెడ్డి లు పాల్గొన్నారు. సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ బతుకమ్మ సంబరాలను మా పాఠశాలలో ఘనంగా ప్రతి సంవత్సరం నిర్వహించుకుంటాం అందులో భాగంగా ఈ సంవత్సరం కూడా పిల్లలు చాలా ఉత్సాహంతో పాల్గొని ఆటపాటలతో చక్కగా బతుకమ్మలతో ఆడారు.సంస్కృతి సంప్రదాయాలు, అన్ని రకములైన మతాలకు సంబంధించి కార్యక్రమాలు మా పాఠశాలలో నిర్వహించుకోవడం జరుగుతూ ఉంటుంది. అంతేకాకుండా కుల మత భేదం లేకుండా అందరూ ఒకే విధంగా ఉండేటట్టుగా మతసామరస్యాన్ని కాపాడే విధంగా అన్ని కార్యక్రమాలు మా పాఠశాలలో నిర్వహించుకుంటాం అని తెలిపారు ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# క్షేత్ర సందర్శన




నాగారం సెప్టెంబర్ 20. నిజం చెపుతాం... ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణవ్యవసాయ విశ్వవిద్యాలయం రాష్ట్రవ్యాప్తంగా ప్రతి రెవెన్యూ గ్రామంలో ముగ్గురు రైతులకు పరిశోధన కేంద్రంలో అభివృద్ధి చేసిన నాణ్యమైన వరి మరియు పెసర విత్తనాలను సరఫరా చేసి విత్తనోత్పత్తిని గ్రామాలలో ప్రోత్సహించేందుకు గ్రామ గ్రామాన నాణ్యమైన విత్తనం క్వాలిటీ సీడ్ ఇన్ ఎవరీ విలేజ్ శనివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జీ స్వాతి అసిస్టెంట్ ప్రొఫెసర్ యాన్ నలిని అసిస్టెంట్ ప్రొఫెసర్ వ్యవసాయ పరిశోధన స్థానం, కంప సాగర్. నాగారం మండలంలోని , నాగారం వర్ధమానుకోట, ఈటూరు, గ్రామాలలోని వరి కేఎన్ఎం 1638 మరియు పెసర ఎం జి జి 385 క్షేత్రాలను పరిశీలించడం జరిగింది. ఈ పరిశీలనలో కొత్త రకాలలో ఎదుగుదల, పిలకల శాతం, పురుగులు, తెగుళ్లను లక్షణాలను పరిశీలించి రైతులకు తగు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణ కాంత్ మండల వ్యవసాయ అధికారి. , ఎన్ సాయిరాజ్, వ్యవసాయ విస్తరణ అధికారి, నాగారం. బి సంధ్య వ్యవసాయ విస్తరణ అధికారి వర్ధమానుకోట క్లస్టర్. జి శ్రీను వ్యవసాయ విస్తరణ అధికారి ఫణిగిరి క్లస్టర్ రైతులు బద్దం వెంకటరెడ్డి ఆకారపు శ్రీను మోదుగు నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడీ కేంద్రంలో పోషకాహారం ఆరోగ్యం.

**- అంగన్వాడిసూపర్వైజర్ ఎన్. రాజలక్ష్మి**



నేరేడుచర్ల, సెప్టెంబర్ 20/నిజం చెపుతాం న్యూస్: కందులవారిగూడెం అంగన్వాడి కేంద్రంలో శనివారం పోషణమాసంలో భాగంగా తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలు ప్రతి ఒక్కరు తీసుకోవాలని, చిరుధాన్యాల ప్రాముఖ్యత గురించి వివరించారు ప్లాస్టిక్ వాడకాన్ని అందరూ తగ్గించుకోవాలని సూపర్వైజర్ ఎన్ .రాజ్యలక్ష్మి తెలియజేశారు. పోషకాహార ప్రతిజ్ఞ చేయించారు. పాఠశాల ఉపాధ్యాయులు రవిగారు ప్రతి ఒక్కరూ రోజుకో గుడ్డు తినడం వల్ల సమతుల ఆహారం, ప్రోటీన్ శరీరానికి అందుతుందని ప్రతిరోజు గుడ్డు తినాలని చెప్పారు. ఆయా బంగారమ్మ తల్లులు ,విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జిల్లా ప్రజా పరిషత్ భుత్వ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ పండగ సంబరాలు.






నేరేడుచర్ల, సెప్టెంబర్ 20/నిజం చెపుతాంన్యూస్:నేరేడుచర్ల, దిర్శించర్లపీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థినులు రంగురంగులపూలతో బతుకమ్మలు పేర్చి ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు 21వ తారీకు నుండి దసరా సెలవులు పఠశాలలోశనివారంబతుకమ్మవేడుకలునిర్వహించారు. ప్రభుత్వ ఉపాధ్యాయులకు విద్యార్థికి విద్యార్థులకు బతుకమ్మ పండగదసరా శుభాకాంక్షలుతెలిపారుప్రధానోపాధ్యాయులు పుట్టూరుసత్యనారాయణరెడ్డి,బట్టుమధుమాట్లాడుతూపూలను,ప్రకృతిని పూజించే హైూన్నత"బతుకమ్మపండుగ"తెలంగాణకేసొంతమైనదని,ఆడపడుచులు ఆనందోత్సాహాలతో జరుపుకునే బతుకమ్మ పండుగ మనందరికీగర్వకారణం మహిళా ఉపాధ్యాయనిలు అన్నపూర్ణ మాధవి నాగమణి భానుమతి హప్రూన్, సైదాబీ నూర్జాన్ సబియా సరస్వతి బతుకమ్మ పండగ శుభాకాంక్షలుతెలిపారు ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రాబోయే వారం రోజులు ఏపీలో వానలే..

ఆంధ్రప్రదేశ్‌లో వర్షాలు ఊపందుకున్నాయి. ఒకవైపు ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తుండగా, మరోవైపు బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. దీంతో రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం కనిపిస్తోంది. విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించిన వివరాల ప్రకారం ద్రోణి ప్రభావంతో శనివారం రాయలసీమ, దక్షిణ కోస్తాలోని పలు ప్రాంతాల్లో వర్షాలు పడనున్నాయి. ముఖ్యంగా కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, వైఎస్సార్ కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన కుండపోత వర్షాలు కురిసే అవకాశముందని అధికారులు హెచ్చరించారు.

# అధికారులు స్పందిస్తారా ?




నాగారం సెప్టెంబర్ 20.నిజం చెపుతాం ప్రస్తుత అధికార వ్యవస్థలో ఒక ఆసక్తికర పరిస్థితి నెలకొంది.ఒకవైపు ప్రభుత్వం ఉద్యోగిగా జీతాలు,సౌకర్యాలు పొందుతూ,మరోవైపు విలేకరిగా చలామణి అవుతున్న కొందరు ప్రశ్నార్థకంగా మారారు.ఉద్యోగం, వృత్తి, పరిమితుల్లో కొనసాగాలి గాని విలేఖరి హోదా పేరుతో ప్రాధాన్యం పొందడం,అధికారుల ముందు గుర్తింపు సాధించడం, చట్టపరంగా, నైతికంగా, అనుమానాలకు తావిస్తుంది.ప్రజలకు న్యాయం చేయాల్సిన ఉద్యోగి సమాజానికి అద్దం పట్టాల్సిన విలేకరి...రెండు భిన్నమైన బాధ్యతలు,కానీ రెండింటిని ఒకే వ్యక్తి తన ఇష్టానుసారం కలిసి నడవడం సరైనదా ? ప్రజల్లో గందరగోళం సృష్టించే ఈ ద్వంద ప్రవర్తనను అధికారులు గమనిస్తున్నారా ? లేక తెలియనట్లే నటిస్తున్నారా ? అధికార వర్గాల కళ్ళముందే ఈ వ్యవహారం సాగుతుండడమే కాకుండా స్థానిక రాజకీయ వర్గాలు కూడా ఈ పరిస్థితిని గమనిస్తున్నారు. ఒక వ్యక్తి రెండు బిరుదులు వేసుకుని చలామణి అవడం వల్ల విశ్వసనీయత దెబ్బతినే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ప్రభుత్వ ఉద్యోగమా ? లేక విలేఖరిగా సేవా ? రెండింటిలో ఏదో ఒక దానికి స్పష్టంగా ఎంచుకోవాల్సిన సమయం వచ్చింది. లేకపోతే నిజాయితీగా పని చేస్తున్న ఉద్యోగులకు, విలేకరులకు, చెడ్డ పేరు రావడం తప్పదని విమర్శకులు చెపుతున్నారు. ఇప్పుడు అందరి దృష్టి అధికారులపై ఉంది ఈ ద్వంద వ్యవహారంపై ఎలాంటి చర్యలు తీసుకుంటారు ? లేక మామూలుగా గడిచి పోతుందా ? వేచి చూద్దాం

# తీన్మార్ మల్లన్న పార్టీలో ఎరుపు జెండా -కంకి కొడవలోని కంకిని గుర్తుగా చేసుకున్నందుకుఅభినందనలు

**- సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ధనంజయ నాయుడు అభినందనలు**



పాలక వీడు సెప్టెంబర్ 20 నిజ%శీ% చెపుతాం న్యూస్ బీసీల కోసం ఒక పార్టీ పెట్టాలని ముందుకొచ్చి సిపిఐ పార్టీలోని ఎర్రజెండాను.... కంకి కొడవలి గుర్తు లోని కంకి గుర్తును ఎంచుకున్నందుకు తీన్మార్ మల్లన్న ఎలియాస్ చింత పండు నవీన్ కు అభినందనలు తెలియజేస్తున్నట్లు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు అభినందనలు తెలియజేశారు

శనివారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా పాలకీడు మండల కేంద్రంలో విడుదల చేసిన పత్రిక ప్రకటనలో....

ఈ రాష్ట్రంలో అనేక మంది అనేక పార్టీలు ఏర్పాటు చేసి సరైన దిశా నిర్దేశం లేకుండా పెట్టిన పార్టీలు మఘ లో పుట్టి పుబ లో మాసిపోయాయి అని ఉదాహరణకు చిరంజీవి లాంటి వాళ్లు విజయశాంతి లాంటి వాళ్లు దేవేందర్ గౌడ్ మరియు ఆలేనరేంద్ర లాంటి వాళ్ళు పెట్టిన పార్టీలు కాలగర్భంలో కలిసిపోయారని..... ఇప్పుడు తీన్మార్ మల్లన్న పై సామాజిక బాధ్యత ఉన్నది అని ఇలాంటి వాళ్లు పార్టీ పెడితే రాష్ట్ర ప్రజలతా తీక్షణగా గమనిస్తున్నారన్నది ఆయన గమనంలో ఉంచుకోవాలని సాంస్కృతిక ఉద్యమం లేకుండా ఆవేశంగా పార్టీ పెడితే అగ్రవర్ణాల ముందు అభాసు పాలయ్యే ప్రమాదం పొంచి ఉన్నదని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ మేధావుల అభిప్రాయాలను తీసుకొని ముఖ్యంగా వామపక్ష పార్టీలను పరిగణలోకి తీసుకోవడం వల్ల ఆయన పెట్టిన పార్టీకి మద్దతు లభిస్తుందని ఆయన సూచించారు వామపక్ష పార్టీల సహకార ఉన్నంతవరకు ఎన్టీఆర్ రాజకీయాల్లో సింహంలానే బ్రతికాడని ఎప్పుడైతే వామ పక్షాలను దూరం చేసుకున్నాడో.. ఆయన పార్టీ తెలంగాణలో ఉప్పుగల్లుకు కూడా లేకుండా పోయిందని ఆయన గుర్తు చేశారు

# బి ఆర్ ఎస్ పార్టీలో చేరిక




నాగారం సెప్టెంబర్ 20. నిజం చెపుతాం.. నాగారం మండల పరిధిలోని డి కొత్తపల్లి గ్రామానికి చెందిన గైగుల్ల లింగస్వామి మరియు తదితరులు శనివారం నాగారం బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలే మా బలం అభివృద్ధి అనే మాటను కేవలం నినాదంగా కాకుండా కార్యరూపంలో చూపించగల ఏకైక పార్టీ బి ఆర్ ఎస్ పార్టీ అని, గతంలో కాళేశ్వరం, మిషన్ భగీరథ, కాకతీయ వంటి పథకాలు రాష్ట్రం రూపు రేఖలు మార్చేశాయని వివరించారు. రైతులకు ఉచిత విద్యుత్, రుణమాఫీ, రాయితీలు, పింఛన్లు, విద్యార్థుల కోసం, గిరిజన బీసీ ఎస్సీ, ఎస్టీ హాస్టల్స్ ఇవన్నీ బి ఆర్ ఎస్ పాలనలోనే సాధ్యమయ్యె యని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి. సైదులు, వీరయ్య, యాదగిరి, సతీష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి




పెన్ పహాడ్ సెప్టెంబర్ 20 నిజం చెపుతాం న్యూస్: మండల పరిధిలోని ధూపహాడ్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు విద్యని అభ్యసిస్తున్న ఉపాధ్యాయులు మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ప్రధానోపాధ్యాయుల ను శనివారం ఇటుకల నగేష్, నల్ల వాణి ఉపాధ్యాయురాలను ఘనంగా పెన్ పహాడ్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి నాగేశ్వరరావు ధర్మపత్ని ధనలక్ష్మి ఉపాధ్యాయులను ఘనంగా ధూపహాడ్ ప్రాథమిక పాఠశాలలో సన్మానించినారు ఈ సందర్భంగా పెన్ పహాడ్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ పాఠశాలకు చెందిన ఇద్దరు ఉపాధ్యాయులు మండల స్థాయిలో ఉత్తమ అవార్డు పొందడం చాలా ఆనందదాయకమని ఆయన అన్నారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని విలువలను పెంపొందించడానికి ఉపాధ్యాయులంతా కృషి చేయాలన్నారు. విద్యార్థులు వివిధ రంగాలలో రాణించేందుకు వారిని ఉన్నంత స్థాయికి చేర్చడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎప్పటికీ మరువలేరన్నారు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నేర్చుకున్న విజ్ఞానాన్ని విద్యార్థులకు మంచి వారి పురోగతికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ నిమ్మల లీల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పురపాలక సంఘము ఆధ్వర్యంలో స్వచ్ఛంద హీ సేవ కార్యక్రమం




హుజూర్ నగర్ సెప్టెంబర్ 20 నిజం చెపుతాం న్యూస్ పురపాలక సంఘంకార్యాలయం హుజూర్ నగర్ అనగ రోజున స్వచ్ఛత హీ సేవ కార్యక్రమములో భాగముగా పురపాలక సంఘ పరిధిలో ఉదయం 6 గంటలకు స్థానిక పోలీస్ క్వార్టర్స్ పరిసరాలలో పిచ్చి మొక్కలు తొలగించండం జరిగినది, ఉదయం 9 గంటలకు 14 వ వార్డు నందు గలఎంపీపీ ఎస్ ప్రాథమిక పాఠశాల పరిసరాలలో పిచ్చి మొక్కలు తొలగింపు మరియు ఉదయం 11 గంటలకు కోదాడ మెయిన్ రోడ్డు మాధవరాయిని గూడెం స్టేజ్ వద్ద రోడ్డు పక్కన ఉన్న చెత్తను తొలగించి మరియు బ్లీచింగ్ పౌడర్ చల్లి అట్టి చెత్త మొత్తాన్ని డంప్ యార్డుకు పంపించుట జరిగినది ఇట్టి కార్యక్రమములో ఎం.అశోక్, శానిటరీ ఇన్స్ పెక్టర్, సబ్ ఇన్స్ పెక్టర్ శ్రీ మోహన్ పోలీస్ సిబ్బంది, 14 వ వార్డు కు చెందిన శ్రీ కొలపూడి యోహాను, వార్డు ప్రజలు మరియు పురపాలక సంఘ జవాన్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు



# ఘనంగా అక్షయ ఐఐటి ఫౌండేషన్ స్కూల్ నందు బొమ్మల కొలువు,బతుకమ్మ సంబరాలు

కోదాడ, సెప్టెంబర్ 20 ( నిజం చెపుతాం ) ఘనంగా బతుకమ్మ సంబరాలను శనివారం కోదాడ పట్టణంలోని నయా నగర్ లో గల అక్షయ ఐఐటి ఫౌండేషన్ స్కూల్ కరస్పాండెంట్ బి ఎల్. నరసింహారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి బతుకమ్మ సంబరాల వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చింతకుంట్ల నాగమణి, మల్లీశ్వరి లు పాల్గొని విద్యార్థులతో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం చింతకుంట్ల నాగమణి, మల్లీశ్వరి లను ఘనంగా శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ బిఎల్. నరసింహారావు మాట్లాడుతూ తెలంగాణలో ఎంతో భక్తిశ్రద్ధలతో దేవి నవరాత్రులు అమ్మవారిని పూజిస్తూ బతుకమ్మ సంబరాల నిర్వహిస్తుంటామని. అలాగే విద్యార్థులకు చదువుతోపాటు పండుగలు, సంస్కృతి సంప్రదాయాలు వాటి విలువలు కూడా తెలియపరచాలని ఉద్దేశంతో స్కూల్ నందు వేడుకలను నిర్వహిస్తుంటామని తెలియజేశారు. ప్రతి విద్యార్థికి



చదువుతోపాటు ఆటలు పాటలు కూడా ఒక భాగమే నని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు శిరీష, ఫాతిమా, వీరబాబు, కవిత, నిరోష వెంకటేశ్వరరావు, లక్ష్మి, కళ్యాణి, శ్రీనిధి, ఉమా, మన్మధరావు, లావణ్య తదితరులు ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నూతన గ్రామపంచాయతీ భవనము, అంగన్వాడి భవన శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి సెప్టెంబర్ 20(నిజం చెపుతాం)నారాయణఖేడ్ మండల పరిధిలోని హుక్రన(జి) గ్రామం లో శనివారం రోజు 20 లక్షల రూపాయలతో మంజూరైన నూతన గ్రామపంచాయతీ మరియు 12 లక్షల రూపాయలతో నూతన అంగన్వాడి భవన నిర్మాణనికి శంకుస్థాపన చేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డిఅనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ హుక్రన గ్రామం అంటేనే కాంగ్రెస్ పార్టీ అభిమాన గ్రామము అని ఈ గ్రామానికి ఏం చేసిన కాంగ్రెస్ పార్టీ చేసిందని ఎమ్మెల్యే అన్నారుగత పది సంవత్సరాల కాలం అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం కనీసం గ్రామానికి పంచాయతీ భవనం నిర్మించకపోవడం దుర్మార్గపు పాలనకు నిదర్శనం అని ఎమ్మెల్యే అన్నారు కనీసం అంగన్వాడి భవనం కూడా నిర్మించలేదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు హుక్రాన గ్రామానికి మొత్తం 8 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయినావని ఇంకా అవసరమైతే ఇంకా 10 ఇండ్లు పేదల కోసం ఇవ్వడానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు అనంతరం జి.హుక్రన గ్రామంలోని బిఆర్ఎస్ పార్టీ



నుండి 20 కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలోకి ఖేడ్ ఎమ్మెల్యే సంజీవ రెడ్డి గారు చేస్తున్న అభివృద్ధిఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, తాహెర్ అలీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు,సంగన్న న్యాయవాది, పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ, శ్రీకాంత్ రెడ్డి,పవన్ యూత్ కాంగ్రెస్ నాయకులు,డి.వెంకట్ రామ్ రెడ్డి,ఆర్. లక్ష్మ రెడ్డి,ఆర్.బసి రెడ్డి,డి.నాందేవ్ రెడ్డి,రాఘవ్ రెడ్డి,సంగ రెడ్డి,సుభాష్,బి.నగేష్, బి.రాములు,బి.రాజు, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# వేపల సింగారం మండల ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

హుజూర్నగర్ మండలం సెప్టెంబర్ 20 నిజం చెపుతాం న్యూస్ (రూరల్) హుజూర్నగర్ మండలం వేపల సింగారం మిట్ట గూడెం మండల ప్రాథమిక పాఠశాల యందు విద్యార్థులు రంగు రంగు పూలతో బతుకమ్మను పేర్చి ముందస్తు బతుకమ్మ వేడుకలను నిర్వహించినారు 21వ తారీకు నుండి దసరా సెలవులు కావున పాఠశాలలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించి ముందస్తు ఉపాధ్యాయులకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు విజయకుమార్ మాట్లాడుతూ ప్రకృతిని పూజించే మహోన్నత మైన బతుకమ్మ పండుగను తెలంగాణకే సొంతమైనదని ఆడపడుచులు ఆనందోత్సవాలతో జరుపుకునే బతుకమ్మ పండుగ మనందరికీ గర్వకారణం అని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు పద్మ గ్రామ పెద్దలు




మాజీ సర్పంచ్ అన్నెం శిరీష కొండారెడ్డి సారెడ్డి భాస్కర్ రెడ్డి సామల బ్రహ్మారెడ్డి పాఠశాల విద్యార్థులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 (నిజం చెపుతాం) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులుబతుకమ్మ సందర్భంగా గౌరమ్మను పసుపు రంగు పూలతో పేర్చి తొమ్మిది రోజుల పాటు ఆటపాటలాడి పూలను నీటిలో వదులుతారు. శివుడు లేని పార్వతి గురించి పాటలగా పాడుతూ బతుకమ్మను జరుపుకుంటున్నారు తెలంగాణ వాసులు.బతుకమ్మ పండుగ ప్రకృతిని అరాధించే పెద్దహపండుగ. పూలు బాగా వికసించే కాలంలో,హజలవనరులుహసమృద్ధిగా పొంగి పొరలే సమయంలో బతుకమ్మ పండుగ వచ్చి, భూమితో, జలంతో, మానవ అనుబంధాన్ని సంబరంగా జరుపుకోబడుతుంది. ఈ సంబరాలు జరుపుకునే వారం అంతటా స్త్రీలు "బొడ్డెమ్మ" (మట్టితో చేసేహదుర్గాదేవిహబొమ్మ) ను బతుకమ్మతో పాటూ చేసి నిమజ్జనం చేస్తారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం



ప్రధానోపాధ్యాయులు భారతి విజయ మంగళ నిర్మల శశిరేఖ శ్రీదేవి శిరీష భాను ప్రకాష్ నర్సింలు నరసింహ ప్రతాప్ మధుసూదన్ రావు రఘురాం రెడ్డి లక్ష్మణ్ వెంకటేష్ మరియు విద్యార్థులు బతుకమ్మ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దేవిమాత మండపాలకు పట్టు చీరాల పంపిణీ చేసిన అర్బన్ ఎమ్మెల్యే

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 20 (నిజం చెపుతాం):- నిజామాబాద్ జిల్లా లో ఇందూర్ నగరం ధన్ పాల్ లక్ష్మీబాయ్,విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మార్వాడి గల్లీ డి ఎస్ ఎన్ కార్యాలయంలో నిర్వహించిన పట్టుచీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు,ట్రస్ట్ చైర్మన్ ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు దేవి నవరాత్రుల సందర్భంగా ఇందూర్ నగరంలోని దాదాపు 250 మండపాలకు పట్టు చీరలు పంపిణీ చేయడం జరిగిందన్నారు.గత 11 ఏళ్ల నుండి తన ట్రస్ట్ ద్వారా ఈ సేవ కార్యక్రమాలతో పాటు హిందూ పండుగలకు తమ వంతు సహకారం అందించడం జరుగుతుందన్నారు.హిందూ ధర్మంలో శరన్నవరాత్రి పండుగకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉందన్నారు,చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలసి ఈ పండుగను జరుపుకుంటారని అన్నారు. దుర్గా దేవి,మహిషాసురుడనే రాక్షసునితో 9 రాత్రులు యుద్ధము చేసి అతనిని వధించిన సందర్భంగా ఈ పండుగను దుర్గాదేవికి అంకితం చేయబడిందని అన్నారు.హిందూ బంధువులు ఆడపడుచులు అంత ఐక్యతతో,భక్తి శ్రద్దలతో నిర్వహించే దేవి నవరాత్రులకు తమ వంతు సహకారం అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. హిందూ ధర్మరక్షణకు,హిందూ సంస్కృతి,సంప్రదాయాలను పెంపొందించడానికి ప్రతి కార్యానికి తన ట్రస్ట్ ద్వారా సేవాలాందించడానికి ముందుంటమన్నారు,అమ్మ ఆశీర్వాదం ఉంటే అన్ని ఉన్నట్లే అని రాష్ట్ర ప్రజలందరు



సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని రైతన్నలు సకాలంలో వర్షాలు కురిసి అధిక పంటలు పండించి సుభిక్షంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ రాజావెంకట్ రెడ్డి,ధన్ పాల్ లక్ష్మీబాయి,విఠల్ గుప్త ట్రస్ట్ సభ్యులు ఉదయ్ కుమార్,ప్రణయ్ కుమార్,బిజెపి నాయకులు,కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# పాము కాటుతో మూడేళ్ల బాలుడు మృతి

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నిజం న్యూస్ సెప్టెంబర్ 20పాముకాటుతో బాలుడు మృతి చెందిన ఘటన మహమ్మద్ నగర్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్ఐ శివకుమార్ తెలిపిన వివరాల ప్రకారం..మాచరెడ్డి మండల కేంద్రానికి చెందిన గంగుల రాజమణి తన తల్లి గారి ఇంటికి ఈనెల 12న తన కొడుకుని తీసుకొని మహమ్మద్ నగర్ కి వచ్చింది. రోజు మాదిరిగానే బుధవారం రోజు రాత్రి తిని పడుకున్నాకా.. గురువారం ఉదయం తెల్లవారుజామున కొడుకు భాస్కర్ కు (3) పాము కాటు వేసింది. గమనించిన తల్లి వెంటనే బాన్సువాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించింది. అయితే అక్కడి డాక్టర్ల సలహా మేరకు నిజామాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స



అందజేశారు. పరిస్థితి విషమించడంతో శుక్రవారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో భాస్కర్ మరణించాడని ఎస్సై తెలిపారు. తండ్రి గంగుల నరసింహులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు ఆయన తెలిపారు.

# డాక్టర్ ఏఎస్ రావు ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి





**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 20 (నిజం చెపుతాం) ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ( ఈసీఐఎల్ ) వ్యవస్థాపకుడు డాక్టర్ ఎ.ఎస్. రావు ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు డాక్టర్ ఏఎస్ రావు 111 పుట్టిన రోజు సందర్భంగా ఈసీ నగర్ కమ్యూనిటీ హాల్ వద్ద అలాగే సాయి సుధీర్ కాలేజ్ లో నిర్వహించిన రక్తదాన శిబిరం ఏ ఎస్ రావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.తర్వాత హోమి జై బాబా కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ఏ ఎస్ రావు నగర్ కు ఆయన చేసిన సేవలు మరువలేనివి అని ఆయన బాటలో అందరూ ముందుకు సాగాలని ఆయన జయంతి నీ ఘనంగా నిర్వహించిన నిర్వహకులు అభినందనీయులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు సొసైటీ సభ్యులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠధామాల లో మౌలిక వసతులు కల్పించాలని మున్సిపల్ అధికారులకు వినతి

**- ఫిర్జాదిగూడ కార్పొరేషన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి**

**- రెండు నెలల లోపు అన్ని వసతులు పూర్తి చేస్తాం హామీ ఇచ్చిన కమిషనర్**




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 20 (నిజం చెపుతాం) పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు వైకుంఠ దామాలను నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి స్థానిక వైకుంఠ దామాల నిర్వాహకులతో కలిసి సందర్శించారు.కరెంటు స్థంబాలు, సరైన లైట్లు లేకపోవడం,స్నానాల గదులకు తలుపులు లేకపోవడం వంటి మౌలిక వసతులు సరిగ్గా లేకపోవడం నేరుగా గమనించారు. తుంగతుర్తి రవి వెంటనే ఈ సమస్యలను మున్సిపల్ కమిషనర్, డీ.ఈ, ఏ.ఈ, సంబంధిత మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించి, రెండు నెలలలోపు కార్పొరేషన్ పరిధిలోని అన్ని స్మశాన వాటికల్లో లైట్లు,వాటి నిర్వహన, తాగునీటి సదుపాయం వంటి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా



తుంగతుర్తి రవి మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరికీ గౌరవప్రదమైన అంతిమయాత్ర కల్పించాల్సిన బాధ్యత మనపై ఉంటుందని, అందుకోసం వైకుంఠ దామాలలో అన్ని మౌలిక సౌకర్యాలు అందుబాటులో ఉండాలి,ఎక్కడా నిర్లక్ష్యం జరగకూడదని అన్నారు. తక్షణం స్పందించి అధికారులతో పరిశీలించి త్వరలో ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చిన మున్సిపల్ కమిషనర్ కు తుంగతుర్తి రవి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ కుమ్మరి సంఘం భవనం నిర్మిస్తా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్సెప్టెంబర్ 20( నిజం చెపుతాం) ఉప్పల్ కుమ్మరి సంఘం సభ్యులు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి కి వారి క్యాంపు కార్యాలయంలో కుమ్మరి సంఘం భవనం నిర్మించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎలక్షన్లో ఇచ్చిన ప్రతి హామీని కచ్చితంగా నెరవేరుస్తానని అన్నారు ఉప్పల్ కుమ్మరి సంఘం భవనం నిర్మించి ,ఇచ్చిన మాట నిలబెట్టుకుంటానని అన్నారు కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ కురుమ సంఘం నాయకులుజి బోగుట యాదయ్య జి మల్లేష్ భాస్కర్, అశోక్ ఫోటో,బుల్లెట్ కృష్ణయన్ జంగయ్య బి ప్రకాష్ జి రాధా కిశోర్, కీసర భిక్షపతి,జి మహేశ్ భిక్షపతి,జి కృష్ణ (సత్తయ్య) మొదలగువారు పాల్గొన్నారు



# రామంతపూర్ చిన్న చెరువులో బతుకమ్మ పండుగ ఏర్పాట్లు

**- ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ రవి ని కలిసిన కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు తాళ్లమంగ అంబటి భాగ్యలక్ష్మి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 20 (నిజం చెపుతాం) తెలంగాణ సంప్రదాయాలకు, సాంస్కృతిక విలువలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సంబరాలను రామంతపూర్ చిన్న చెరువులో నిర్వహించేందుకు కావలసిన సదుపాయాలపై శనివారం ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ రవి నీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు, డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు తాల్లా మంగా జిల్లా మహిళా మోర్చా నాయకురాలు అంబటి భాగ్యలక్ష్మి కలిసి వినతి పత్రం సమర్పించారు గత 20 సంవత్సరాలుగా ఉప్పల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్ ప్రభాకర్ ఆధ్వర్యంలో నిరంతరాయంగా జరుగుతున్న బతుకమ్మ సంబరాలు ఈ ఏడాది కూడా అంగరంగ వైభవంగా నిర్వహించాలని కమిటీ నిర్ణయం తీసుకుంది మహిళల ఆత్మ గౌరవాన్ని కాపాడుతూ చిన్న చెరువులో బతుకమ్మ పండుగ జరుపుకునేందుకు తగిన



సదుపాయాలు కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ స్పందిస్తూ చిన్న చెరువులో బతుకమ్మ పండుగ ఏర్పాట్లను తక్షణమే చేపట్టాలని డి.ఇ. నాగమణి కి ఆదేశాలు జారీ చేశారు

# నాచారం వార్డు కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ వి హెచ్ పి ఎస్ మహా ధర్నా

**-పెన్షన్లు పెంచే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం ఆగదు**

**- నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ కు వినతి పత్రం ఇచ్చిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కేశవులు**

**- ఎమ్మార్పీఎస్ ఉప్పల్ కోఆర్డినేటర్ ఏర్పుల నాగరాజు**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 20 (నిజం చెపుతా%శీ%)మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాఉప్పల్ నాచారం డివిజన్ కార్యాలయం ముందు వికలాంగుల పెన్షన్ 6వేల, వృద్ధులు,వితంతువులు, ఒంటరి మహిళలకు 4వేల, కండరాల బలహీనత గళ్ళ వారికి 15వేలు పెన్షన్ పెంచాలనిప డిమాండ్ తో ధర్నా కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులకు,చేయూత పెన్షన్ దారులకు ఇచ్చిన హామీ నెరవేర్చాలి పెన్షన్లు పెంచేవరకు కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం ఆగదు శనివారం ఎమ్మార్పీఎస్, వికలాంగుల హక్కుల పోరాట సమితి చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వికలాంగుల పెన్షన్ 6వేలకి, చేయూత పెన్షన్ దారుల పెన్షన్లు 4వేలకి, కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నాచారం మున్సిపల్ కార్యాలయం ముందు మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో పెన్షన్ దారుల పాల్గొన్నారు ఈ కార్యక్రమం జిల్లా అధికార ప్రతినిధి కోరిపాక అంజి మాదిగ ఆధ్వర్యంలో జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి వికలాంగులకు చేయూత పెన్షన్ దారులకు ఇచ్చిన హామీనీ వెంటనే అమలు చేయాలని పిలుపునిచ్చారు, ప్రభుత్వం పెన్షన్లు పెంచడంలో నిర్లక్ష్యం వాయిస్తే, ప్రభుత్వం పై పోరాటం ఉధృతం చేస్తున్నారు అనంతరం నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజన శేఖర్ కు వినతి పత్రం అందించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు కేశవులు ఎమ్మార్పీఎస్ ఉప్పల్ కోఆర్డినేటర్ ఏర్పుల నాగరాజు నాచారం డివిజన్ అధ్యక్షుడు మూర్తి నాగరాజు కోరపాక యోగేష్ సునీల్ విహెచ్పిఎస్ అనిల్ సుమన్ సైదులు కిషన్ సోమయ్య శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# దసరా పండగ బొమ్మల కొలువు సంప్రదాయాలకు నెలవు



కోదాడ, సెప్టెంబర్ 20 ( నిజం చెపుతాం ) కోదాడ పట్టణంలో బాలాజీనగర్ లో ఉన్న ఎస్ఆర్ఎం స్కూలు నందు దసరా బొమ్మల కొలువును స్కూల్ ఛైర్మెన్ కేశనేని శ్రీదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... హిందూ సంప్రదాయాలను, ఆచారాలను ప్రతిబింబించేలాగ, పల్లెటూరి వాతావరణం ఉట్టిపడేలాగా, నాటి తరానికి నేటి తరానికి గల వ్యత్యాసాలను చూపిస్తూ నెలకొండ వారిచే చెక్కతో తయారుచేసిన బొమ్మల కొలువును ప్రదర్శించామని వారన్నారు. అలాగే విద్యార్థులు చేత బతుకమ్మలను తయారు చేపించి ఆటపాటలతో దసరా ఉత్సవాలను ప్రారంభించామని అలాగే ప్రకృతి నుంచి వచ్చే బతుకమ్మ పువ్వులు ఆకులలో ఉండే ఔషధ గుణాలను సైతం విద్యార్థులకు వివరించామని ఈ సందర్భంగా తెలిపారు. 1600 మంది విద్యార్థులతో అత్యున్నతమైన విద్యతోపాటు విద్యార్థులలో మానసిక ఉల్లాసాన్ని కలిగే విధంగా ఎస్ఆర్ఎం స్కూల్ ముందుకు వెళుతుందని ఈ సందర్భంగా తెలిపారు.

# ఉస్మానియా మెడికల్ కాలేజీలో సీటు సాధించిన జీలకర్ర ప్రణవి



నేరేడుచర్ల, సెప్టెంబర్ 20/నిజం చెపుతాం న్యూస్: లయన్స్ క్లబ్ పూర్వ అధ్యక్షులు జీలకర్ర రామస్వామి కుమార్తె జీలకర్ర ప్రణవి ఉస్మానియా మెడికల్ కాలేజీలో సీటు సంపాదించిన సందర్భంగా శనివారం లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ కీత కనకయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన డిస్ట్రిక్ట్ చైర్పర్సన్లు లయన్ బట్టు మధు, లయన్ చల్లా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ %-% విద్యలో ఉన్నత శిఖరాలను అధిరోహించి, సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. అలాగే మన లయన్స్ క్లబ్ మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి లయన్ షేక్ యూసుఫ్, ట్రెజరర్ లయన్ సరికొత్త నాగేశ్వరరావు, సభ్యులు లయన్ బాల వెంకటేశ్వర్లు, లయన్ శావయ్య, లయన్ సురేష్, లయన్ మూలగుండ్ల వెంకటరెడ్డి మెడికల్ సీట్ సాధించిన జీలకర్ర ప్రణవికి అభినందనలు తెలిపారు.

# శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆహ్వానం



హుజూర్నగర్ మండలం సెప్టెంబర్ 20 నిజం చెపుతాం న్యూస్ (రూరల్) హుజూర్నగర్ మండలం వేపల సింగారం గ్రామంలో వేచి ఉన్న శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి పత్రిక ప్రకటన ప్రియా భగవత్ బంధువులారా మన వేపల సింగారం గ్రామంలో వేచి ఉన్న శ్రీదేవి భూదేవి వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో దసరా పండుగకు దుర్గమ్మ తల్లి విగ్రహం ఏర్పాటు చేయడం జరుగుతుంది అలాగే బతుకమ్మ ఆటపాటలు రేపు అనగా 21-9- 2025 సాయంత్రం 6 గంటలకు ప్రారంభం అవుతున్నది 11 రోజులు పాటు బతుకమ్మలు తయారు చేసుకొని మహిళా భక్తులందరూ భగవత్ కార్యక్రమంలో పాల్గొని బతుకమ్మ ఆటలు ఆడుకొని తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి అనుగ్రహానికి పాత్రులు కాగలరునీ కోరుచున్నాము ఇట్టి కార్యక్రమం దేవాలయ కమిటీ ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించబడును

# పాపిరెడ్డి కాలనీలో 'మన బస్తి బాట' కార్యక్రమం విజయవంతం.





శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 20 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం106వ డివిజన్ ప్రజల సమస్యలను వీధి వీధిగా అవగాహన చేసుకున్న మారబోయిన రవి యాదవ్. తేదీ 20.09.2025 శనివారం శేరిలింగంపల్లి నియోజకవర్గం 106వ డివిజన్లోని పాపిరెడ్డి కాలనీలో ప్రజా సమస్యలపై "మన బస్తి బాట" కార్యక్రమం యొక్క 7వ రోజు విజయవంతంగా నిర్వహించబడింది. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మారబోయిన రవి యాదవ్ ఉదయం 7 గంటలకే పాపిరెడ్డి కాలనీ చేరుకుని, గాంధీ విగ్రహానికి పుష్పాంజలి అర్పించిన తర్వాత వీధి వీధిగా ప్రజల సమస్యలను నేరుగా విన్నారు. ప్రజలు తెలిపిన ప్రధాన సమస్యలు:

- ✓ తాగునీటి సమస్య: వారానికి ఒకసారే నీరు వస్తుంది, ప్రెషర్ చాలా తక్కువ వస్తున్నది..
- ✓ డ్రైనేజీ సమస్య: అన్ని ప్రాంతాల్లో డ్రైనేజీ పైపులు పూర్తిగా దెబ్బతిన్నాయి...
- ✓ స్ట్రీట్ లైట్ల లోపం: విద్యుత్ స్తంభాలపై దీపాలు లేవు...
- ✓ స్కూల్ ప్రమాదం: గవర్నమెంట్ స్కూల్ దగ్గర స్ట్రీట్ రోడ్ ఓపెన్ డ్రైనేజీ వల్ల పిల్లలు జారిపడిపోయారు. చెత్తా సమస్య: చందానగర్ రైల్వే స్టేషన్ ట్రాక్ పక్క లంగా మొత్తం చెత్తా అలాగే ఉంటున్నది దానివల్ల ప్రజలకు సమస్యలు వస్తున్నాయి. రవి యాదవ్ హామీ:"ఈ సమస్యలన్నింటినీ తక్షణంగా జిహెచ్ఎంసి అధికారుల దృష్టికి తీసుకువెళ్తాను. ప్రజల ప్రాథమిక సమస్యల పరిష్కారం కోసం నేను నిరంతరం పని చేస్తాను" ఈ కార్యక్రమం లో కే.ఎన్.రాములు, మల్లేష్ ముదిరాజ్, స్వామీనాథ్, వెంకటరెడ్డి, ప్రభాకర్ గౌడ్, గడ్డం శ్రీనివాస్, సత్తి గౌడ్, నవీన్ గౌడ్, గడ్డ మహేష్, సాయి నందన్ ముదిరాజ్, పవన్, ప్రేమ్, స్వామి ముదిరాజ్, శివాజీ, సుమన్, రాజు గౌడ్, జంగయ్య, బాలరాజు, శంకర్, అనిల్ యాదవ్, మున్నా, రాజు గౌడ్, వెంకట్, కృష్ణ, నర్సింహా, తదితరులు పాలుగోన్నారు.

# ఆడపడుచుల పెద్ద పండుగ బతుకమ్మ...





**- రాగం నాగేందర్ యాదవ్.**

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 20 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - 9 రోజులపాటు పూలనే దేవతలుగా ఆరాధించే గొప్ప సాంప్రదాయం మనదని కార్పొరేటర్ అన్నారు. పాఠశాలలకు రేపటి నుండి సెలవు రోజులు అవ్వడం వలన శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన బతుకమ్మ పండుగ వేడుకలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. విద్యార్థినులు తెచ్చిన తంగేడు, గునుగు, తామర, చామంతి, బంతి పూలతో తెలంగాణ సంస్కృతిని ఉట్టిపడేలా పేర్చిన బతుకమ్మను చూసి కార్పొరేటర్ అభినందించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థినిలతో కలిసి బతుకమ్మ డీజే స్టెప్పులకు చప్పట్లు కొడుతూ విద్యార్థినిలతో ఆడి పాడి వారిలో జోష్ నింపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ... ప్రతి మనిషి జీవితానికి ప్రకృతితో విడదీయరాని అనుబంధం పెనవేసుకొని ఉంటుందని ప్రకృతి మనిషికి జీవంతో పాటు అహ్లాదాన్ని, ఆనందాన్నిస్తుందని అలాంటి ప్రాస్తశ్యం బతుకమ్మ పండుగకు ఉందని తెలిపారు. 9 రోజులు 9 రూపాల్లో బతుకమ్మను తయారుచేసి పాటలు పాడుతూ భక్తిశ్రద్ధలతో 'బతుకమ్మ' పండుగను తెలంగాణ వ్యాప్తంగా పిల్లాపెద్ద ప్రతిఒక్కరూ ఘనంగా జరుపుకుంటారని 9 రోజులపాటు పూలనే దేవతలుగా ఆరాధించే గొప్ప సంప్రదాయం మనదని వివరించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్రరెడ్డి, పి.ఆర్.టీ.యు టి.ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్యామల మహేందర్ రెడ్డి, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బల్వంత్ రెడ్డి, పిఈటీ కేశవ రెడ్డి, ఉపాధ్యాయులు వీరేశం, ఆంజనేయులు, కర్ణ, లక్ష్మి, ఉదయకుమారి, దుర్గా భవాని మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థి విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో...

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 20 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) :- విద్యా గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో శనివారం రోజు బతుకమ్మ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య అంజయ్యనగర్ మరియు కొల్లూరు బ్రాంచ్లలో ఘనంగా నిర్వహి%శీ%చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు సాంప్రదాయ దుస్తులతో, రంగురంగుల బతుకమ్మలతో పాల్గొని తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిరూపంగా నిలిచారు. ఈ వేడుకలకు డైరెక్టర్ లయన్ డా. త్రిమూర్తులు పోన్నాడ హాజరై విద్యార్థులను సాంస్కృతిక విలువలతో పాటు విద్యలోనూ ప్రతిభ చూపాలని ప్రోత్సహించారు. అంజయ్యనగర్ బ్రాంచ్ నుండి ఇన్చార్జ్లు పద్మావతి, మధుస్మిత, కొల్లూరు బ్రాంచ్ అడ్మిన్లు సక్కు బాయి, సుబ్బారావు లు పాల్గొన్నారు. ఇలాంటి వేదికలు చిన్నారుల్లో ఐక్యత, సంప్రదాయం, సాంస్కృతిక పరిరక్షణ అనే సందేశాన్ని తెలియజేస్తాయనీ పాఠశాల యాజమాన్యం తెలిపింది. విద్యార్థులు, ఉపాద్యాయురాళ్ళు రంగు రంగుల పూలు తెచ్చి అందంగా బతుకమ్మలు పేర్చి లయబద్ధంగా ఆడుతూ పాడుతూ అనంతరం నిమజ్జనం చేశారు.




# రీజినల్ రింగ్ రోడ్డు అలైన్మెంట్ మార్చాలి



షాద్ నగర్ సెప్టెంబర్ 20( నిజం చెపుతాం)బీ తమ గ్రామంలోని వ్యవసాయ పొలాల మీదుగా నిర్మించ తలపెట్టిన రీజినల్ రింగ్ రోడ్డు మార్కింగ్ ను మార్చాలని కోరుతూ కోందుర్గు మండల పరిధిలోని తంగల్లపల్లి, అగిరాల, గంగన్నగూడ, చెరుకుపల్లి, కేశంపేట్ మండలంలోని తొమ్మిది రేకుల, లింగందన, నిర్దవెల్లి, ఫరూఖ్ నగర్ మండలంలోని చించొడ్, బీమారం, ఉప్పరిగడ్డ, చౌదరి గూడ మండలంలోని తూంపల్లి, వనంపల్లి, తుమ్మలపల్లి గ్రామస్తులు శుక్రవారం పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మ గారికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల రైతులు మాట్లాడుతూ, తమ గ్రామాల మీదుగా రీజినల్ రింగ్ రోడ్డు వేస్తామని ప్రకటించారని, వ్యవసాయ పొలాల మీదుగా రహదారి నిర్మాణం చేపట్టడానికి సర్వే నంబర్లను ఎంపిక చేయడం సరికాదన్నారు. ఈ గ్రామాలలో మొత్తం చిన్న సన్నకారు రైతులే ఉన్నారని, 600మంది రైతులు రోడ్డున పడే అవకాశం ఉంది కాబట్టి రైతులకు అన్యాయం జరగకుండా చూడాలని మొరపెట్టుకున్నారు. 1500 ఎకరాల భూమి రీజినల్ రింగ్ రోడ్ ద్వారా రైతులు కోల్పోతున్నారని అలాంటప్పుడు తమ గ్రామల మీదుగా రహదారిని ఎలా వేస్తారని అయగ్రామాల రైతులుబాదలు %పీ%కి వివారించారు. %పీ% అరుణమ్మ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అధికారం ఉందికదా అని మంత్రుల, ఎమ్మెల్యేల, వందల ఎకరాల భూస్వాముల కోసం ఇష్టారీతిన రింగు రోడ్డు అలైన్మెంట్లను మార్చి రైతులను గందరగోళానికి గురి చేస్తుందని, చిన్న సన్న కారు రైతులను ఆదుకోవడానికి, భూ బాధితులకు సరైన న్యాయం జరిగేందుకు కృషి చేస్తానని రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని రైతులకు హామీ ఇచ్చారు. రైతులకు బిజెపి పార్టీ అండగా ఉంటుందని అరుణమ్మ గారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మికాంతరెడ్డి, సీనియర్ నాయకులు పసుల నర్సింహా యాదవ్, ఇస్నాతి శ్రీనివాస్, బల్వంత్ రెడ్డి, చేగు సుధాకర్ అప్ప, నరేందర్ రెడ్డి,బోయ అశోక్,అనిల్ కుమార్ గౌడ్, యుగేందర్, తిరుపతి, తంగళ్ళపల్లి గ్రామ మాజీ సర్పంచ్ బాలరాజు, మైపాల్ రెడ్డి, మల్లారెడ్డి, రవిందర్ రెడ్డి, మల్లేష్, శ్రీశైలం, లక్ష్మయ్య, హన్మంతు, ఆంజనేయులు గౌడ్, రవిందర్ గౌడ్, రాజురెడ్డి, జంగయ్య, రాములు, రఘునాథ్ రెడ్డి, కె.రవికుమార్, శ్రీను, రామకృష్ణ, రమేష్, నందు, అశోక్, అంజయ్య, నవీన్, ఎర్ర రవి, సందీప్, కాజన్న, బుచ్చమయ్య, చంద్రయ్య, వెంకట్ రెడ్డి మరియు వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ పలకరింపు నడుమ సెయింట్ ఆన్స్ కళాశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం...






గండిపేట్, సెప్టెంబర్ 20 (నిజం చెపుతాం): మెహిదీపట్నం సెయింట్ ఆన్స్ మహిళా కళాశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన%శీ% కోలాహాలంగా జరిగింది. ఒకరిని ఒకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. మెహిదీపట్నం సెయింట్ ఆన్స్ మహిళా కళాశాలను ఏర్పాటుచేసి 42 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం కళాశాల ఆడిటోరియంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ అల్లం విజయ రాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ స్పెషల్ డ్యూటీ ఆఫీసర్ ప్రొఫెసర్ షాగుప్తా షాహిన్, ఎఫ్ బి ఆర్ సి సైంటిస్ట్ డాక్టర్ దీపా జైస్వాల్, గోల్కొండ హోటల్ డైరెక్టర్ చెల్లా శైలజ రెడ్డి, ఇంటర్నేషనల్ ఎయిర్ లైన్స్ పైలెట్ కెప్టెన్ సయ్యదా సాల్వ, ఇండస్ బ్యాంక్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ షిబా చావలి, ప్రముఖ న్యూట్రిషనీస్ట్ డాక్టర్ దీప అగర్వాల్ లు హాజరై తాము ఇంత స్థాయికి ఎదగడానికి క్రమశిక్షణ మూల కారణమన్నారు. నర్సరీ నుండి డిగ్రీ వరకు సెయింట్ ఆన్స్ లోనే విద్యను అభ్యసించడం ఎంతో గర్వంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా తమ తోటి స్నేహితులతో జీవితంలో ఎదురవుతున్న అనుభవాలను పంచుకున్నారు. అనంతరం నిర్వహించిన గ్రూప్ డాన్స్, ఫ్యాషన్ షో కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపక బృందం ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం అధ్యాపక బృందం పూర్వ విద్యార్థులకు మెమొంటోళ్లు అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. కళాశాలను స్థాపించి 42 సంవత్సరాల కాలంలో ఎంతోమంది విద్యార్థినిలు చదువుకొని గొప్ప పదవులతో పాటు ఉన్నత స్థానాలలో ఉన్నారని , వారందరినీ ఒకే వేదిక పైకి తీసుకురావడం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ విజయ రాణి తెలిపారు. కార్యక్రమంలో సిస్టర్స్ పుష్పలీల, ఆ%శీ%థోనమ్మ, రాణి ఐక్యా, శ్రీకళ, అనురాధ, ఉషశ్రీ, సుమారెడ్డి, నితీష్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# న్యాయవాది పేరుతో మోసం చేశాడు ఆదుకోండి

**- ప్రభుత్వానికి బాధితుల విజ్ఞప్తి.**



సోమాజిగూడ, సెప్టెంబర్ 20(నిజం చెప్తాం): తమ వద్ద నుండి డబ్బులు తీసుకొని కేసు వెయ్యకుండా ఇబ్బందులు పెట్టడమే కాకుండా ప్రశ్నించినందుకు తమపైనే దూషణలకు దిగుతూ బెదిరింపులకు గురి చేస్తున్నాడని ఒక న్యాయవాదిపై బాధితులు రత్న కుమారి, కొమ్మనాపల్లి గణపతి రావులు ఆరోపించారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రత్న కుమారి,గణపతి రావు లు మాట్లాడుతూ తమకు సంబంధించిన కేసుల విషయంలో తాను న్యాయస్థానంలో కేసును వాదిస్తానంటూ డబ్బులు తీసుకొని నమ్మబలికాడని,తీరా కేసు వేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, ఆయనపై ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ లో ఫిర్యాదు చేస్తే అతని మెంబర్ షిప్ తొలగించారని, ప్రస్తుతం అతను ఎవరికి కనిపించకుండా తిరుగుతున్నాడని, తాము నలుగురం ఇరవై లక్షలు నష్టపోగా, మొత్తం ఆయన బాధితులందరు దాదాపు పది కోట్ల వరకు నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రమణి,శేషు తదితరులు పాల్గొన్నారు.

# కామన్ పల్లి పాఠశాలలో ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు





జన్నారం, సెప్టెంబర్ 20,(నిజం చెపుతాం న్యూస్)జన్నారం మండలంలోని కామన్ పల్లి గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు.బతుకమ్మలను అందంగా పేర్చి మహిళలు, ఉపాధ్యాయినులు, విద్యార్థినులు కలిసి సాంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ,కోలాటాలాడుతూ సంబరాల్లో పాల్గొన్నారు. స్థానికులు కూడా హాజరై వేడుకలను ఆనందించారు.ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులు మాట్లాడుతూ..తెలంగాణ సంస్కృతికి బతుకమ్మ నిదర్శనంగా నిలుస్తోందన్నారు.ప్రతి ఏడాది బతుకమ్మ పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తామని పేర్కొన్నారు.ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,ఉపాధ్యాయులు జాడి రాజన్న,జాడి పోచయ్య,బాధవత్ ప్రకాష్ నాయక్,రవీందర్,సంధ్యారాణి,అనుపమ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ముట్టడి...



గండిపేట్, సెప్టెంబర్ 20 (నిజం చెపుతాం): కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ఎన్నికల్లో ఇచ్చిన హామీని వెంటనే అమలుపరచాలని నిరసిస్తూ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా ఇబ్రహీం బాగ్ కమ్యూనిటీ హాల్ ను శనివారం ముట్టడించారు. వికలాంగులకు 6000 వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, గీత, చేనేత, చేయూత పింఛన్దారులందరికి 4000 రూపాయలు, కండరాల క్షీణత గలవారికి 15000 కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో పెట్టి ఇచ్చిన మాట నిలబెట్టుకుని వెంటనే పింఛన్లను పెంచాలని సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వివేక్. రాజు మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లంగర్ హౌస్ డివిజన్ కార్పొరేటర్ వార్డ్ మెంబర్ సయ్యద్ భాషా పాషా కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకులు రాజు వస్తాద్, హనుమంతరావు పటేల్, వినాయక అశోక్, రాకేష్ పటేల్, పాండు యాదవ్, సాయి, చారి, శ్రీనివాస్ ముదిరాజ్, శాంతమ్మ తో పాటు అన్ని వర్గాల ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ



లోకేశ్వరం, సెప్టెంబర్ 20 (నిజం చెపుతాం ) శాసనసభ్యులు జి.విట్టల్ రెడ్డి శనివారం తన నివాసం లో సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. మాజీ శాసనసభ్యులు నివాసంలో లోకేశ్వరం మండలంలోని కనకాపూర్ గ్రామానికి చెందిన గురజాల అవినాష్ రూ 21000మరియు లక్ష్మి 22000 రూపాయల చెక్కు ను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ...చెక్కులు మంజూరు చేసి ఇచ్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావులకు ముధోల్ మాజీ శాసనసభ్యులు జి.విటల్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినట్లు వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి బుచ్చన్న మరియు మాజీ %రాజా% చైర్మన్ సాగర్ రావు మాజీ సర్పంచ్ నరేష్,మరియు కాంగ్రెస్ యువ నాయకులు సాహెబ్ రావు ఉన్నారు.

## యూరియా కోసం ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించిన రైతులు

జన్నారం,సెప్టెంబర్ 20,(నిజం చెపుతాం న్యూస్) మంచిర్యాల జిల్లా జన్నారం మండల వ్యాప్తంగా రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతున్నారు.వ్యవసాయ పనులు ఊపందుకోవడంతో యూరియా అవసరం మరింత పెరిగింది.దీంతో శనివారం జన్నారం మండలంలోని మన గ్రోమోర్ వద్ద యూరియా రావడంతో యూరియా కోసం రైతులు అక్కడికి చేరుకున్నారు.పరిమితంగా యూరియా ఇవ్వడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.కొద్ది మంది రైతులకే యూరియా లభించడంతో నిరాశతో ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు.సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు రైతులకు నచ్చచెప్పి పంపించారు.

# కమ్యూనిటీ హాల్‌కి నిధులు మంజూరు చేయండి

**- బసవరాజ్ సమాజ్ సభ్యులు**



నేరడిగొండ సెప్టెంబర్ 20(నిజం చెపుతాం )నేరడిగొండ మండలం లోని బోథ్ ఎమ్మెల్యే నివాసంలో ఈ రోజు గుడిహత్నూర్ మండలానికి చెందిన కొల్హారి గ్రామస్తులు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొల్హారి గ్రామంలో బసవరాజ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో తిరుమల్ గౌడ్, రాము, జంగు తదితరులు ఉన్నారు

# గిరిజన ఆశ్రమ పాఠశాల ఫ్రెషర్స్ డే లో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్





నేరడిగొండ సెప్టెంబర్ 20( నిజం చెపుతాం) గిరిజన ఆశ్రమ పాఠశాల ఫ్రెషర్స్ డే లో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ క్రీడల్లో రాణించండి నా ఆశీర్వాదం మీపై ఉ ంటుందినేరడిగొండ మండలంలోని బుగ్గారం గ్రామంలో గల గిరిజన ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలకు ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినిలు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కి ప్రిన్సిపాల్ మరియు పాఠకులు సన్మానించారు. అనంతరం విద్యార్థినిలు చేసిన నృత్యాలు వీక్షించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ పాఠశాలను మరింత అభివృద్ధి చేసుకుందామని విద్యార్థులకు తన పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. అనిల్ అన్న 24 గంటలు అందుబాటులో ఉ ంటాడని ఏ సమస్య వచ్చినా అన్న దగ్గరికి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, రాథోడ్ సురేందర్, నేరడిగొండ మాజీ ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి, కృష్ణ, శ్రీధర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు

# కంది శ్రీనివాస్ రెడ్డి చేతులమీదుగా చెక్కు అందజేత



నేరడిగొండ సెప్టెంబర్ 20(నిజం చెపుతాం,) బోరజ్ మండలం మండగడ గ్రామానికి చెందిన నర్రా తుకారాం గత సంవత్సరం ఏక్సిడెంట్ జరిగి ప్రమాదానికి గురికాగా కాలు విరగడంతో నిర్మల్ లోని సూర్య హాస్పిటల్ లో ట్రీట్మెంట్ తీసుకొగా 150.000 ఖర్చు కాగా సీఎం రిలీఫ్ ఫండ్ కి అప్లై చేసుకోగా సీఎం రిలీఫ్ ఫండ్ కింద 60.000 రూపాయల చెక్కును ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ఈరోజు నర్రా తుకారాం కి అదిలాబాదులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేశారు కంది శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ హాస్పిటల్లో అయినటువంటి ఖర్చుల బిల్లును తీసుకొని తమ కార్యాలయంలో ఇస్తే ప్రభుత్వం ఆదుకొని సీఎం సహాయనిధి సహాయాన్ని అందజేస్తుందని తెలియజేశారు ఇందులో కాంగ్రెస్ కార్యకర్తలు నర్రా చక్రపాణి. గిమ్మ సంతోష్ రావు నర్రా విట్టల్ . వెంకట్ రెడ్డి. కయ్యూమ్ తదితరులు ఉన్నారు

## ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డు గ్రహీతకు సన్మానించిన యువకులు



లోకేశ్వరం, సెప్టెంబర్ 20 (నిజం చెపుతాం) లోకేశ్వరం మండలంలోని పంచగుడి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తున్న ముస్కె సుభాష్ ఉత్తమ ఉ పాధ్యాయునిగా అవార్డు తీసుకున్న సందర్భంగా శనివారం గ్రామ యువకులు ఆయనను శాలువతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో యోగేశ్వర్, శివ,సతీష్,సతీష్ రెడ్డి శ్రావణ్,విజయ్ లు ఉన్నారు.

# భైంసా ఏఎస్పీకి పదోన్నతి ప్రజలకు సేవ చేయడంలో కృషికి గుర్తింపు



నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజాం చెపుతాం , సెప్టెంబర్ 20 భైంసా ఏఎస్పీగా విధులు నిర్వర్తిస్తున్న అవినాష్ కుమార్ ఐపీఎస్, అడిషనల్ ఎస్పీగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ఎస్పీ జి. జానకి షర్మిల ఐపీఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.పదోన్నతి పొందిన అవినాష్ కుమార్‌ను అభినందిస్తూ జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడారు. ఒక అధికారి పొందే పదోన్నతి అనేది వారి కృషి, అంకితభావం, క్రమశిక్షణకు లభించే గుర్తింపు అని ఆమె అన్నారు. అవినాష్ కుమార్ ప్రజలతో మమేకమై పనిచేసిన తీరు, బాధ్యతాయుతంగా వ్యవహరించిన తీరే ఈ పదోన్నతికి ప్రధాన కారణం అని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా కొత్త బాధ్యతల్లో అదే ఉత్సాహంతో, నిజాయితీతో ముందుకు సాగుతారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.తన పదోన్నతిపై అవినాష్ కుమార్ స్పందించారు. ఈ పదోన్నతి తన కృషికి లభించిన వ్యక్తిగత గౌరవం మాత్రమే కాకుండా, జిల్లా ఎస్పీ ప్రోత్సాహం, మార్గనిర్దేశం, తోటి అధికారులు, సిబ్బంది సహకారం కూడా దీనికి కారణం అని తెలిపారు. భవిష్యత్తులో కూడా తన సేవలతో పోలీస్ డిపార్ట్మెంట్ ప్రతిష్టను మరింత పెంచేలా కృషి చేస్తానని అన్నారు.


# నిర్మల్ జిల్లా డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కమిటీ నియమకం

**- తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ కోలా శ్రీనివాస్**



(సెప్టెంబర్ 20 నిజం చెపుతాంనిర్మల్ జిల్లా ప్రతినిధి ) డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మనసాని కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ కోలా శ్రీనివాస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి పొరపాక రాజు ల ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నిర్మల్ జిల్లా కార్యవర్గ సభ్యుల నియామకం డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు కాంబ్లే సూర్యకాంత్... మరియు గౌరవ అధ్యక్షుడు సిహెచ్ నరసయ్యఉపాధ్యక్షుడు ఎ సతీష్.. మరియు వి విజయ్ కుమార్జిల్లా ప్రధాన కార్యదర్శిగా మా రాజు గంగాధర్... కోశాధికారి గా అరుగుల పోశెట్టి...కార్యదర్శి. వైజనాథ్... జాయింట్ కార్యదర్శిగా తాడిచెట్ల మధుకర్ప్రచార కార్యదర్శిగా చవాన్ యువరాజ్ లను రాష్ట్ర కమిటీ ఇంచార్జ్, కోలా శ్రీనివాస్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, అరుణ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొరపాక రాజు ల ఆధ్వర్యంలో నిర్ జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగింది . రాష్ట్ర కమిటీల ఆదేశాల అనుసారంగా దసరా అనంతరం ప్రమాణ స్వీకారం ఉంటుందని ప్రకటించడం జరిగింది.

## బీరప్ప ఆలయాన్ని ధ్వంసం చేసిన గుర్తు తెలియని దుండగులు



లోకేశ్వరం,సెప్టెంబర్ 20 (నిజం చెపుతాం ) నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం లో రాయపూర్ కాండ్లి గ్రామం లోని బీరప్ప ఆలయాన్ని గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేశారు. దుండగులు ఆలయ గుడి గోపురాన్ని ధ్వంసం చేశారు. కురుమ కులస్తులు పూజించే కుల ఆరాధ్య దైవం బీరప్ప దేవుడు. ఈ విషయంపై కురుమ కులస్తులు లోకేశ్వరం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. నిందితులను వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలని అన్నారు. ఈ విషయం తెలుసుకుని ఘటన స్థలాన్ని శనివారం ఉ మ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బి ఆర్ ఎస్ ముధోల్ నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు లోలం శ్యామ్ సుందర్ మందిరాన్ని సందర్శించి పరిశీలించారు. ఆయన వెంట పిఎసిఎస్ చైర్మన్ రత్నాకర్ రావు , పిఎసిఎస్ డైరెక్టర్ సోమ సుధీర్ రెడ్డి , నాయకులు సందీప్ ఉన్నారు.



# పింఛన్లు పెంచే వరకు పోరాటం కొనసాగిస్తాం



కేశంపేట సెప్టెంబర్ 20(నిజం చెపుతాం) శ్రీ పద్మశ్రీ అవార్డు అందుకున్న శ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ప్రతి గ్రామపంచాయతీ వద్ద పింఛన్దారులు వికలాంగులకు వృద్ధులకు వృద్ధాంతులకు పింఛన్ పెంచాలని ధర్నా కేశంపేట్ మండల్ వివిధ గ్రామాలలో గ్రామపంచాయతీలో కార్యక్రమంలో విలేజ్ సెక్రటరీ కి మెమోరాముస్తం ఇవ్వడం జరిగింది వేముల నర్వ నిదద వెళ్లి విలేజ్ లో మిమోనా ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చిర్ర శ్రీను మాదిగ చిలువేరి చిన్న మల్లయ్య చిత్రా రమేష్ వేపచెట్టు యాదయ్య నవీన్ కుమార్ స్వామి యాదయ్య అంజయ్య పాల్గొన్నారు

# పాలమూరు పార్లమెంటు సభ్యురాలు డికె అరుణామ్మతో తొమ్మిది రేకుల గ్రామ భూ బాధితులు

కేశంపేట సెప్టెంబర్ 20 (నిజం చెపుతాం) కేశంపేట మండల పరిధిలోని తొమ్మిది రేకుల గ్రామంలో ట్రిబుల్ ఆర్ రైతులు నష్టపోయిన రైతులను ఉద్దేశించి బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విష్ణు వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు ఏ కష్టం వచ్చిన రైతుల పక్షాన పోరాడడానికి నేను ముందు ఉంటానని రైతులకు ధైర్యం తెలుపడం జరిగింది. పాత అలైన్మెంట్ మార్చడం తోనే ఎక్కువ అన్యాయం జరుగుతుంది అన్ని రైతులు వాపోయారు దయచేసి రీ అలైన్మెంట్ చేసి మా భూములు కాపాడండి వేడుకున్న రైతులు అక్కడ అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమి నీ వాడుకునేటట్టు చూడాలి అని రైతులు తమ బాధను వ్యక్తం చేశారుమాజీ వైస్ ఎంపీపీ పసుల నరసింహ యాదవ్,గ్రామ రైతులు గుత్తి రంగయ్య, పోగుల భీమయ్య, నరసింహ



రెడ్డి,వెంకటరెడ్డి, గుత్తి జంగయ్య, కల్వకోలు తిరుపతి, శ్రీనివాస్ రెడ్డీ, బుచ్చి రెడ్డి,లక్ష్మయ్య,నరేష్,లక్ష్మయ్య,మరియు గ్రామ రైతులు ఉన్నారు

# ఆరోగ్య మహిళ శక్తి వంతమైన కుటుంబ కార్యక్రమం

పాలేరు, సెప్టెంబరు 20 ( నిజం చెపుతాం న్యూస్) ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళా శక్తివంతమైన కుటుంబం కార్యక్రమం లో భాగంగా శనివారం ముదిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నిర్వహించిన ప్రత్యేక వైద్య శిబిరం లో డాక్టర్ సునయన,చిన్న పిల్లల వైద్య నిపుణులు (సి యచ్ సి నెలకొండపల్లి)వైద్యాధికారి డాక్టర్ అంకం అరుణాదేవి పాల్గొని దాదాపు 50 మంది పిల్లలను మరియు స్త్రీ లకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికీ కావలసిన రక్త పరీక్ష్యలు,మందులు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఆయుష్ హెూమియో వైద్యాధికారి నస్రీన్ జహాన్,ల్యాబ్ టెక్నీషియన్ రెడ్డెబోయినరామారావు ఫార్మసిస్ట్ సత్యవతి ఆర్ బి యస్ కే వైద్యులు చంద్రప్రకాష్, అమూల్య తదితరులు పాల్గొన్నారు.



# ఓట్ చోరీ పై రాహుల్ గాంధీ కి తోడుగా నేలకొండపల్లి లో సంతకాల సేకరణ..

పాలేరు, సెప్టెంబర్ 20 ( నిజం చెపుతాం న్యూస్ )ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం కేంద్రంలోని 262 బూత్ లో రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి మరియు రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ ఖలీద్ బాయ్, కో.ఇంచార్జ్ లు భవ్య కే.ఆర్.రోషి కుశాల్ జైస్వాల్ ఆదేశానుసారం యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజని అధ్వర్యంలో ఇంటి ఇంటికి వెళ్ళి ఓట్ చోరీ అంశంపై ప్రజలకు వివరించారు, ప్రజల నుంచి సంతకాలు సేకరించారు. ఈసందర్భంగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజని మాట్లాడుతూ ఓట్ చోరీ పై ప్రశ్నిస్తున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గారికి తామంతా అండగా ఉన్నామన్నారు. దొంగ హామీలు, దొంగ ఓట్లతో గద్దెనెక్కిన మోడీ ప్రతి ఏటా యువతకు 2,కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేస్తుందని విమర్శించారు. మోడీ సర్కార్ ఈసీ కుమ్మక్కై దేశ ప్రజల ఓట్లను దొంగిలించడం సిగ్గుచేటని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల యూత్



కాంగ్రెస్ అధ్యక్షుడు యడవల్లి నాగరాజు, మర్రి శివ, కోడి రెక్కల వినోద్, దేశ బోయిన రామకృష్ణ, ఎస్.కె. సొందు, కాసాని సతీష్, సమ్మటి గాయత్రి, పిట్టల సాయి, కడియాల నరేష్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్ పెంచుతావా లేక రాజీనామా చేస్తావా

**- అనిల్ మాదిగ**

పాలేరు, సెప్టెంబర్ 20 ( నిజం చెపుతాం న్యూస్ )ముదిగొండ మండలం వల్లపురం మరియు అమ్మపేట పంచాయతీ కార్యాలయల ముట్టడి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బొడ్డు అనిల్ మాదిగ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో అధికారం కోసం రేవంత్ రెడ్డి 55 లక్షల మంది చేయూత పెన్షన్ దారుల ఓట్ల కోసం పింఛన్ పెంచుతామని మాట ఇచ్చి ఓట్లతో అధికారం కొచ్చి 22 నెలలు గడుస్తున్నా పింఛన్లు పెంచకుండా కాలయాపన చేస్తూ వృద్ధులు, వితంతువులు, వికలాంగులను మోసం చేస్తున్నాడని ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని సీఎం రాజీనామా చేయాలని పించను పెంచుకుంటే తగు మూల్యం చెల్లించుకోక తప్పదని పింఛన్దారులు భవిష్యత్తులో మందకృష్ణ మాదిగ సారథ్యంలో ప్రత్యక్ష ఉద్యమాలకు సిద్ధమవుతామని స్థానిక సంస్థల ఎన్నికల్లో తగు బుద్ధి చెప్పి తీరుతామని మాట్లాడడం జరిగింది. ముట్టడి కార్యక్రమం అనంతరం



అమ్మపేట పంచాయతీ కార్యాలయ లో కార్యదర్శి సనగారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అమ్మపేట కార్యదర్శి కి మరియు వల్లాపురం కార్యదర్శి గజ్జల అనిల్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు జొన్నలగడ్డ నాగ, అమ్మపేట గ్రామ అధ్యక్షులు ఊటుకూరి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లి గ్రామపంచాయితీ కార్యాలయం ముట్టడి మహాదర్నా

**- కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు పెన్షన్లు పెంచుతామని ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్**

పాలేరు, సెప్టెంబర్ 20 ( నిజం చెపుతాం న్యూస్)పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈరోజు నేలకొండపల్లి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ గ్రామపంచాయతీ కార్యాలయం ముందు వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, చేయూత పెన్సిల్దారులతో మహాధర్నా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క మహా ధర్నా కార్యక్రమానికి నేలకొండపల్లి గ్రామ అధ్యక్షులు గుండెపోంగు శ్రీకాంత్ అధ్యక్షత వహించగా నేలకొండపల్లి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మాదాసు. వెంకన్న మాదిగ విహెచ్పిఎస్ పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ కట్టెకోల వెంకటేశ్వర్లు గౌడ్ లు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పెన్షన్లు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టడం జరిగింది . వీరి మాటలను నమ్మి ఓట్లు వేసి ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారాన్ని కట్టబెట్టారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం వారు చేసిన వాగ్దానాలను మరిచిపోయారు. 20 నెలలు గడుస్తున్న పెన్షన్లను పెంచకుండా కాలయాపన చేస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే వికలాంగులకు 6000 రూపాయలు పెంచాలని వృద్ధులకు, వితంతు, ఒంటరి మహిళలకు నేత గీత బీడీ కార్మికులకు 4000 రూపాయలు పెంచాలని అలాగే కండరాల బలహీనత కలిగిన వారికి150000 రూపాయల పెంచాలని అలాగే కొత్త పెన్షన్లు కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మందకృష్ణ మాదిగ నాయకత్వంలో పెన్షన్లు పెంచే వరకు ఉద్యమాన్ని మరింత చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చేయూత పెన్షన్దారులు వికలాంగులు గుద్దేటి వెంకయ్య, పగిడి కత్తుల అంజమ్మ, గుండె పొంగు ఎంకన్న, చామలేటి సంధ్య, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# త్వరలో జరగబోయే మండల స్థాయి క్రీడలు పోటీకి విద్యార్థులకు ట్రైనింగ్...

పాలేరు, సెప్టెంబర్ 20 ( నిజం చెపుతాం న్యూస్ ) మండల కేంద్రమైన ముదిగొండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 21-09-2035 ఆదివారం నుండి విద్యార్థిని, విద్యార్థులకు ఉదయం ఎనిమిది గంటల నుండి పదకొండు గంటల వరకు నాలుగు రోజులు జూనియర్, సీనియర్ బ్యాచ్ గా విభజించి వారికి ట్రైనింగ్ ద్వారా కబడ్డీ, కోకో, వాలీ బాల్ లపై నైపుణ్యాన్ని నేర్పించి వారిని మంచి క్రీడాకారులు గా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా త్వరలో మండల స్థాయిలో జరగబోయే క్రీడలకు ప్రథమ స్థానంలో నిలవాలని అందరూ కలిసి ఈ క్రీడల ట్రైనింగ్ ను విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంభపాటి శాంతి అదేశాల మేరకు పాఠశాల క్రీడల (స్పోర్ట్స్) పి.టి రామారావు అధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఇట్టి కార్యక్రమానికి విద్యార్థుల కొరకు , ముదిగొండ మండల హ్యూమన్ రైట్స్ మండల అధ్యక్షులు యూత్ లీడర్ మల్లారపు ఉపేందర్,మర్లపాటి (బ్రదర్స్) వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విద్యార్థులకు రోజు రెండు అరిటి గెలలు, వంద బిసికెట్ ప్యాకెట్ లు




వితరణ చేయనున్నారు. అదే విదంగా ఇంక ఏవరైనా దాతలు కూడా ముందుకు వచ్చి విద్యార్థులకు వారి సహయ సహకారాలు ( డ్రై ఫ్రూట్స్, స్ప్రౌట్స్, ఎనర్జీ డ్రింక్స్, పేద విద్యార్థులకు అయితే షూస్ ) అందించాలని, ఈరోజు మనం చేసే మంచి రేపు మన విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ధైర్యాన్ని, భరోసా, సహాయం చేసే గుణగణాలకు పునాది వేసిన వాళ్ళం అవుతామని హ్యూమన్ రైట్స్ మండల అధ్యక్షులు యూత్ లీడర్ మల్లారపు ఉపేందర్ కోరారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం

**- గ్రంథాలయ చైర్మన్ వీరబాబు**
**- మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మణుగూరు, సెప్టెంబర్ 20 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణంలోని గ్రంథాలయంలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ పసుపులేటి వీరబాబు, డీఎస్పీ రవీందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పసుపులేటి వీరబాబు మాట్లాడుతూ, మాదక ద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాయని, వాటి నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు చైతన్యం కలిగి ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. డీఎస్పీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, డ్రగ్స్ వల్ల సమాజంలో అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నప్పటికీ ప్రజల సహకారం అవసరమని




చెప్పారు. గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై నినాదాలు చేస్తూ, డ్రగ్స్ నిర్మూలనలో భాగస్వామ్యం అవుతామని ప్రమాణం చేశారు.

# శ్రీ విజ్ఞాన్ పాఠశాలలో బతుకమ్మ పండుగ సంబరాలు





**- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**
**- విజ్ఞాన్ స్కూల్ కరస్పాండెంట్ సాంబశివరెడ్డి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: మణుగూరు సెప్టెంబర్ 20 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం గుట్ట మల్లారం గ్రామపంచాయతీ పరిధిలోగల శ్రీ విజ్ఞాన్ పాఠశాలలో దసరా సెలవుల కారణంగా ముందుగా బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు. బతుకమ్మ పండుగను పూల పండుగగా భావించి తెలంగాణ మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని, ఇది మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే గొప్ప పండుగ అని తెలిపారు. మహాలయ అమావాస్య నుంచి తొమ్మిది రోజులపాటు జరుపుకునే ఈ పండుగలో అమ్మవారిని పూజించి, కుటుంబ సభ్యులు ఆనందంగా గడుపుతారని ఆయన గుర్తుచేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు భక్తి భావంతో పాల్గొని పండుగను ఆనందంగా జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రావణ వధ కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ విజ్ఞాన్ పాఠశాల కరస్పాండెంట్ సాంబశివరెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు రత్నకుమారి, మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, పట్టణ అధ్యక్షులు శివ సైదులు, మండల మహిళా అధ్యక్షురాలు సౌజన్య, శివాలయం అధ్యక్షుడు కూచిపూడి బాబు, నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్( డి) పార్టీ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల మీటింగ్

**- టిఆర్ఎస్( డి) పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ**


భద్రాచలం సెప్టెంబర్ 20(నిజం చెపుతాం న్యూస్) భద్రాది కొత్తగూడెం జిల్లా:హైదరాబాదులో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో ప్రచార షెడ్యూల్ ను ఖరారు చేసే నిమిత్తం సెప్టెంబర్ 29వ తారీఖు సోమవారం మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు అతి ముఖ్యమైన మీటింగ్ సురవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియం బషీర్బాగ్ హైదరాబాదులో జరుగుతున్నది టిఆర్ఎస్ (డి) పార్టీ ప్రచార కార్యక్రమం మరియు పార్టీలో చేరికలు, పార్టీ నిర్మాణము, పార్టీ విధి విధానాలను పూర్తిగా తెలంగాణ ప్రజలకు తెలియజేసే విధంగా మీటింగ్ జరగబోతుందని నరాల సత్యనారాయణ తెలియజేశారు. బీసీలు ,ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీలు వెనుకబడిన అగ్రవర్ణాల పేదల కోసం జెండా ఎజెండాను రూపొందించిన పార్టీ



టిఆర్ఎస్ (డి) పార్టీ.టిఆర్ఎస్( డి) పార్టీ అన్ని రాజకీయ పార్టీలను గౌరవిస్తుంది. కులాలకు, మతాలకు ,వర్గాలకు, ప్రాంతాలకు అతీతంగా పనిచేస్తుంది. టి ఆర్.ఎస్(డి) పార్టీ సామాజిక తెలంగాణ, బహుజన వాదం తో పనిచేస్తుంది

# ట్రైబల్ గురుకుల పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు

**- ప్రధానోపాధ్యాయురాలు రాణి**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: సెప్టెంబర్ 20 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం: గుట్ట మల్లారం పరిధిలోని ట్రైబల్ గురుకుల పాఠశాల %ఁ% కాలేజీలో శనివారం ముందస్తు బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. విద్యార్థినీలు రంగురంగుల పూలతో అందమైన బతుకమ్మలను పేర్చి, తెలంగాణ సాంప్రదాయ సొబగులను ప్రతిబింబించారు. విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి కోలాటాలు, నృత్యాలతో సంబరాలను మరింత ఉత్సాహంగా



మార్చారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులకు బతుకమ్మ, దసరా పండుగల ప్రత్యేకతను వివరించారు. సెప్టెంబర్ 21 నుంచి అక్టోబర్ 03 వరకు దసరా సెలవులు ఉండటంతో ముందుగానే ఈ వేడుకలను నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయురాలు రాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఈనెల 28న చలో భద్రాచలం మహాసభను విజయవంతం చేయండి. -ఆదివాసీ సంఘాలు



భద్రాచలం సెప్టెంబర్ 20 (నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం లో ఈ నెల 28న జరగబోయే చలో భద్రాచలం ధర్మ యుద్ధం మహాసభ కార్యక్రమానికి సనాక సమావేశం శనివారం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని మండలాలు అన్ని ఆదివాసి సంఘాలు నాయకులు జేఏసీ ఏర్పడి చట్టబద్ధతలేని లంబాడీ లను ఎస్టి జాబితా నుండి తొలగించాలి. ఒకే మాట ఒకే నినాదంతో ముందుకు వెళ్లాలని తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ చూరన్న రామకృష్ణ మాట్లాడుతూ ఆదివాసులకు విద్య ఉద్యోగం ఉపాధి భూమి మా యొక్క సంస్కృతి అన్నిటికీ వారి వల్ల నష్టం జరుగుతుంది. లంబాడీల కేవలం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో మాత్రమే ఎస్టిలుగా ఉన్న మిగతా రాష్ట్రాల్లో బీసీ ,ఎస్సీ, ఓబీసీ లు వివిధ రకాలుగా ఉన్నారు. కనుక ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలని. భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ తెల్ల వెంకటరావు, సోయం బాబూరావు మాజీ ఎంపీ. సుప్రీంకోర్టులో కేసు వేయడం జరిగింది. ప్రజా పోరాటం, రాజకీయ పోరాటం, న్యాయ పోరాటం, మరియు సంస్కృతి పోరాటం జరగాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి జేఏసీ నాయకులు వీరభద్రం పోనేం కృష్ణ, కుంజ శీను, పోడియం నరేందర్, ఇర్పా అనసూయ, గనిబోయిన శీను పాల్గొని వాల్ పోస్టర్స్ , పాంప్లెట్లు ఆవిష్కరించారు.

# మణుగూరు ఏరియాలో ఇల్లందు లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో వీడ్కోలు సన్మానం



మణుగూరు ఏరియాలో ఇల్లందు లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో మాజీ డైరెక్టర్ (ఈ%డ%ఎం) సతీమణి హరిణి సత్యనారాయణకు వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధులుగా జిఎం మణుగూరు జిఎం సతీమణి దుర్గం సుమతి రామచందర్, డైరెక్టర్ (ఆపరేషన్స్) సతీమణి మాలతి సూర్యనారాయణ, డైరెక్టర్ (పి%డ%పి) సతీమణి విజయ వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (ఈ%డ%ఎం) సతీమణి పద్మజ తిరుమలరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరిణి సత్యనారాయణ మాట్లాడుతూ... మణుగూరు ఏరియా ఇల్లందు లేడీస్ క్లబ్ సభ్యులు అనేక సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ ఏరియా సేవ అధ్యక్షురాలు దుర్గం సుమతి రామచందర్ ఆధ్వర్యంలో మీ సామాజిక సేవలు నిరంతరం కొనసాగాలని ఆకాంక్షిస్తూ తనకు జరిగిన ఆత్మీయ వీడ్కోలు సత్కారం పట్ల ధన్యవాదాలు తెలిపారు. అనంతరం విశిష్ట అతిధిగా పాల్గొన్న మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ మాట్లాడుతూ... మనం ఏ ప్రాంతంలో వున్నా, మన జీవితాలు ఎంత బిజీగా గడిపినా, సంస్కృతి, సాంప్రదాయాలను గౌరవించడం మన అందరి నైతిక భాధ్యత. ఈ భాధ్యత నిర్వాహణలో మహిళలు ఎల్లప్పుడూ ముందుంటారని, ఇదే స్పూర్తితో మునుముందు కూడా చురుగ్గా పాల్గొంటూ సాంస్కృతి, సాంప్రదాయాలను ముందు తరాలకు అందించాలన్నారు. అలాగే నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఇతర డైరెక్టర్ల సతీమణులను కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా లేడీస్ క్లబ్ సభ్యులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు లేడీస్ క్లబ్ కమిటీ సభ్యులు కవిత వీరభద్రుడు, కరుణశ్రీ లక్ష్మీపతి గౌడ్, వి. హారతి, శ్రీదేవి, స్వాతి, సరిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# మాంటిసోరి స్కూల్ లో బతుకమ్మ సంబరాలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మణుగూరు, సెప్టెంబర్ 20 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులోని శ్రీ సత్య భాస్కర మాంటిసోరి స్కూల్లో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, అధ్యాపకులు, యాజమాన్యం తీరొక్క బతుకమ్మలతో రంగు రంగుల పూలతో సాంప్రదాయాన్ని ప్రతిబింబించేలా ఉత్సవాలను జరిపారు. స్కూల్ ప్రాంగణం మొత్తం పూలతో అలంకరించగా, విద్యార్థులు తెలంగాణ సాంప్రదాయ వేషధారణలో బతుకమ్మ చుట్టూ ఆడిపాడి సంబరాలను మరింత అందంగా మలిచారు. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం మాట్లాడుతూ "బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రత్యేక సాంస్కృతిక ఆభరణం. చిన్నప్పటి నుంచే పిల్లలకు సాంప్రదాయ విలువలు, సంస్కృతి పట్ల అవగాహన కలగాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించాం" అని తెలిపారు

# సింగరేణి ఉద్యోగులకు దసరా అడ్వాన్స్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 20 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి సంస్థ యాజమాన్యం ఉద్యోగులకు దసరా పండుగ సందర్భంగా పండుగ అడ్వాన్స్ చెల్లించాలని నిర్ణయించింది. ఈ మేరకు యాజమాన్యం ఉత్తర్వులను శనివారం జారీ చేసింది. అర్హులైన రెగ్యులర్ సిబ్బందికి రూ.25 వేలు, తాత్కాలిక కార్మికులకు రూ.12,500 ఖాతాలో జయ చేయనున్నారు. ఈనెల 23న బ్యాంకు జమ చేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు. కాగా అడ్వాన్సు పది వాయిదాలలో తిరిగి వసూలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

# పాదయాత్రను ప్రారంభిస్తున్న సిపిఎం సీనియర్ నాయకులు మాదినేని నారాయన

- భట్టి విక్రమార్క కాంగ్రెస్ కు ఉ పముఖ్యమంత్రివా? రాష్ట్రానికి ఉప ముఖ్యమంత్రివా?
-పద్ధతి మార్చుకోకపోతే మీ ఇంటిని ముట్టడిస్తాం
- ప్రజలకు ఇచ్చేది నీ సొత్తు కాదు ప్రజల సొమ్ము
- సిపిఎం శ్రేణులలో ఉత్సాహం నింపిన పాదయాత్ర
- లక్ష్మీపురం నుంచి తహసిల్దార్ కార్యాలయం వరకు పాదయాత్ర
- తహసిల్దార్ కార్యాలయం వద్ద పాదయాత్ర ముగింపు
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శనరావు



**బోనకల్ సెప్టెంబర్ 20 నిజం చెపుతాం**

మల్లు భట్టి విక్రమార్క కాంగ్రెస్ కు ఉపముఖ్యమంత్రివా, తెలంగాణ రాష్ట్రానికి ఉపముఖ్యమంత్రివా సమాధానం చెప్పాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు ప్రశ్నించారు. కాంగ్రెస్ లో ఉన్నవారే పేదవారా, కాంగ్రెస్ లో లేకపోతే వారు పేదవారు కాదా, ఇందిరమ్మ ఇల్లు మంజూరులో పక్షపాతం మానుకోకపోతే మీ ఇంటిని ముట్టడిస్తామని పోతినేని సుదర్శన్ రావు మల్లు భట్టి విక్రమార్కను హెచ్చరించారు. అర్హులైన వారికిందరమ్మ ఇల్లు ఇవ్వాలని, ఇందిరమ్మ గ్రామ కమిటీలను రద్దు చేయాలని, గ్రామపంచాయతీలలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తు సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్ర మండల పరిధిలోని లక్ష్మీపురం నుంచి బోనకల్ తహసిల్దార్ కార్యాలయం వరకు సాగింది. ఈ పాదయాత్రను లక్ష్మీపురం గ్రామంలో సిపిఎం సీనియర్ నాయకులు మాదినేని నారాయణ సిపిఎం జెండా ఊపి ప్రారంభించారు. అమరజీవి కిలారు తిరుపతయ్య స్థూపం నుంచి ఈ పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా కిలారు తిరుపతయ్య స్థూపానికి పోతినేని సుదర్శన్ రావు పూలమాలవేసి నివాళు లర్పించారు. సిపిఎం పతాకాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఎగరవేశారు. అనంతరం పోతినేని సుదర్శన్ రావు సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు మండల కార్యదర్శి కిలారు సురేష్ ఆధ్వర్యంలో పాదయాత్ర ప్రారంభమైంది. ఈ పాదయాత్ర లక్ష్మీపురం, గోవిందాపురం ఎల్, గార్లపాడు, రావినూతల, బోనకల్, మండల తహసిల్దార్ కార్యాలయం వరకు కొనసాగింది. తహసిల్దార్ కార్యాలయం ముందు రెండు గంటలపాటు ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మండల తహసిల్దార్ మద్దెల రమాదేవికి పోతినేని సుదర్శన్ రావు, మడిపల్లి గోపాలరావు, చింతలచెరువు కోటేశ్వరరావు, మాదినేని వీరభరరావు తదితరులు అందజేశారు. అనంతరం ముగింపు సభ జరిగింది. ఈ సభలో పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ ఆనాడు మధిర ఎమ్మెల్యేగా ఉన్న బోడెపుడే వెంకటేశ్వరరావు సిపిఎం కార్యకర్తల అభివృద్ధి కోసం పనిచేయలేదని, మధిర నియోజకవర్గ అభివృద్ధి కోసమే పనిచేశారన్నారు. ఆనాటి సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఆనాటి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నియోజకవర్గాల లాగా మధిర నియోజకవర్గం అభివృద్ధి చేయాలని బోడెపుడి వెంకటేశ్వరరావు కృషి చేశారన్నారు. కానీ ప్రస్తుత మధిర ఎమ్మెల్యే, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కేవలం కాంగ్రెస్ కు చెందిన వారికి మాత్రమే ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇస్తున్నారని, ఇది ఎక్కడ న్యాయమని ఆయన ప్రశ్నించారు. సిపిఎం పోరాటాలు ఎలా ఉంటాయో గతంలో అధికారంలో ఉన్న పాలకులకు తెలుసునని, మరల అదే పరిస్థితి తమకు కల్పించి ఇబ్బందులు ఎదుర్కోవద్దని బట్టి విక్రమార్కకు హితవు పలికారు. ప్రభుత్వం అంటే ప్రజలందరికీ సమానంగా సంక్షేమ పథకాలు అందించాలే గాని కేవలం కాంగ్రెస్ లో ఉన్న వారికి మాత్రమే సంక్షేమ పథకాలు ఇస్తామంటే సిపిఎం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ప్రజలకు ఇస్తుంది ప్రజల సొమ్మేనని, మీ సొమ్ము కాదని అది తెలుసుకొని పక్షపాతంగా కాకుండా ప్రజాస్వామ్యతంగా వ్యవహరించాలని హితవు పలికారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. తాము రాజకీయాలకి అతీతంగా పనిచేస్తామని, పక్షపాతం వహించమని భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసి నేడు పక్షపాతంగా మల్లు భట్టి విక్రమార్క వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఈ పద్ధతి మానుకోవాలని లేకపోతే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు. డిప్యూటీ సీఎం గా ఉన్న మల్లు భట్టి విక్రమార్కకు ఇంత కుంచితబుద్ది ఎందుకని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ కండువా కప్పుకుంటేనే ఇల్లు ఇస్తామని బెదిరింపులకు దిగటం బాధాకరమన్నారు. మల్లు భట్టి విక్రమార్క తన పద్ధతి మార్చుకొని ప్రజాస్వామ్యతంగా ప్రవర్తించకపోతే వదిలి పెట్టేది లేదని స్పష్టం చేశారు. పాదయాత్రకు వచ్చిన వందలాదిమంది నిరుపేదలు తాము డబ్బులు ఇస్తే రాలేదని కడుపు మంటతో పాదయాత్రకు వచ్చారన్నారు. మీలాగా సభలకు, సమావేశాలకు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు డబ్బులు ఇచ్చి ప్రజల్ని తెచ్చుకొనే అలవాటు సిపిఎం కి లేదన్నారు. ఇది పోరాటానికి ప్రారంభం మాత్రమేనని మల్లు భట్టి విక్రమార్క తన పక్షపాతాన్ని విడనాడకపోతే అర్హులైన ఇందిరమ్మ పేదలందరితో భట్టి విక్రమార్క ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ప్రజాస్వామ్యతంగా వ్యవహరిస్తారో పక్షపాతంగా వ్యవహరిస్తారో మల్లు భట్టి విక్రమార్క తేల్చుకోవాలని సూచించారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని లేకపోతే ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తామని సిపిఎం జిల్లా నాయకులు అన్నారు, అధికారంలోకి వస్తే అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అందుకు పూర్తి భిన్నంగా వ్యవహరిస్తుందని సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు విమర్శించారు. ముగింపు సభలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో అరులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇవ్వలేదని చెప్పిన కాంగ్రెస్ నేడు చేస్తున్నది ఏమిటి అని ప్రశ్నించారు. అర్హులైన పేదలందరూ ప్రభుత్వంపై కోపంతో కడుపు మండి పాదయాత్రలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇల్లు అనేది కాంగ్రెస్ నాయకుల సొత్తు కాదన్నారు. అది ప్రజల సొమ్ము అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని ప్రజా పాలనలో దరఖాస్తులు తీసుకున్నారని, ఆ దరఖాస్తుల ఆధారంగా ఇందిరమ్మ ఇల్లు ఎందుకు మంజూరు చేయటం లేదని ఆయన ప్రశ్నించారు. నిరుపేదలకు, వితంతువులకు, వికలాంగులకు, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వకుండా కేవలం ధనికులకు, కాంగ్రెస్ కు చెందిన వారికి మాత్రమే ఇందిరమ్మ ఇల్లు ఇవ్వటం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయటమేనన్నారు. మల్లు భట్టి విక్రమార్క తెలంగాణ రాష్ట్రానికి డిప్యూటీ సీఎం గా వ్యవహరించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు చింతలచెరువు కోటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు మండల నాయకులు తుళ్లూరు రమేష్, గుద్దరి ఉమ, జొన్నలగడ్డ సునీత, పసుపులేటి నరేష్, చిట్టుమోదు నాగేశ్వరరావు, గుగులోత్ నరేష్, తెల్లాకుల శ్రీనివాసరావు, నోముల పుల్లయ్య, మాదినేని వీరభద్రరావు, దొండపాటి సత్యనారాయణ జోనిబోయిన గురవయ్య, ఎర్రగాని నాగరాజు, గుద్దరి వెంకట నరసయ్య, కందికొండ శ్రీనివాసరావు, బంధం శ్రీనివాసరావు, పిల్లలమర్రి వెంకట అప్పారావు, మర్రి తిరుపతిరావు, డివైఎఫ్ఐ ఖమ్మం పట్టణ కార్యదర్శి రావులపాటి నాగరాజు, గుమ్మ ముత్తారావు, కొమ్మినేని నాగేశ్వరరావు, నిమ్మతోట ఖాన, ఉప్పర శ్రీను, కొంగర వెంకటనారాయణ, వివిధ గ్రామాల నుంచి సిపిఎం శాఖా కార్యదర్శులు, ప్రజాసంఘాల నాయకులు, పార్టీ సభ్యులు, సానుభూతిపరులు తదితరులు పాల్గొన్నారు. లక్ష్మీపురం లో ప్రంభమైన పాదయాత్ర సుమారు 15 కిలోమీటర్ల దూరం సాగింది.

# చర్ల మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషి చేయాలి

**- భద్రాచలం డ్యూటీషియల్ జడ్జి శివ నాయక్ కి పి వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షులు ముసలి సతీష్ వినతిపత్రం**





భద్రాచలం సెప్టెంబర్ 20 (నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:చర్ల మండలం ఏజెన్సీ ప్రాంతం కావడం కారణంగా ఆదివాసీలు ప్రజలు ప్రైవేటు విద్యాసంస్థలలో ఫీజులు కట్టుకోనీ చదివించే స్తోమత లేదని చదువులు మధ్యలోనే ఆపుతున్నారని జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ భద్రాచలం జడ్జి శివ నాయక్ కి పి వై ఎల్ ప్రగతిశీల యువజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు కామ్రేడ్ ముసలి సతీష్ వినతి పత్రం అందజేయడం జరిగింది అనంతరం ముసలి సతీష్ మాట్లాడుతూ చర్ల పీఎంహెచ్ పోస్ట్మెట్రిక్ బాలికల హాస్టల్ లో సీసీ కెమెరాలు సెక్యూరిటీ గార్డ్ గోడకి పెంచింగ్ కూడా లేక విద్యార్థినీలకు రక్షణ లేకుండా పోయిందని చర్ల మండల కేంద్రంలో ఉన్న గిరిజన గర్ల్స్ హై స్కూల్ హాస్టల్ భవనం శిథిల వ్యవస్థలో ఉందని తక్షణమే కొత్త బిల్డింగ్ ఏర్పాటు చేయాలని లింగాపురం పాడు గ్రామంలో విద్యార్థినీలకు విద్యార్థులకు ఉపయోగం లేని హాస్టల్ బిల్డింగు కట్టించి ప్రభుత్వ సొమ్మును ప్రజల సొమ్మును వృధా చేస్తున్నారని తరతరాలుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోసం యువజన సంఘాలు విద్యార్థి సంఘాలు పోరాటాలకు చేసి అనేకమంది విద్యార్థి సంఘాల నాయకులు ప్రాణాలర్పించారని పాలకులు ఎలక్షన్లో వచ్చినప్పుడు డిగ్రీ కాలేజీ కట్టిస్తాం మాకు ఓట్లు వేసి గెలిపించండి అని మాట ఇస్తున్నారు కానీ ఆ మాట నెరవేర్చుకోవడంలో ఎమ్మెల్యేలు మంత్రులు పాలకులు విఫలమయ్యారని ఆయన అన్నారు ఈ సందర్భంగా భద్రాచలం జడ్జి శివ నాయక్ మాట్లాడుతూ కలెక్టర్ తో మాట్లాడతానని చెప్పి హామీ ఇచ్చారు హామీ ఇచ్చిన భద్రాచలం జడ్జి సార్ కి పి వై ఎల్ ప్రగతిశీల యువజన సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జూనియర్ కాలేజ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# "సిద్ధార్థ" పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

భద్రాచలం సెప్టెంబర్ 20 (నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం:సిద్ధార్థ విద్యాసంస్థలో ఉపాధ్యాయులు విద్యార్థులు సాంప్రదాయ దుస్తులను ధరించి పలు రకాల పూలతో బతుకమ్మలను చేసి జానపద పాటలు నృత్యాలతో తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా అంగరంగ వైభవంగా సిద్ధార్థ పాఠశాల లో బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఈ పండుగను 9 రోజులు పాటు వివిధ రకాల పసుపు రంగు పూలతో బతుకమ్మ ను అలంకరించి ఆటపాటలతో ఆనందోత్సాహాల మధ్య మహిళలు అత్యంత వైభవంగా జరుపుకునే పండుగ. దసరా పండగ ఇతివృత్తం పిల్లలకు అలంకరణలు తో ప్రదర్శించి వేశధారణతో దేవతలు ,దేవుళ్ళ ,రూపాలు ప్రదర్శించి అబ్బురపరిచారు. ఈ సందర్భంగా "సిద్ధార్థ" విద్యాసంస్థల చైర్మన్ "సిద్ధార్థ" శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే అత్యంత పెద్ద పండుగ బతుకమ్మ పండుగ ఈ పండుగ రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందినప్పటికీ బతుకమ్మ అంటే తెలంగాణ తెలంగాణ అంటే బతుకమ్మగా ఈ పండుగను తెలంగాణ రాష్ట్ర ప్రజలే కాక నేడు ప్రపంచవ్యాప్తంగా మహిళలు వివిధ రకాల పూలను సేకరించి బతుకమ్మలను పేర్చి ప్రతిరోజు ఒక్కోరకమైన నైవేద్యాల్ని సమర్పిస్తూ చివరి రోజు సద్దుల బతుకమ్మను నిమజ్జనం చేస్తారు బతుకమ్మ పండుగను చేయడం అంటే ప్రకృతి సౌందర్యాన్ని వనరులను కాపాడటంలో ప్రజల శాస్త్రీయ విధానం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది అన్నారు విద్యార్థులకు చదువుతోపాటు సంస్కృతి సంప్రదాయాలపై సమాజం పట్ల అవగాహన కల్పించాలని ఉద్దేశంతోనే ఈ వేడుకలను నిర్వహించడం జరిగిందన్నారు అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులు బతుకమ్మలను నిమజ్జనం చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.





# సర్పంచ్ సతీష్ ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం




ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా(రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో.. సెప్టెంబర్ 20..,నిజం చెపుతాం న్యూస్..స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర, మోదీ సేవా పక్వాడ నాల్గవ రోజు కార్యక్రమంలో భాగంగా రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో బిజెపి మండల సేవా పక్వాడ కన్వీనర్,హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో మొక్కలను నాటి స్వచ్ఛత అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.సర్పంచ్ గ్రామస్థులచే స్వచ్ఛ భారత్ ప్రతిజ్ఞ చేయించారు.సేవా పక్వాడ కార్యక్రమంలో భాగంగా ఈనెల 22 వ తేదీన హసన్ బాద గ్రామంలో నిర్వహించు స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ఆరోగ్య శిబిరంలో పాల్గొని ప్రతీ ఒక్కరూ వైద్య పరీక్షలు చేయించుకోవాలని గ్రామస్థులకు అవగాహన కల్పించారు.అనంతరం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణ అందరి సమిష్టి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సబ్బిళ్ళ ప్రసాద్ రెడ్డి,సచివాలయం సిబ్బంది, గ్రామస్థులు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు





నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి సెప్టెంబర్ 20 తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం రంగాపురం గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయడం జరిగింది.సుమారుగా గ్రామంలో 50 నుంచి 80 పశువులకు టీకాలు వేయడం వేశారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగాపురం గ్రామ నాయకులు కానాటి అప్పలస్వామి.చిరంజీవి రాజు,సాయి రాజు,ఎంపీటీసీ సభ్యులు కేత ఏసురత్నం,చెల్లె జోష్ బాబు, నక్క ప్రభుదాసు ఎన్డీఏ కూటమి నాయకులు మరియు బిక్కవోలు మండల పశు వైద్య అధికారి డాక్టర్ తిరుమల్ రావు గ, ఏ హెచ్ ఏ భూపతి,రాజు,గ్రామ సెక్రటరీ అశోక్ కుమార్ తదితరుల పాల్గొన్నారు.

# విద్యార్థులకు పారిశ్రామిక శిక్షణలో భాగంగా ఇండస్ట్రియల్ విజిట్




నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి సెప్టెంబర్ 20 తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ఒకేషనల్ విద్యా విభాగంలో ఇండస్ ఏడు ప్రైవేట్ లిమిటెడ్, మరియు ఎన్ఎస్ డి సి వారి ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం,విద్యార్థులకు పారిశ్రామిక శిక్షణలో భాగంగా ఇండస్ట్రియల్ విజిట్ కు స్థానిక బిక్కవోలు గ్రామం లో ఉన్నటువంటి యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా కి 9 మరియు 10వ తరగతి విద్యార్థులను తీసుకువెళ్లి చూపించడం జరిగింది. ప్రస్తుత కాలంలో డిజిటిలిజేషన్ ఎంత ముఖ్యమో, బ్యాంకు లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎలా ఉపయోగపడుతుంది అని తెలియచేశారు ఇంకా వాటి ఉపయోగాలు మరియు విద్యార్థులకు ఎంప్లాయిబిలిటీ ఏ విధంగా క్రియేట్ చేసుకోవాలి అనే విషయాన్ని ధరహాస్ (ఆర్ డి ఓ)విద్యార్థులకు వివరించారు, బ్యాంకు లో ప్రతి కేబిన్ విద్యార్థులు ఆసక్తికరంగా తిలకించారు, ఈకార్యక్రమంలో ఒకేషనల్ ట్రయినింగ్ టీచర్ కుసుమ కుమారి పాల్గున్నారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీ.రమదేవి గారు మాట్లాడుతు,ఇటువంటి ఇండస్ట్రియల్ టూర్ వల్ల విద్యార్థుల్లో వివిధ సాంకేతిక అంశాలపై అవగాహనకలుగుతుందని తెలిపి ఈ టూర్ నిర్వహించినటువంటి ఒకేషనల్ టీచర్ ని అభినందించారు

# ఘనంగా దేవి నవరాత్రుల నిర్వహణకు సర్వం సిద్ధం



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం) చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో... సెప్టెంబర్ 20..నిజం చెపుతాం న్యూస్... రామచంద్రపురం మండలం ద్రాక్షారామలో వేంచేసి ఉన్న శ్రీ మాణిక్యాంబ సమేత భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు ది. 22-09-2025 సోమవారం నుండి 04-10-2025 శనివారం వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారిణి అల్లు వెంకట దుర్గా భవాని తెలిపారు. ఉత్సవాలలో భాగంగా 22-09-2025 సోమవారం ఉదయం 06-16 ని. లకు ఆలయఅర్చకులు, కార్యనిర్వహణాధికారిణి,వేగాయమ్మపేట జమీందారులు శ్రీ రాజా వాడ్రేవు సుందర రత్నకర శర్మ సంకల్పం చేసి నవరాత్ర ఉత్సవాలు ప్రారంభించబడతాయని, పాడ్యమి మొదలు నవమి పర్యంతం ఆలయం లో వైదిక కలపాలు, వేదపారాయణలు, సూర్య నమస్కారాలు,మహా లింగార్చనలు,అమ్మ వారి అనుష్ఠానములు,శ్రీ చక్ర నవ్వర్ణార్చన,ప్రదోష కాలంలో సువర్ణ,రజిత,విశేష పుష్పార్చన, చతుర్వేదస్వస్తి నీరాజన మంత్ర పుష్పాలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి రాత్రి కవాటబంధానం చేస్తారు.29-09-2025 సరస్వతి పూజలు 02-10-2025 గురువారం సాయంత్రం విజయదశమి సందర్భంగా వేగాయమ్మ పేట గ్రామంలో శమీ వృక్షం వద్ద శమీ పూజ గ్రామోత్సవం, అలాగే ఈ పది రోజులు కూడా సాయంత్రం 6 గంటల నుండి అమ్మవారికి సామూహిక కుంకుమార్చన, సువర్ణ పుష్పార్చన జరుగుతుందని గంగాభవాని తెలిపారు.. 04-10-2025 శనివారం ఉదయం గం. 9:30 ని. లకు అమ్మ వారికి మహా పూర్ణాహుతి తో నవరాత్ర ఉత్సవాలు పూర్తిఅవుతాయని కావున భక్త మహాశయులు అందరూ శ్రీ స్వామి అమ్మ వార్లను దర్శించుకుని స్వామి అమ్మ వా3ర్ల కృపకు పాత్రులు కావలసిందిగా కోరుచున్నామని ఆలయ సహాయ కమిషనర్ కార్యనిర్వాహణాధికారిణి అల్లు వెంకట దుర్గా భవాని పత్రికా ప్రకటనలో తెలిపారు.

# రామచంద్రపురం ప్రభుత్వ హైస్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి సుభాష్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం) చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో.... సెప్టెంబర్ 20.. నిజం చెపుతాం న్యూస్...**



రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రామచంద్రపురంలోని కృత్తివెంటి పేర్రాజు పంతులు హైస్కూల్ లో శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నేరుగా 9,10 తరగతి గదిలోనికి వెళ్లి అక్కడ పరిస్థితులను పరిశీలించారు. విద్యార్థులతోనూ ఉపాధ్యాయులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సుమారు పదిమంది విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు అయ్యారనే విషయాన్ని తెలుసుకుని అసహనం వ్యక్తం చేసి అనంతరం విద్యార్థులకు క్లాస్ తీసుకుని జీవిత పాఠాలు బోధించారు. చెడు వ్యసనాలకు దగ్గరైన పదిమంది విద్యార్థుల తల్లిదండ్రులను పిలిపించి, వారికి కౌన్సిలింగ్ ఇవ్వాలని ఆదేశించారు. విద్యాసంస్థలకు దూరంగా సిగరెట్లు, గుట్కామత్తు పానీయాల షాపులు ఉండేలా చూడాలని పోలీస్ అధికారులు ఆదేశించారు. విద్యార్థులకు మత్తు పదార్థాలు సరఫరా చేస్తున్న వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి స్కూల్లోనూ ఈ తరహా తనిఖీలు నిర్వహించి యువతను సన్మార్గంలో నడిపేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ యవ్వన, కౌమార దశలో విద్యార్థిని విద్యార్థులు చెడు సావాసాలకు లోను కాకుండా అప్రమత్తంగా ఉండాలని హితవు పలికారు. నేటి ఆధునిక సమాజంలో కల్చర్ పేరుతో యువత చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్నారని, విద్యార్థులంతా సక్రమంగా చదువుకొని జీవితంలో ఉన్నతంగా స్థిరపడాలని సూచించారు. చెడు స్నేహాలకు, చెడు దురలవాట్లకు దూరంగా ఉండి మంచి సమాజానికి, ఉన్నత భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థుల ప్రవర్తన పై పరిశీలన ఉంచాలని, సమాజం పట్ల బాధ్యత కలిగి వ్యవహరించేలా టీచర్లు కృషి చేయాలని సూచించారు. మంత్రి సుభాష్ ఆకస్మిక పర్యటనతో ఒకపక్క విద్యార్థులు, మరోపక్క అధ్యాపకులు కొంత సమయం ఏం జరుగుతుందో తెలియక హైరానా పడ్డారు.

# పచ్చదనం పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ పాటిద్దాం, గ్రీన్ కాకినాడగా మారుద్దాం





కాకినాడ, సెప్టెంబర్ 20 (నిజం ప్రతినిధి):పచ్చదనం పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ పాటించడం ద్వారా గ్రీన్ కాకినాడ లక్ష్యాన్ని సాధించవచ్చుని కాకినాడ జిల్లా ప్రత్యేక అధికారి జీ.వీరపాండ్యన్ పేర్కొన్నారు. శనివారం కాకినాడ పట్టణం 17వ వార్డు, జగన్నాధపురం గాంధీ సెంటినరీ పాఠశాల కూడలి వద్ద జరిగిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి జిల్లా ప్రత్యేక అధికారి జి.వీరపాండ్యన్, జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కాకినాడ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులతో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను చేయించారు. అనంతరం గ్రీన్ ఏపీ కార్యక్రమం కింద మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి జిల్లా ప్రత్యేక అధికారి జీ.వీరపాండ్యన్ మాట్లాడుతూ.. ప్రజలకు పరిశుభ్రత పై అవగాహన కల్పించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల 3వ శనివారం స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమం కింద అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, రోడ్లు, ప్రధాన కూడళ్లు, ఖాళీ ప్రదేశాలను శుభ్రం చేయడం జరుగుతుందన్నారు. గ్రీన్ ఏపీ కార్యక్రమం కింద మొక్కలు నాటడం జరుగుతుందన్నారు. మొక్కలు నాటడమే కాకుండా నాటిన ప్రతి మొక్కను కాపాడే బాధ్యతను కూడా ప్రజలు తీసుకోవాలని ఆయన సూచించారు. పచ్చదనం పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ పాటించడం ద్వారా గ్రీన్ కాకినాడ లక్ష్యాన్ని సాధించవచ్చు అని, ఇందుకు ప్రజలందరూ ఈ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు.కాకినాడ పట్టణం ఎమ్మెల్యే వనమాడి వేంకటేశ్వర రావు మాట్లాడుతూ గ్రీన్ కాకినాడ సాధనకు పట్టణ వాసులు అందరు కృషి చేయాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతా అని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరి ఇంటి ముందు ఒక మొక్కను నాటాలని ఆయన పిలుపునిచ్చారు. దీని ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అన్నిటిని సక్రమంగా అమలు చేస్తుందన్నారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో సంక్షేమం - అభివృద్ధికి సమ ప్రాధాన్యతనిస్తూ రాష్ట్రాన్ని స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర సాధించే దిశగా ముందుకు తీసుకు వెళ్తున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మెప్మా పీడీ బి.ప్రియంవద, కాకినాడ నగరపలక సంస్థ అదనపు కమిషనర్ కేపీ.సుధాకర్, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసు, సూపరింటెండెంట్ ఇంజనీర్ వెంకటరావు, డీఎంహెచ్ఓ డా.జె.నరసింహ నాయక్, ఎంహెచ్ఓ డా.పృధ్వీ చరణ్, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వాహన మిత్రదారులకు వాహన మిత్ర పథకం అప్లైకు గడువు పెంచాలి

**- ఆర్టీసీబస్సులలో పరిమితికి మించిన ప్రయాణికులు నియంత్రించడంలో యాజమాన్యం నిర్లక్ష్యం**

**- విద్యార్థులకుఉచిత బస్సు సౌకర్యాలు కల్పించాలి**



కాకినాడ,సెప్టెంబర్,20 (నిజం ప్రతినిధి): ఆటో రిక్షా ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం కాకినాడ స్థానిక ఎస్బిఐ ఇంద్ర పాలెం బ్రాంచ్ వద్ద ఆటో కార్మికుల స్టాండ్ వద్ద నిరసన జరిగింది. ఈ నిరసనకు ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ వాహన మిత్రదారులందరికీ వాహన పథకం అప్లై కు గడువు పొడిగించాలని, ఫిట్నెస్ సర్టిఫికెట్లు మంజూరు చేయడం లో అధికారులు అలసత్వం వహిస్తున్నారని, సచివాలయంలో వాహన మిత్రులకు అప్లై చేయడంలో సచివాలయ సెక్రటరీలు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో అప్లై చేయడానికి ఆలస్యం అవుతుందని ఆయన అన్నారు. కొంతమంది వాహన మిత్రులకు ఆర్ సి ఉన్న సచివాలయ లాగిన్ లో చూపించడం లేదని, 300 యూనిట్లు కరెంట్ బిల్లు దాటిన వారికి ఈ పథకం వర్తించదని, పథకాలు ఎగ్గొట్టేందుకే కుంటి సాకులు చెబుతూ ఆంక్షలు విధిస్తున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కుంటి సాకులు మానుకొని అర్హులైన ప్రతి ఒక్క వాహన మిత్రదారులందరికీ వాహన మిత్ర పథకం అందేలా చొరవ చూపాలని, వాహన మిత్ర పథకం 20వేల రూపాయలు అందించాలని ఆయన అన్నారు. ఆటోలో సుమారుగా ఆరుగురు మాత్రమే ప్రయాణించాలని, లేకుంటే కేసులు నమోదు చేస్తామని ఆంక్షలు విధిస్తున్న ఈ ట్రాఫిక్ పోలీస్ వారికి, ఆర్టీవో అధికారులకు పరిమితికి మించిన ప్రయాణికులు ఆర్టీసీ బస్సులలో ప్రయాణిస్తుంటే కనిపించడం లేదా, రూల్స్ ప్రభుత్వ బస్సులకి వర్తించవా,ప్రమాదాలు జరగవా, పరిమితి కి మించిన ప్రయాణికులు ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేస్తున్న నియంత్రించడంలో ఆర్టీసీ యాజమాన్యం, ఆర్టీవో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని,వారికి ప్రమాదాలు జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాలని, పరిమితికి మించిన ప్రయాణికులు ప్రయత్నిస్తుంటే సోజ్యం చూస్తున్న ఆర్టీసీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. మహిళలకు ప్రత్యేకంగా ఉచితంగా కొత్త బస్సులు ఏర్పాటు చేయాలని, ఉచిత బస్సుల సమయ వేళలను నిర్ణయించాలని, అన్ని చోట్ల ప్రదర్శించేటట్లు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో పాటు విద్యార్థులకు ఉచిత బస్సుల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని తద్వారా విద్యార్థులకు మేలు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పి శ్యామ్, ఈ. ఏసు, కే సిహెచ్ నాగేశ్వరరావు, కే జోగిరాజు, టి సుధాకర్, ఏ శామ్యూల్, ఎం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ సంబరాలు






డిండి సెప్టెంబర్ 20హనిజంచెపుతాం:డిండి మండలం చెరుకుపల్లి మండల ప్రాథమిక పరిషత్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు బాల బాలికలు గొబ్బెమ్మ చుట్టూ ఆటపాటలతో అలరించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ముడి శ్రీను మాట్లాడుతూ ముందస్తు బతుకమ్మ సంబరాలు వలన పిల్లలకు మానసిక సంతోషాన్ని ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు మరియు చెరుకుపల్లి ఎంపీపీఎస్ పాఠశాలలోహప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న ముడి శ్రీను కు నియోజకవర్గ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ చేతుల మీదుగా అందుకొని సన్మానించబడిన ప్రధానోపాధ్యాయులు ముడి శ్రీను ను చెరుకుపల్లి గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో గ్రామ యువకుల మరియు పాఠశాల సిబ్బంది రేణుకా దేవి రేణుక బాబు రాజేశ్వరి శిల్పారెడ్డి ఆధ్వరంలో శాలువా తో సన్మానించారు ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు విద్యార్థిని తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# టీఎస్సివి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నరసింహ రెడ్డి



సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 20,(నిజం చెపుతాం): తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు లాయర్స్ పోరం పర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి,మాట్లాడుతూ తెలంగాణ సామాజిక చైతన్య వేదికని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించడంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపూర్ మండలం మల్లారెడ్డి గూడ గ్రామానికి చెందిన వేదాంతం చలమల్ల నర్సింహారెడ్డి ని తెలంగాణ సామాజిక చైతన్య వేదిక యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమిస్తున్నామని తెలియజేశారు.చలమల్ల నరసింహారెడ్డిమాట్లాడుతూ నాకు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు అప్పజెప్పిన రాష్ట్ర అధ్యక్షుడు నర్రి స్వామి కి హృదయపూర్వక ధన్యవాదాలు నా శక్తి వంచన లేకుండా సంస్థ అభివృద్ధికి కృషి చేస్తాను అన్నారు మా ప్రాంతం నుంచి నర్రి స్వామిని ప్రజా ప్రతినిధిగా గెలిపించుకునే వరకు నిరంతరం కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహేష్ ముదిరాజ్,రాష్ట్ర కార్యదర్శి అనిమల్ల శ్రీరామ్,సింగం కృష్ణ,మండల అధ్యక్షుడు పల్లె వెంకట్ రెడ్డి,రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు కజం శ్రావణ్ రాష్ట్ర నాయకుడు దువ్వ నవీన్,ఎర్రోళ్ల గిరి,తదితరులు,పాల్గొన్నారు

# ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాదిగా బాధ్యతలు స్వీకరించిన డా.బొల్లెపల్లి కుమార్



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: సెప్టెంబర్ 20(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా కోర్టులో ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాదిగా నియమితులైన డా.బొల్లెపల్లి కుమార్ రాష్ట్ర ప్రభుత్వ న్యాయశాఖ ద్వారా వచ్చిన ఉత్తర్వులను ఈరోజు జిల్లా కలెక్టర్ కి సమర్పించి అధికారికంగా బాధ్యతలు స్వీకరించినారు. ఈ సందర్భంగా డా.కుమార్ మాట్లాడుతూ...గత 30 సంవత్సరాలుగా ప్రజా సంఘాల నాయకుడిగా,అనాజిపురం గ్రామ సర్పంచిగా,16 సంవత్సరాలుగా న్యాయవాది వృత్తిలో ఉంటూ అనేక ప్రజలకు సంబంధించిన సమస్యలపైన పరిష్కారం కోసం కృషి చేశానని,చట్టపరంగా కూడా కోర్టులో పరిష్కారం కోసం నా వంతు ప్రయత్నం చేశానని తెలిపారు.ప్రభుత్వం నామీద నమ్మకముతో నాకిచ్చిన అవకాశాన్ని ప్రభుత్వానికి,ప్రజలకు వారధిగా సారధిగా ఉంటూ అన్ని రకాల సమస్యలను పరిష్కారం దిశగా నిరంతరం నా వంతు బాధ్యతగా కృషి చేస్తానని అందుకు అన్ని వర్గాల ప్రజలు కూడా తగిన సహకారం అందించాలని కోరినారు.

# దాతల సేవలు అభినందనీయం



మోటకొండూరు : సెప్టెంబర్ 20(నిజం చెపుతాం) ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు అందించే సేవలు అభినందనీయమని ఎస్ఎంసి మాజీ చైర్మన్ బొట్ల నగేష్ అన్నారు.శనివారం మండలం లోని చందేపల్లి ప్రాథమిక పాఠశాలలో దాత రాగిరి రితీష్ అందించిన స్పోర్ట్స్ యూనిఫామ్ ను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం కల్పిస్తున్న సేవలను వినియోగించుకొని ఉత్తమ పౌరులుగా తయారు కావాలని ఆకాంక్షించారు.అనంతరం దాత రాగిరి రితీష్ ను ఎస్ఎంసి మాజీ చైర్మన్,ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీపతి నరేందర్,ఉపాధ్యాయురాలు మదూరి విజయ,మను శ్రీ,తల్లిదండ్రులు శ్రీనివాస్,లక్ష్మి ప్రసన్న,జయంతి,సుమ,స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మహాధర్నా

## - ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ బట్ట శ్రీను ఆధ్వర్యంలో
## -వికలాంగుల కు,చేయూత పెన్షన్ దారులకు వెంటనే పెన్షన్ పెంచాల




నకిరేకల్ సెప్టెంబర్ 20 ( నిజం చెపుతాం ) శనివారం శాలిగౌరారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ముందు పెన్షన్ దారులతో కలిసి మహాధర్నా నిర్వహించిన ఎం ఆర్ పి ఎస్ ఇన్చార్జి బట్ట శీను మాదిగ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన ప్రకారం వికలాంగులకు 6000/- మరియు చేయుత పెన్షన్ దారులకు 4000/- వెంటనే పెన్షన్ పెంచాలని ఎమ్మార్పీఎస్ శాలిగౌరారం మండల ఇన్చార్జి బట్ట శీను మాదిగ అన్నారుఈ ధర్నాలో పాల్గొన్న బట్ట చిన్న సైదులు మాదిగ చిత్తలూరు జీడికల్లు కర్నాటి వెంకటేశ్వర్లు కర్నాటి వెంకన్న గుండ్ల రాములు బండారి రాములు బండారి లింగయ్య వృద్ధులకు,వితంతువులకు,ఒంటరి మహిళలకు,చేనేత కార్మికులకు,బీడీ,గీత కార్మికులకు మరియు కండరాల క్షీణత 15000/- పెన్షన్ పెంచాలని డిమాండ్ చేయడం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వికలాంగులకు 4000 /-నుండి 6000,/-మరియు చేయూత పెన్షన్ దారులకు 2000/- నుండి 4000 /-ఇస్తానని ఎన్నికలో హామీ ఇచ్చి ఇప్పటికి రేవంత్ రెడ్డి సర్కార్ అధికారం లోకి వచ్చి 21 నెలలు గడిచిపోయిన ఇప్పటివరకు వారికి పెన్షన్ పెంచలేదని విమర్శించారు.పెన్షన్ పెంచకుండా నిర్లక్ష్యం చేస్తున్న రేవంత్ రెడ్డి తీరుకు నిరసనగ ఈ రోజు వికలాంగుల హక్కుల పోరాట సమితి ( వి హెచ్ పి ఎస్ ) మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి( ఎం ఆర్ పి ఎస్ ) ఆధ్వర్యంలో శాలిగౌరారం గ్రామపంచాయతీ సెక్రటరీ గారికి కార్యాలయం ముందు పెన్షన్ దారులతో. బట్ట యాదమ్మ బట్ట మాంకాలమ్మ ఆదే పార్వతమ్మ బట్ట సోమక్క మొలుగురి నాగమ్మ గుండ్ల లక్ష్మి గుండ్ల పార్వతమ్మ బండారి వెంకులు కర్నాటి వెంకన్న బండారి వీరయ్య మహాధర్న నిర్వహించడం జరిగింది.తదనంతరం శాలిగౌరారం గ్రామపంచాయతీ సెక్రటరీ గారికి గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆధ్వర్యంలో పెన్షన్ పెంచాలని అనేక రకాలుగా పోరాటం చేస్తూనే ఉన్నాము.పెన్షన్ దారులకు వెంటనే పెన్షన్ పెంచాలని తమరు ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని శాలిగౌరారం గ్రామపంచాయతీ సెక్రటరీ గారికి గారికి విజ్ఞప్తి చేయడం జరిగింది

# విశాల భారతి హై స్కూల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు







చౌటుప్పల్,సెప్టెంబర్20 (నిజం చెపుతాం):చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని శ్రీ గాయత్రి ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విశాల భారతి హై స్కూల్ లో శనివారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.బతుకమ్మ పండుగ సంబరాలలో భాగంగా నిర్వహించిన కోలాటం ప్రదర్శనలో విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల కరస్పాండెంట్ సుభాష్ రెడ్డి,వీసం చైతన్య-క్రాంతి వర్ధన్ రెడ్డి లు మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ చారిత్రాత్మక సాంస్కృతికి వర ప్రధాయిని అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు కోడెల ఆంజనేయులు,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నూతన ఫెన్షన్ అమలుచేయాలని పంచాయితీ సెక్రెటరీకి వినతి





వలిగొండ సెప్టెంబర్ 20 నిజం చెపుతాం) వికలాంగులకు నూతన ఫెన్షన్ అమలుచేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి, మాదిగ రిజర్వేషన్ సంయుక్త ఆధ్వర్యంలో పొద్దుటూరు గ్రామ పంచాయతీ సెక్రెటరీ, వలిగొండ పంచాయతీ సెక్రెటరీ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో వికలాంగులకు ఫెన్షన్ 6 వేలు, వృద్దులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, నేత, గీత, బీడీ కార్మికులకు 4 వేల నూతన ఫెన్షన్లు అందజేస్తామని చెప్పి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటి వరకు నూతన ఫెన్షన్ అమలు చేయడం లేదని వెంటనే నూతన ఫెన్షన్ అమలు చేయాలని పలువురు కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పల్లెర్ల రామచందర్ మాదిగ, నాయకులు దుబ్బ దానయ్య మాదిగ, కందుల అంజయ్య మాదిగ, కృష్ణమూర్తి మాదిగ, బిక్షపతి పుల్లయ్య మాదిగ, వికలాంగులు బత్తుల కవిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా తంగడపల్లి హై స్కూల్ లో విద్యార్థులకు చిత్రలేఖనం,వ్యాసరచన పోటీలు




## - విజేతలను అభినంధించిన సేవా పక్వాడ్ కన్వీనర్ ఆలే చిరంజీవి

చౌటుప్పల్,సెప్టెంబర్20 (నిజం చెపుతాం): భారత ప్రధాని నరేంద్ర మోడీ సెప్టెంబర్ 19న జన్మదిన సందర్భంగా ఆత్మ నిర్భర భారత్,వికసిత భారత్ మున్సిపల్ సేవా పక్వాడ్,మహిళా మోర్చా ఆధ్వర్యంలో శనివారం తంగడపల్లి హైస్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు చిత్రలేఖనం వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థినీ విద్యార్థులకు శనివారం షీల్డులు మరియు నగదు బహుమతులను దాత ఊదరి విజయలక్ష్మి-శంకర్ ల చేతుల మీదుగా పంపిణి చేశారు.ఈ సందర్భంగా వ్యాసరచన,చిత్ర లేఖనం పోటీలలో విజేతలు గా నిలిచిన విద్యార్థిని విద్యార్థులను సేవా పక్వాడ్ కన్వీనర్ ఆలే చిరంజీవి అభినందించారు.ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు బారతీయ జనతా పార్టీ సినియర్ నాయకులు బత్తుల జనార్దన్,చీకూరి ప్రభాకర్,చీకూరి వెంకటేష్,తోకల సాయికుమార్, గుండెబోయిన వేణు,చీకూరి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# న్యూ భరత్ నగర్ కాలనీలో సంక్షేమ సంఘం ఎన్నికలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి /ఉప్పల్ సెప్టెంబర్ 20 (నిజం చెపుతాం )ఉప్పల్ డివిజన్లోని న్యూ భరత్ నగర్ కాలనీలో సంక్షేమ సంఘం ఎన్నికలు విజయదశమి తర్వాత నిర్వహించడం జరుగుతుందని అడక్ కమిటీ తెలియజేశారు కాలనీ సంక్షేమ దృశ్య పార్టీలకతీతంగా ఈ ఎన్నికలు జరుగుతాయని కాలనీలో గతంలో అధ్యక్ష పదవి చేసిన జాజుల నగేష్ గౌడ్ (భారతీయ జనతా పార్టీ నాయకులు) మొదటి నామినేషన్ వేశారు, ఈ సందర్భంగా జాజుల నగేష్ గౌడ్ మాట్లాడుతూ కాలనీ సంక్షేమానికి గతంలో ఎంతో కృషి చేశానని ప్రజల సమస్యలే పరిష్కార దిశగా ముందుకు సాగానని తెలిపారు కాలనీలలో ప్రజలు సంక్షేమం కు పాటుపడే వారికి ఓటు వేసి గెలిపించాలని కోరారు కాలనీ ఎన్నికల సందర్భంగా మొదటి నామినేషన్ జాజుల నగేష్ గౌడ్ నామినేషన్ వేశారు అనంతరము కటిక శేఖర్ రెండవ నామినేషన్ దాఖలు చేశారు శనివారం సాయంత్రం 6 గంటల వరకు ఇట్టి నామినేషన్ స్వీకరిస్తామని ఎన్నికల కమిటీ తెలిపారు ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పలు పార్టీల నేతలు పాల్గొన్నారు



# పెరల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు





**హుజూర్ నగర్,సెప్టెంబర్20,(నిజం చెపుతాం)** పట్టణంలోని పెరల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ డిసి. ప్రకాష్ మాట్లాడుతూ చెడుపై మంచి గెలిచిన రోజు విజయదశమిని జరుపుకుంటారని విద్యార్థులకు వివరించారు. అనంతరం ప్రిన్సిపల్ ఎండి .మురుగన్ పిలై మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను విద్యార్థులు చిన్నతనం నుండే అలవర్చుకోవాలని అన్నారు. అనంతరం విద్యార్థులు రావణాసురనీ వధించే దృశ్యాలను కళ్లకు కట్టినట్లుగా తెలిపే విధంగా నృత్యాలు చేస్తూ 9 అవతారాల అమ్మవారి వేషధారణలో విద్యార్థులు అలరించారు. అనంతరం బతుకమ్మ పాటలకు నృత్యాలు చేశారు .ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు ,తల్లిదండ్రులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు .

# జిల్లా కోర్టు ప్రాంగణంలో ఉచిత వైద్య శిబిరం







**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి ఎం. ఆర్ సునీత**
**- న్యాయ సేవధికార సంస్థ కార్యదర్శి వి.రజిని**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 20 (నిజం చెపుతాం)

నేడు నిర్వహించుకునే ప్రపంచ బధిరుల దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్ పర్సన్ ఎం.ఆర్ సునీత మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జిల్లా కార్యదర్శి ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా వైద్యాధికారి బృందం, ప్రభుత్వ ఆసుపత్రి బృందం మరియు ప్రైవేటు త్రినేత్ర ఆసుపత్రి సహాయ సహకారాలతో జిల్లా కోర్టు ప్రాంగణంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మెడికల్ క్యాంపును ప్రారంభించారు. ఉచితంగా కోర్టు సిబ్బందికి మరియు న్యాయవాదులకు ప్రజలకు చెవి పరీక్షలను నిర్వహించారు. జిల్లా న్యాయ సేవధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ సంస్థ చేస్తున్న సేవ కార్యక్రమాల గురించి తెలియజేశారు. మరియు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సైకియాట్రిస్ట్ డాక్టర్ పుష్పలత గారు మానసిక ఒత్తిడిలను దూరం చేసుకోవడానికి సూచనలను ఇచ్చారు. డాక్టర్ నదియా మానవ రూపం కలిగిన బొమ్మకు సి పి ఆర్ చేసి చూయించారు. అదేవిధంగా ఈఎన్టి స్పెషలిస్ట్ డాక్టర్ సుధీంద్ర మాట్లాడుతూ చెవి సంబంధిత వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ జి కళార్చన, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ టీ కార్తిక్ రెడ్డి, ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి బి శ్రీలత, డాక్టర్ రామచంద్రరావు ప్రోగ్రామ్ ఆఫీసర్, డాక్టర్ శ్రీనివాసులు ప్రోగ్రాం కోఆర్డినేటర్, డాక్టర్ సుధింద్ర, డాక్టర్ అఖిల్, డాక్టర్ శశాంక్, ఏఎన్ఎం మౌనిక, సీనియర్ న్యాయవాదులు, న్యాయవాదులు కోర్టు సిబ్బంది, లోక్ అదాలత్ సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

## సెలవులలో మీ పిల్లలను సెల్ ఫోన్ లకు దూరంగా ఉంచండి







**- బానోతు కిషన్ నాయక్, ప్రధానోపాధ్యాయుడు.**
**- ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల మహబూబాబాద్.**

స్టేట్ బ్యూరో, సెప్టెంబర్ 20, (నిజం న్యూస్)20 -09-2025 శనివారం రోజున ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల మహబూబాబాద్ యందు పాఠశాలప్రధానోపాధ్యాయులు బానోత్ కిషన్ నాయక్ అధ్యక్షతన పేరెంట్స్, ఉపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేసి ఈ సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులు 300 మంది హాజరయ్యారు. విద్యార్థులను ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, విద్యార్థుల ఫార్మేటివ్ అసెస్మెంట్ వన్ ఫార్మేటివ్ అసెస్మెంట్ టు పరీక్షలు నిర్వహించడం జరిగినది మీయొక్క కుమారుని మార్కుల వివరాలను సంబంధిత ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని సమావేశానికి వచ్చిన తల్లిదండ్రులకు సూచించడం జరిగినది అదేవిధంగా విద్యార్థులను ఈ సమావేశం అనంతరం మీ పిల్లలను జాగ్రత్తగా దసరా పండుగకు ఇంటికి తీసుకువెళ్లాలని అక్టోబర్ 4వ తారీఖున పాఠశాల పునర ప్రారంభం అవుతుంది రీ ఓపెన్ రోజుననే మీ పిల్లలను మళ్లీ పాఠశాలకు తీసుకురావాలనితల్లిదండ్రులకు తెలియజేశారు, సెలవులలో మీ పిల్లలను సెల్ఫోన్ కు దూరంగా ఉంచాలని తెలియజేయడం జరిగినది అదేవిధంగా మీ పిల్లలను రోజుకు రెండు మూడు గంటలు చదివే విధంగా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులకు తెలియజేశారు అధిక వర్షపాతంతో చెరువులు నిండుగా ఉన్నాయి బతుకమ్మ పూలకని చెరువులలో దిగకూడదని విద్యార్థుల తల్లిదండ్రులతో చెప్పడం జరిగినది ఈ సమావేశంలో విద్యార్థి తల్లిదండ్రులతో మీ పిల్లలకు 100% చదువు చెప్పే బాధ్యత మాది అని 100% మీ పిల్లలు పాఠశాలలో ఉండే విధంగా తల్లిదండ్రులు సహకరించాలని పూట పూటకు విద్యార్థులతో సంబంధం లేని విషయాలకు విద్యార్థులను ఇంటికి తీసుకు వెళ్ళకూడదని తెలియజేశారు ఈరోజులలో రకరకాల పండుగలకు మీ పిల్లలను ఇంటికి తీసుకువెళ్లి చదువుకు దూరం చేయొద్దని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారువిద్యార్థులకు గవర్నమెంట్ నుండి అందించే ప్రతి దాన్ని విద్యార్థులకు అందిస్తున్నాము మెనూ షార్ట్ ప్రకారంగా భోజనం స్నాక్స్ చికెన్ గుడ్లు ప్రతిరోజు రెండు కూరలతో భోజనం అందిస్తున్నాను,విద్యార్థులకు ప్రతిరోజుప్రత్యేక తరగతులు నిర్వహించి ప్రతిరోజు సూపర్ విజన్ స్టడీ నిర్వహించి వీక్లీ వీక్లీ స్లిప్ టెస్ట్ నిర్వహించి విద్యార్థుల యొక్క శక్తి సామర్థ్యాలను పెంపొందే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని ఈ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేయడం జరిగినది గత విద్యా సంవత్సరంలో ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వహించి పదవ తరగతి ఫలితాలలో 100% రిజల్ట్ తీసుకువచ్చిన ఘనత మా ఉపాధ్యాయులకు ఉందని కొనియాడారు. ఈ సమావేశంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మీనర్సు , స్టార్ సెక్రెటరీ ఈరు , రాందాస్ సమ్మయ్య , రమేష్ , మురళి , చంద్ర సింగ్ కీమా , కిషన్ , పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు వట్టం శంకర్ ఉపాధ్యాయ బృందమంతా హాజరై ఈ సమావేశాన్ని విజయవంతం చేశారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో బతుకమ్మ సంబరాలు





**- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఆరడుగుల బతుకమ్మ**
**- బతుకమ్మలతో బతుకమ్మ ఆకృతులు.**
**- మ దార్, శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్.**

స్టేట్ బ్యూరో , సెప్టెంబర్ 20, (నిజం న్యూస్).
మహబూబాబాద్

జిల్లా కేంద్రంలోని కృష్ణ కాలనీలో గల శ్రీ చైతన్య స్కూల్ లో ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. బాలికలు సంప్రదాయ దుస్తులను ధరించి ,రంగురంగుల పూలతో బతుకమ్మలను తయారు చేసి బొడ్డెమ్మ చుట్టూ తిరుగుతూ చప్పట్లతో పాటలు పాడుతూ గౌరమ్మ పూజలు జరిపారని పాఠశాల ప్రిన్సిపాల్ మదార్ అన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, విద్యార్థులకు పాఠశాలలో చదువుతోపాటు మన సంస్కృతి , సామాజిక అవగాహన ,ఆరోగ్య విషయాలు ,సాంకేతిక విలువలు , నైతిక విలువలు తదితర విషయాలను నేర్పిస్తున్నామన్నారు. ఈ క్రమంలో సంస్కృతికి సాంప్రదాయానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ముందస్తుగా జరుపుకొని పండగ యొక్క విశిష్టతను విద్యార్థులకు తెలియజేశామన్నారు. విద్యార్థులకు,తల్లిదండ్రులకు మరియు పాఠశాల సిబ్బందికి చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏ జీ ఎం చేతన్ ప్రత్యేకంగా దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీన్ నరేష్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి, ఫ్రీ ప్రైమరీ ప్రైమరీ ఇన్చార్జిలు షహనాజ్, ప్రవల్లిక, ఏవో సుధాకర్, పిఈటిలు యాకయ్య ,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## డఫ్ఫోడిల్స్ హై స్కూల్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**- విద్యార్థులు సాంప్రదాయ సంబరాల్లో మునిగారు**
**- ప్రిన్సిపల్ జుబేధా ఖాన్ ఆధ్వర్యంలో, ముఖ్య అతిథిగా డైరెక్టర్ చింతల నరేందర్ పాల్గొన్నారు**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి సెప్టెంబర్ 20: డఫ్ఫోడిల్స్ హై స్కూల్‌లో ఘనంగా బతుకమ్మ పండుగ వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ జుబేధా ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించి, విద్యార్థులు సాంప్రదాయ సంగీతం, నృత్యాలు మరియు సాంస్కృతిక ప్రదర్శనలతో వేడుకలను మరింత ప్రత్యేకంగా తీర్చారు. ఈ వేడుకలో ముఖ్య అతిథిగా డైరెక్టర్ చింతల నరేందర్ గారు పాల్గొన్నారు.ప్రిన్సిపల్ జుబేధా ఖాన్ మాట్లాడుతూ, విద్యార్థులు తమ సంస్కృతి మరియు సంప్రదాయాలను గౌరవిస్తూ, పండుగలను ఉత్సాహంగా జరుపుకోవాలని, చిన్న వయస్సు నుండే సేవా భావంతో ఉండాలని సూచించారు. ఈ వేడుకల ద్వారా విద్యార్థులు తమ సాంప్రదాయాలను, పౌర రీతిన, శ్రద్ధగా అవగాహన చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు, టీచర్లు, స్థానికులు పాల్గొని బతుకమ్మ పండుగ సౌందర్యాన్ని ఆనందంగా ఆస్వాదించారు. విద్యార్థులు పండుగ సంబరాల్లో పాల్గొని సాంప్రదాయ కాస్ట్యూమ్‌లలో నాట్య ప్రదర్శనలు చేసి, ప్రేక్షకులను మంత్ర ముగ్ధుల్ని చేశారు. ఈ విధమైన కార్యక్రమాలు విద్యార్థులలో సాంస్కృతిక అవగాహన, జ్ఞానవృద్ధి, మరియు సమాజానికి సేవా భావాన్ని పెంపొందిస్తాయని ప్రిన్సిపల్ తెలిపారు.

## ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం సన్మానించిన జర్నలిస్టులు

జడ్చర్ల సెప్టెంబర్ 20, (నిజం చెపుతాం)పట్టణంలో నూతనంగా ఎన్నుకోబడ్డ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వి.కృష్ణ, ఉపాధ్యక్షుడు తెలుగు శేఖర్, ప్రధాన కార్య దర్శి సుల్తాన్, సంయుక్త కార్య దర్శి మల్లేష్ సాగర్ ఈసీ మెంబర్ తాంబూలం శ్రీనివాస్, లీగల్ అడ్వైజర్ బాద్మిక్ రవిశంకర్లను డిజిటల్ మీడియా జర్నలిస్టులు పూలమాల శాలువాలతో సన్మానించారు. మక్సూద్, కిరణ్, స్వామి, శ్రీనివాస్ గౌడ్, రుక్నుద్దీన్, మహేష్, ఫారుక్ డిజిటల్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.



## గిరిజనులకు కేంద్ర ప్రభుత్వ పథకాలు చేరువయ్యేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**- అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో**

మహబూబాబాద్, సెప్టెంబర్.20, టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్)గిరిజనులకు కేంద్ర ప్రభుత్వ పథకాలు చేరువయ్యేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ గారు అన్నారు. గురువారం నుండి శనివారం వరకు మూడు రోజులు జిల్లా మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ ఎఫైర్స్ ద్వారా గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు దేశి రామ్ గారి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆది కర్మయోగి పథకానికి సంబంధించిన కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని ఐడిఓసి మహబూబాబాద్ లో మూడు రోజులు నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమం చివరి రోజు ఈ కార్యక్రమం ఉద్దేశించి జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా జారీ చేయబడిన పథకాలన్నీ క్షేత్రస్థాయిలో గిరిజన ఆదివాసీలకు వాటి ఫలితాలు అందేలా ప్రతి ఒక్క అధికారి గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రతి ఒక్కరూ ఆది కర్మ యోగిల పనిచేయాలని చెప్పి కోరడం జరిగింది. ఆ తర్వాత జిల్లా పరిషత్ సీ.ఈ.ఓ పురుషోత్తం గారు మాట్లాడుతూ ఆదివాసి గిరిజన గూడెలను అభివృద్ధి బాటలో నడపాలి ఆ ప్రజల యొక్క సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడాలని చెప్పి ఈ జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్లకు మరియు బ్లాక్ లెవెల్ మాస్టర్ ట్రైనర్లకు కోరడం జరిగింది. అనంతరం జిల్లా కలెక్టరేట్లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా మాస్టర్



ట్రైనర్స్, బ్లాక్ లెవల్ ట్రైనర్స్ లకు ఆది కర్మ యోగి ఉద్దేశించి గిరిజన సంక్షేమ అధికారీ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సంబంధించిన శిక్షణ కార్యక్రమం అన్ని శాఖల అధికారుల సహాయంతో ఈనెల 22,23, తేదీలలోలో గ్రామస్థాయి లో ట్రైనర్లకు శిక్షణ అందించబడింది. ఆదివాసి గిరిజన గ్రామాల ప్రజలకు వాటి యొక్క ప్రతిఫలాలను అందేలా తగు చర్యలు తీసుకుంటామని ప్రతిజ్ఞ పూనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్టర్ ట్రైనర్స్ ఎటిడిఓ ఆర్.బాస్కర్, డీపీఎం ఎ.శ్రీకాంత్, సీడీపీఓ నిలోఫర్ అజ్మీ, ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్ రావు, డాక్టర్ చటర్జీ, నాగరాజు, బ్లాక్ మాస్టర్ ట్రైనర్స్, మరియు గిరిజన సంక్షేమ శాఖ మహబూబాబాద్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సంతలో పిచ్చికుక్క స్వైర విహారం

జడ్చర్ల సెప్టెంబర్ 20 (నిజం చెపుతాం) జడ్చర్ల న్సిపాలిటీ కావేరమ్మపేట కమ్యూనిటీ భవనం, సంత సమీపంలో పిచ్చికుక్క స్వైర విహారం... 16మందిని కరిసిన కుక్క... ఇద్దరికి తీవ్ర గాయాలు... చికిత్స కోసం జడ్చర్ల ఏరియా ఆసుపత్రి కి తరలింపు... తీవ్రంగా గాయపడిన వ్యక్తిని జిల్లా ఆసుపత్రి కి 108 అంబులెన్స్ లో తరలింపు



## యువత మత్తుకు... బానిసలు కాకండి

**- మెజిస్ట్రేట్ మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ శివనాయక్...**

చర్ల సెప్టెంబర్ 20( నిజం చెపుతాం)ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణ యందు చర్ల మండల యూత్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వల్ల దుష్ప్రభావాలపై యువతకు అవగాహన కలిగించడం కోసం సమాజం విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం అనే అంశంపై మండలంలోని ఎనిమిది నుంచి పది తరగతుల విద్యార్థిని విద్యార్థులకు మరియు ఇంటర్మీడియట్ విద్యార్థినీ విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భద్రాచలం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ వి శివనాయక్ హాజరరై ఆయన మాట్లాడుతూ నేడు యువత మత్తుకు బానిసలై బంగారు భవిష్యత్ ను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. చర్ల మండలం ఛత్తీస్ ఘడ్ రాష్ట్రానికి సరిహద్దున ఉన్నందున పిల్లలు డ్రగ్స్ కు అలవాటు పడి వారి జీవితం నాశనం చేసుకుంటున్నారని అన్నారు. పిల్లలు మాదకద్రవ్యాల మత్తుకు చిత్తవుతూ కన్నవారి కలల సౌదాలను కొల్లగొడుతున్నారు. విద్యార్థులు మాదకద్రవ్యాల జోలికి వెళ్లకుండా జీవిత లక్ష్యం వైపు పయనించి బంగారు భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవడానికి ఈ అవగాహనా సదస్సు ఎంతగానో తోడ్పడుతుందని ఆయన అన్నారు. డ్రగ్స్ కు నో చెప్పండి బంగారు భవిష్యత్తుకు సోపానాలు నిర్మించుకోండి అంటూ యువతకు పిలుపునిచ్చారు.

**-మొబైల్ వద్దు... పుస్తకాలు ముద్దు...**
**సిఐ రాజు వర్మ**

యువత నేడు సోషల్ మీడియా కి ఆకర్షితులై నిండు నూరేళ్ల జీవితాన్ని ఆగం చేసుకుంటున్నారని సీఐ రాజు వర్మ అన్నారు. మొబైల్ ను వదిలి పుస్తకాల చేత పట్టి ఈ వయసులో ఏదైతే మంచి నిర్ణయం తీసుకుంటారో అదే మీ జీవితాన్ని నిలబెడుతుందని



అన్నారు. విద్యార్థుల జీవితాలను నిర్ణయించేది ఇద్దరు ఒకరు తల్లిదండ్రులు మరొకరు ఉపాధ్యాయులు. తల్లిదండ్రులు కానీ ఉపాధ్యాయులు గాని విద్యార్థుల తప్పులను సరిదిద్ది సన్మార్గంలో పెట్టినట్లయితే ఆ విద్యార్థి జీవితంలో ఒక ఉన్నత స్థాయిలో లో ఉంటే ఉపాధ్యాయుడిని జీవితాంతం గుర్తుపెట్టుకుంటా డని . డబ్బు ఎప్పుడైనా సంపాదించవచ్చు కానీ సమయం మాత్రం పోతే మళ్ళీ సంపాదిందుకోలేము. కాబట్టి యువత చెడు వ్యసనాల వైపు మల్లకుండా మంచిగా చదువుకొని ఉన్నతమైన స్థానాలను ఏర్పరచుకొని మీ భవిష్యత్తును బంగారుమయం చేసుకొవాలని యువతకు పిలుపునిచ్చారు. కార్యక్రమానికి. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ నరేంద్ర విద్యాశాఖ అధికారి వివి రమణ. డాక్టర్ దివ్య నాయనా ఎస్సైలు నర్సిరెడ్డి కేశవ్. శారద దాట్ల సంధ్య యలమందల జగదీష్ చల్లా శివ కృష్ణ చర్ల మండల యూత్ సభ్యులు నరసింహారెడ్డి పరిటాల సంతోష్ కుమార్. కొట్టే నవీన్ బొబ్బిలిపాటి రవి కిరణ్ కిషోర్ రామలక్ష్మణ్ విద్యార్థులకు భోజన సదుపాయం కల్పించిన తేగడ ఐశ్వర్య మహిళా శక్తి అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.